ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
29-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 58 పేజీలు: 10+4 వెల: 6.50

బరేలీ, అమేథిలపైనే ఆసక్తి
యుపిలో కాంగ్రెస్ కసరత్తు
సరిహద్దులు సురక్షితం
-రక్షణమంత్రి రాజ్‌నాథ్
5లో

# 'ట్యాపింగ్'లో మరో ఇద్దరు


సిఐ గట్టుమల్లు, డిసిపి రాధాకిషన్‌రావు

## టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు అరెస్టు
## ఇంకా పోలీసుల అదుపులోనే సిఐ గట్టుమల్లు
## హవాలా సొమ్ము గల్లంతులో కీలక హస్తం!
## వ్యాపారులకు టాస్ట్‌ఫోర్స్ బెదరింపులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి28:** రాష్ట్రంలో కలకలం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని అందులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, సిఐ గట్టుమల్లును అదుపులోకి తీసుకుని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ విజయ్ ఆధ్వర్యంలో విచారించారు. వారిని ఉదయం నుంచి దాదాపు 10 గంటలపాటు విచారించారు. రాధాకిషన్‌రావు అరెస్ట్ చేసినట్లు పోలీసులు ప్రకటించారు. ఆయన్ను శుక్రవారం ఉదయం కోర్టులో హాజరుపర్చనున్నారు. ప్రణీత్‌రావును అరెస్టు చేయగానే రాధాకిషన్ రావు అమెరికాకు వెళ్లాడు. ఈ క్రమంలో పోలీసులు లుకవుట్ నోటీసులు జారీ చేయడంతో ఆయన తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు. కాగా ప్రణీత్‌రావు డ్రైవర్‌ను సైతం పోలీసులు అరెస్టు చేశారు. గట్టు మల్లు ఇంకా పోలీసుల అదుపులోనే ఉన్నారు. ఆయన గతంలో ఎస్‌ఐబీలో సీఐగా విధులు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాధాకిషన్, గట్టు మల్లు కీలకంగా ఉన్నట్లు సమాచారం. ఎస్ఐబి మాజీ డిఎస్పీ ప్రణీత్‌రావుతో వీరికి ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. ప్రభాకర్‌రావు నుంచి వచ్చే ఆదేశాలను ఎప్పటికప్పుడు రాధాకిషన్ పాటించినట్లు..ప్రభాకర్‌రావు చెప్పిన వ్యాపారులను టాస్క్‌ఫోర్స్ ఆఫీస్‌కు పిలిచి బెదిరింపులకు పాల్పడినట్లు సమా చారం. ఎన్నికల సమయంలో హవాలా నగదుపై నిఘా పెట్టినట్లు తెలిసింది. ప్రతిపక్ష నేతల ఇళ్లలో నిఘాపెట్టి అధికార పార్టీకి రాధా కిషన్ సమాచారం చేరవేసినట్లు.. ప్రతిపక్ష నేతలను అనధికారికంగా నిర్బంధించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ, మునుగోడు, హుజురాబాద్ నియోజకవర్గాల ఉప ఎన్నికల సమయంలోనూ హవాలా డబ్బులు >>2

## పోలీస్ కస్టడీకి భుజంగరావు, తిరుపతన్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి28:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల కస్టడీపై నాంపల్లి కోర్టు తీర్పునిచ్చింది. కేసులో నిందితులుగా ఉన్న భుజంగరావు,తిరుపతన్నకు నాంపల్లి కోర్టు 5 రోజులపోలీసుల కస్టడీకి అనుమతిచ్చింది. ప్రణీత్‌రావును 5 రోజుల పోలీస్ కస్టడీ కోరగా, పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. కేసులో నిందితుడు ప్రణీత్‌రావు ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్నాడు. ఈ కేసులో ఇప్పటికే ప్రణీత్‌రావును ఒసారి కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించిన పోలీసులు,కీలక వివరాలను రాబట్టారు. నిందితులదరినీ ఒకేసారి ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని భావించిన పోలీసులు కస్టడీ కోసం పిటీషన్ వేశారు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ఇప్పటికే రాజకీయ పార్టీలు నిష్పక్ష పాత దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నాయి. పాత్రధారులతో పాటు సూత్రధారులను కూడా అరెస్ట్ చేయాలని కోరుతున్నాయి.


గురువారం హైదరాబాద్‌లో సిజెఐ జస్టిస్ చంద్రచూడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం రేవంత్

## సిజెఐ చంద్రచూడ్‌తో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి28:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తాజ్ ఫలక్‌నుమాలో సీజేఐతో భటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో బుధవారం జరిగిన నూతన హైకోర్టు నిర్మాణానికి సీజేఐ డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీజేఐని సిఎం రేవంత్ మర్యాపూర్వకంగా కలిసినట్లు సమాచారం. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణం గురించి వారి మధ్య కాసేపు చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

# కొడంగల్ అభివృద్ధే నా లక్ష్యం

## ఎంత పెద్ద నాయకుడినైనా మీ కుటుంబ సభ్యుడినే
## త్వరలోనే కొడంగల్‌కు సిమెంట్ పరిశ్రమలు
## కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కొడంగల్,మార్చి 28ప్రభాతవార్త:** కొడంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తు రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి,పీసీసీ అద య్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేశారు. హైద్రాబాద్ నుంచి ప్రత్యేకకాన్వాయ్‌లో కొడంగల్‌కుచేరుకున్న ఆయన >>2


గురువారం కొడంగల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## నేడు కాంగ్రెస్‌లోకి కడియం

### ఆయన కూతురు కావ్య
### వరంగల్ స్థానం నుంచి బిఆర్ఎస్ టిక్కెట్‌ను తిరస్కరించిన కావ్య
### వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో... నేడు ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** లోక్‌సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. బిఆర్ఎస్ రాజ్యసభ >>2

# 30న కాంగ్రెస్‌లోకి కెకె

## అదే బాటలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి

### సమాచారం ఇచ్చేందుకు ఫామ్‌హౌజ్‌కు వెళ్లి కెసిఆర్‌ను కలిసిన కేశవరావు
### నీ కుటుంబానికి ఏం తక్కువ చేశాం..
### కెకెపై కెసిఆర్ తీవ్ర ఆగ్రహం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ,రాజ్యసభ సభ్యుడు కంచర్ల కేశవరావుతో పాటు ఆయన కుమార్తె, నగర మేయర్ విజయలక్ష్మీ కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది. ఈనెల 30న హస్తం పార్టీలో చేరేందుకు వారు సన్నద్ధమయ్యారు. కాంగ్రెస్‌లో చేరుతునున్నట్లు మేయర్ విజయలక్ష్మీ స్వయంగా ప్రకటించారు. అధికార పార్టీలో ఉంటేనే పనులవుతాయని, సమస్యల పరిష్కారం సులువవుతుందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని అనుకుంటున్నామని కే.కేశవరావు కూడా వెల్లడించారు.తానుగతంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్‌పార్టీలోనే ఉన్నానని గుర్తుచేశారు.84 ఏళ్లవయస్సులో తాను తిరిగి సొంత పార్టీలోకి వెళ్లాలనుకుంటున్నానన్నారు. కెసిఆర్ నాకు చాలా గౌరవం ఇచ్చారు. నాకు కూడా ఆయనపై గౌరవంఉంది. పార్టీ అంశాలు,కవిత అరెస్టుపై కెసిఆర్‌తో చర్చించా, కవితను అక్రమంగా అరెస్ట్ చేశారు అని కేకే తెలిపారు.కాగా, బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమవుతున్న విషయాన్నిస్వయంగా తెలియజేసేందుకు బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కేశవరావు గురువారం కలిశారు. ఈ సందర్భంగా కేకేపై కెసిఆర్ తీవ్రఅసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల కేకే >>2



## జైలులో వసతులు కల్పించట్లేదు

### కోర్టు ఇచ్చిన వెసులుబాట్లపై అధికారులు నిర్లక్ష్యం
### నాకు పలు అనారోగ్య సమస్యలు, రక్తపుపోటు ఉంది
### తీహార్ జైలు అధికారులపై కోర్టులో కవిత పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** తీహార్ జైలు అధికారుల తీరుపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు జైలు అధికారులపై కోర్టుకు ఫిర్యాదు చేశారు.కోర్టు ఆదేశాలను జైలు అధికారులు పాటించడం లేదని, తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో ఆమె తరఫున న్యాయవాదులు గురువారం పిటీషన్ దాఖలు చేశారు. మహిళలకు సంబంధించిన పలు అనారోగ్య సమస్యలు తనకు ఉన్నాయని, వాటికి తోడు రక్తపోటు సమస్య అధికంగా ఉందన్నారు. తన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకునే న్యాయస్థానం >>2

## మరో నాలుగురోజులు
# కస్టడీ పొడిగింపు

### నా అరెస్టుకు ఆధారాలేవీ: ఢిల్లీ ముఖ్యమంత్రి
### నా భర్తను వేధిస్తున్నారు: సునీత కేజ్రీవాల్
### ఢిల్లీ హైకోర్టులో ఆప్ అధినేతకు ఊరట


గురువారం ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రిమాండ్ ముగియడంతో ఇడి గురువారం ఆయనను కోర్టులో హాజరుపరిచింది. ఢిల్లీ మద్యం కుంభకోణంకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆయనను అరెస్ట్ చేసిన ఇడి ఈరోజు మధ్యాహ్నం 1.45 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చింది. కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశపెట్టిన ఇడి మరో వారం రోజుల పాటు కస్టడీని కోరితే, న్యాయమూర్తి నాలుగురోజులపాటు కస్టడీకి అనుమతించారు. ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేశామని,తప్పించుకునే సమాధానాలు చెబుతున్నారని కోర్టుకు తెలిపింది. కేజ్రీవాల్ తన డిజిటల్ డేటాకు సంబంధించిన పాస్‌వర్డ్స్ ఇవ్వడం లేదని కోర్టుకు తెలిపింది. పంజాబ్ ఎక్సైజ్ అధికారులకు నోటీసులు ఇచ్చామని తెలిపింది. అలాగే మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టై ఇడి కస్టడీలో ఉన్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. కేజ్రీవాల్‌ను సిఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. ఇందులో న్యాయపరమైన జోక్యానికి ఆస్కారం లేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మిత్ ప్రీత్‌ల ధర్మాసనం గురువారం కొట్టివేసింది. ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై కేజ్రీవాల్‌ను ఇడి గతవారం అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఆయన తన పదవికి రాజీనామా చేయకుండా జైలు నుంచే ఉత్తర్వులు జారీచేస్తున్నారు. దీనిపై బిజెపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వ పాలన జైలు నుంచి సాగబోదని లెఫ్టినెంట్ గవర్నర్ చేసిన వ్యాఖ్యలపై ఆప్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అటు ఇడి కస్టడీకి పంపుతూ ట్రయల్ >>2



# బడ్జెట్లో 75 % వ్యయం

### రాష్ట్ర ఆదాయం రూ.1.51 లక్షల కోట్లు
### అప్పులు రూ.41,448 కోట్లు
### కేంద్రం నుండి రూ.7 వేల కోట్ల గ్రాంట్లు
### పన్ను రాబడి రూ.1.24 లక్షల కోట్లు రాక

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 11 నెలల కాలానికిగాను తెలంగాణ రాష్ట్ర ఖజానాకు1,51,947 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. వార్షిక బడ్జెట్ అంచనాల్లో వేసిన ఆదాయ మొత్తం 2,15,566 కోట్ల రూపాయల్లో ఇది 70 శాతంగా ఉంది. అదే వ్యయం విషయానికివస్తే ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు 1,87,357 కోట్ల రూపాయలు కాగా, బడ్జెట్‌లో పేర్కొన్న 2,49,209 కోట్ల రూపాయల అంచనాల్లో ఇది 75శాతానికి పైగాఉంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రియల్ నుండి ఫిబ్రవరి వరకూ 11 నెలలు ముగిసే నాటికి ఆదాయ, వ్యయాలపై గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఈ నివేదిక లోని పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే రాష్ట్ర ఖజానాకు 11నెలలు ముగిసే నాటికి చేరిన మొత్తం ఆదాయంలో పన్నుల రాబడి కింద 1,24,146 కోట్ల రూపాయల మేర బడ్జెట్ అంచనాల్లో 81 శాతానికి పైగా సమకూరింది. అలాగే జీఎస్టీ ద్వారా 42,442 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల కింద 12,980 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను ద్వారా 27,467 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల రూపంలో18,927 కోట్లరూపాయలు, ఇతర పన్నుల ద్వారా మరో 7,374 కోట్ల రూపాయలు వచ్చాయి.అమ్మకం పన్ను కింద వార్షిక బడ్జెట్ అంచనాల్లో 70 శాతం లోపే ఆదాయం లభించింది. ఇక పన్నేతర ఆదాయం కింద 22,808 కోట్ల రూపాయలు అంచనా వేయగా,ఫిబ్రవరి నెలాఖరు వరకూ అందులో 91శాతం మేర20,845 కోట్ల రూపాయలు సమకూరాయి. అలాగే కేంద్ర పనుల్లో రాష్ట్ర వాటాగా 14,955 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. కేంద్రం నుండి గ్రాంట్ల రూపంలో ఫిబ్రవరి నెలలోనే 1,111 కోట్ల రూపాయలు వచ్చాయి.ఇక ఫిబ్రవరి నెలాఖరువరకూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పుల మొత్తం 41,448 కోట్ల రూపాయలుగా ఉంది.కాగా ఖర్చు విషయానికి వస్తే ఫిబ్రవరి నెలాఖరు వరకూ ప్రభుత్వం చేసిన వ్యయం మొత్తం 1,87,357 కోట్ల రూపాయలుగా ఉంది. ఇందులో గతంలో చేసిన అప్పుల నిమిత్తం వడ్డీల చెల్లింపుల కోసం 20,844 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల కోసం 35,739 కోట్ల రూపాయలు, రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ నిమిత్తం 15,344 కోట్ల రూపాయలు, వివిధ రాయితీల నిమిత్తం 8,249 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.
కాగా తెలంగాణ ఆదాయం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం అంతకంతకూ పెరుగుతుండటం వృద్ధికి సంకేతం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరిలో రికార్డు స్థాయిలో 13,703.92 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరిందని ప్రభుత్వం వెల్లడించింది. ఇది 11 నెలల సగటు రాబడి 11,286 కోట్ల రూపాయల కంటే 2,400 కోట్ల రూపాయలు ఎక్కువ. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా డిసెంబరులో 1,300 కోట్ల రూపాయల ఉండగా, జనవరిలో 1,044 కోట్ల రూపాయలు, ఫిబ్రవరిలో ఇది 1,282 కోట్ల రూపాయలకు పెరిగింది. >>2



## రెండోవిడత ఎన్నికలకు నోటిఫికేషన్

### 12 రాష్ట్రాలు, 88 స్థానాలకు పోలింగ్

**న్యూఢిల్లీ, మార్చి 28:** రెండోదశ లోక్‌సభ ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తారని, చివరితేదీ ఏప్రిల్ 4వ తేదీ వరకూ నామినేషన్లు దాఖలుచేసుకోవచ్చని ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం 12 రాష్ట్రాల్లో రెండోదశ ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ ఐదోతేదీ జరుగుతుంది. జమ్ముకాశ్మీర్‌పరంగా నామినేషన్లు ఏప్రిల్ ఆరవ తేదీ పరిశీలన >>2



గురువారం నాగ్‌పూర్‌లోని పార్కులో లాఫర్ క్లబ్ సభ్యులతో సమావేశమైన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

# 'ట్యాపింగ్'లో మరో ఇద్దరు

>> విపక్షాలకు చేరకుండా అధి కార పక్షానికి చేరవేయడంలో ఆయన పాత్ర కీలకంగా సాగిందని ఆరోపణలు వున్నాయి. అయితే ఏ విధంగా హవాలా డబ్బులు అధి కార పార్టీకి చేరవేశారో, ఫోన్ ట్యాపింగ్ ఎందుకు చేశారో తెలుసుకునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. ప్రభాకర్‌రావు,రాధాకిషన్‌లే ఫోన్ ట్యాపింగ్‌లో కీలక సూత్రదారులు అని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ప్రణీత్‌రావుతో పాటు అదనపు ఎస్పీలు భుజంగరావు,తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రముఖుల వ్యక్తిగత విషయాలపై వీరు నిఘాపెట్టి,ప్రభుత్వం మారాక హార్ట్‌డిస్క్‌లను ధ్వంసం చేసినట్లు వారిపై ఆరోపణలు ఉన్నాయి. పోలీస్ శాఖతో పాటు రాజకీయ వరంగా కలకలం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటి వరకు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేయగా, వీరితో పాటు ట్యాపింగ్ వ్యవహారంలో ఎవరెవరూ పాల్గొన్నారనే అంశంపై దృష్టి సారించారు. ఐ న్యూస్ యజమాని శ్రవణ్‌రావు ఇంట్లో సోదాల సమయంలో దొరికిన ఓ పెన్‌డ్రైవ్‌లో పోలీసులకు కీలక ఫైల్స్ లభ్యమైనట్లు సమాచారం. ఓ మాజీ మంత్రి తరచూ ఆయన ఇంటికి వచ్చి వెళ్తుండే వారని స్థానికులు పోలీసులకు వివరించారు. అరెస్టయిన ఏఎస్పీలు భుజంగరావు,తిరుపతన్న కస్టడీ విచారణ తర్వాత కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఎవరెవరి ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశారు. ఆ సమాచారాన్ని ఎవరెవరికి చేరవేశారు అనే అంశాలపై ప్రశ్నించనున్నారు. అరెస్టయిన అధికారుల ఆస్తులు,ఆదాయాలపై దృష్టి సారించింది. ముఖ్యంగా ప్రణీత్‌రావుకు మూసాపేటలోని నివాసంలో పాటు నగరంలో మరోచోట రూ.కోట్ల విలువైన విలాసవంతమైన గృహం ఉన్నట్లు అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.గతేడాది అసెంబ్లీ ఎన్నికల వేళ నల్లగొండ జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు,రియల్టర్లు,వ్యాపారుల ఫోన్‌కాల్స్ ట్యాపింగ్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. నల్లగొండ,మహబూబ్‌నగర్ జిల్లాలను ఒక యూనిట్‌గా చేసి ఈ రెండు జిల్లాల వార్ రూమ్‌ను నల్లగొండలోని ఓ భవనంలో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. గతంలో నల్లగొండ జిల్లాలో పనిచేసి ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారే ఇన్‌చార్జ్‌గా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌కుచెందిన అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి అమెరికాకు చెందిన నలుగురు సాఫ్ట్‌వేర్ టెకీలు నల్లగొండ రూమ్‌లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని నడినట్లు తెలిసింది. మునుగోడు ఉప ఎన్నికల్లోనూ పలువురు నేతలు,వ్యాపారుల ఫోన్‌కల్స్‌ను ట్యాప్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో బయటపడగా, బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వస్తే వాటి ఆధారంగా కేసులు నమోదు చేయాలని పోలీసులు భావిస్తున్నారు.

# బడ్జెట్లో 75 % వ్యయం

>> జీఎస్టీలో డిసెంబరులో 4,100 కోట్ల రూపాయలు, జనవరిలో 3,848 కోట్ల రూపాయలు రాగా ఫిబ్రవరిలో 4,446 కోట్ల రూపాయలు సమకూరాయి. మొత్తంగా పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగింది. డిసెంబరులో 12,609 కోట్ల రూపాయలు, జనవరిలో 10,748 కోట్ల రూపాయలు, ఫిబ్రవరిలో అత్యధికంగా 13,703 కోట్ల రూపాయలు సమకూరాయి. గత 2022-23తో పోలిస్తే ఇది 13 శాతం వృద్ధి నమోదైంది.

## క్రైస్తవులకు గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి యేసు క్రీస్తు త్యాగాన్ని ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శాంతి,కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ,దయ,సోదరభావం ఇప్పటికీ ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు.

## రెండోవిడత ఎన్నికలకు నోటిఫికేషన్

>> చేస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు వచ్చేనెల ఎనిమిదవ తేదీ చివరి తేదీ అని ఎన్నికల సంఘం తెలిపింది. మొత్తం 88 పార్లమెంటరీ నియోజకవర్గాలకు 12 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలపరిధిలోరెండో విడత పోలింగ్ జరుగుతుంది. రెండోదశ ఎన్నికలకుగాను అస్సాం, బీహార్, ఛత్తీస్‌ఘర్, జమ్ముకాశ్మీర్; కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లతోపాటు మణిపూర్‌లో ఏకైక స్థానం ఔటర్ మణిపూర్‌కు కూడా రెండోదశ ఎన్నికలు జరుగుతాయి. మొదటిదశ నామినేషన్లకు గత 27వ తేదీయే చివరితేదీ అని ప్రకటించిన సంగతి తెలిసిందే. మొదటి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలితప్రాంతాలపరిధిలోని 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. వీటిలో నాగాలాండ్‌కూడా ఉంది. పరిశీలన 28వ తేదీజరిగిన తర్వాత ఉపసంహరణకు ఈనెల 30వ తేదీ చివరి తేదీ అని చెప్పారు. 18వ లోక్‌సభకు ఎన్నికలు వచ్చేనెల 19వ తేదీనుంచి ఏడు విడతలుగా జరుగుతాయి. ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ ఒకటవ తేదీ ఏడు విడతలుగా జరుగుతుంది. ఓట్లలెక్కింపు వరుసవెంబడి ఫలితాలు జూన్‌నాల్గవ తేదీ జరుగుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# కొడంగల్ అభివృద్ధే నా లక్ష్యం

>> కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనం తరం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహబుబ్‌నగర్ లోక్‌సభ కాంగ్రేస్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతు నా ప్రతి కష్టంలో కొడంగల్ ప్రజలు అండగా ఉన్నారని,ఇంత చేసిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పుకొచ్చారు.త్వరలోనే ఈ ప్రాంతానికి సిమెంట్ పరిశ్రమలు రాబోతున్నాయని,ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నా..గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతంలో పరిశ్రమలు రాలేదన్నారు.పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో భూమల విలువలు పెరుగుతాయన్నారు.మన ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,భూసేకరణకు సహకరిస్తేనే పరిశ్రమల ఏర్పాటు సులభతరం అవుతుందన్నారు.భూసేకరణలో పట్టా భూములకు,అసైన్డ్ భూములకు ఒకే ధర చెల్లించాలని అధికారులకు తాను స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని స్పష్టంచేశారు.అభివృద్ధికి సహకరించపోతే ఈ ప్రాంతం నష్టపోతుందని,తాను ఎక్కడ ఉన్నా ఓ కన్ను కొడంగల్‌పై ఉంటుందని,మిమ్మల్ని ఎప్పుడూ కాపాడుకుంటానని భరోసా కల్పించారు.మీకు మేలు జరుగాలని,ఈ ప్రాంతంలో అభివృద్ధి పరుగులు తీయాలన్నదే నా అకాంక్ష అన్నారు.ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుతే అన్న చందంగా నేను ఎంత పెద్ద నాయకుడినైనా కొడంగల్ కుటుంబ సభ్యుడినే అన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీ అందించాలని పేర్కొన్నారు.మండల,బూత్,నియోజకవర్గ స్థాయిలో ఐదుగురు సభ్యులు చొప్పున సమన్వయ కమిటీలను నియమించుకోవాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.మళ్ళీ ఏప్రిల్ 8న ఇక్కడకు వస్తానని,మండలాల వారిగా సమన్వయ కమిటీలతో సమావేశాలు నిర్వహిస్తానని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.ఏప్రిల్ 6న సాయంత్రం 5 గంటలకు తుక్కుగూడలో జరిగే సభకు నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మహబుబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్థి చల్లాశంశీచందర్‌రెడ్డి,జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,నాయకులు నందారం ప్రశాంత్,ఎండీ.యుసుఫ్,వార్ల విజయ్‌కుమార్,నర్సింహ,వెంకట్‌రావు,నర్సి ములుగౌడ్,రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 30న కాంగ్రెస్‌లోకి కెకె

>> వ్యవహరిస్తున్న తీరుపై కెసిఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'నీ ఫ్యామిలీకి పార్టీ ఏం తక్కువ చేసింది. సాకులు చెప్పవద్దు. తగిన ప్రాధాన్యత ఇచ్చినా ఎందుకు పార్టీ మారుతున్నారు' అంటూ ఆయన వద్దే అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌజ్‌కు వెళ్లి పరిస్థితులు వివరిస్తున్న సందర్భంగా కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారని తెలిసింది. కాగా, ఈ భేటీ అనంతరం కేకే కూడా తీవ్ర అసహనంతో ఇంటికి వెళ్లిపోయారు. ఇక కేకే నివాసానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెళ్లడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఆయన ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత మాజీ మంత్రి కె.జానారెడ్డిని కూడా కలిశారు. కాగా కేకే కూతురు,హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైంది. 30న ఆమె పార్టీలో చేరబోతున్నట్లు ఆమె వర్గీయులు వెల్లడించారు. కాగా, కె.కేశవరావు కూడా హస్తం పార్టీకి గూటికి చేరబోతున్నారంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతోంది. మరోవైపు కేకే కుమారుడు విప్లవ్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరబోనని ప్రకటన చేశారు. తన తండ్రి,సోదరి నిర్ణయాలతో తనకు సంబంధం లేదన్నారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. కేసిఆర్‌పై నమ్మకం ఉందన్నారు.

**మీడియాపై కేకే అసహనం**

కెసిఆర్‌తో భేటీ అనంతరం కె.కేశవరావు తన అసహనాన్ని మీడియాపై ప్రదర్శించారు. ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌజ్ నుంచి తన నివాసానికి చేరకున్న సమయంలో మీడియా ప్రతినిధులు విజువల్స్ తీస్తుండగా ఫ్రస్టేషన్‌కు గురయ్యారు. ఇంటి వద్ద వీడియోలు తీస్తున్న ప్రతినిధులపైకి దురుసుగా



గురువారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా

# మరో నాలుగురోజులు కస్టడీ పొడిగింపు

>> కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపారు. ఇడి తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ, తమకు మంగళవారమే కేజ్రీవాల్ పిటిషన్ కాపీ అందిందని, దాన్ని పరిశీలించి సమాధానం ఇచ్చేందుకు మూడు వారాల సమయం కావాలని కోరారు. దీనిపై కేజ్రీవాల్ తరపున లాయర్ అభిషేక్ మను సింఘ్వీ అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ జాప్యం చేయడానికి పిటిషన్‌పై సమాధానానికి ఈడీ మరింత సమయం కోరుతోందని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడానికి ఈడీకి సరైన ప్రాతిపదికే లేదని, మూడు వారాల గడువు ఇస్తే ఈ లోపు మళ్లీ ఏదో ఒక స్క్రిప్టు సిద్ధం చేస్తారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక సిఎం ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. వాదనల అనంతరం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ తీర్పును వెల్లడించారు.

**అరెస్టుకు ఆధారాలేవి?: కేజ్రీవాల్**

కేజ్రీవాల్ న్యాయస్థానంలో మాట్లాడుతూ ఈ కేసు గత రెండేళ్లుగా కొనసాగుతోందని, తను అరెస్ట్ చేశారు కానీ తనపై ఇప్పటి వరకు ఆధారాలు చూపించలేదన్నారు. ఇప్పటివరకు 31,000 పేజీల రిపోర్ట్‌ను కోర్టుకు సమర్పించారని, స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రిని కాబట్టి తన వద్దకు ఎంతో మంది వస్తుంటారని తెలిపారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన ఫ్యామిలీ ట్రస్ట్ స్థాపన కోసం తనను కలవడానికి వచ్చారని తెలిపారు. కేసు విచారణ ముందుకు సాగుతున్న కొద్దీ ఎక్కడి వరకు వచ్చింది? అసలు ఇందులోని రూ.100 కోట్లు ఏమయ్యాయి. అని ఇప్పటి వరకు తెలియరాలేదన్నారు. అయితే ఇడి విచారణను ఎదుర్కోవడానికి తాను సిద్ధమేనని కేజ్రీవాల్ కోర్టుకు తెలిపారు. దేశ ప్రజల ముందు ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతిమయమైందని చెప్పాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. తన అరెస్ట్ రాజకీయ కేత్రంలో భాగమేనని, దీనికి ప్రజలే సమాధానం చెబుతారన్నారు. కేజ్రీవాల్ స్టేట్‌మెంట్‌ను ఇడి తప్పుబట్టింది. ఈ కేసులో రూ.100 కోట్ల కిక్ బ్యాక్‌కు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఇడి కోర్టుకు తెలిపింది. ముఖ్యమంత్రి చట్టానికి అతీతుడు కాదంది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఏడు రోజులకస్టడీపై తీర్పును మధ్యాహ్నానికి రిజర్వ్ చేసింది. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఆయన ఇడి కస్టడీని 4 రోజుల పాటు పొడిగించింది. నాలుగు రోజుల పాటు ఆయనను ఇడి విచారించి కోర్టులో ప్రవేశపెట్టనుంది. ఢిల్లీలో పదిరోజుల విరామం అనంతరం శాసనసభ తిరిగి ప్రారంభమైంది. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. బిజెపి ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు.

**నా భర్తను వేధిస్తున్నారు: సిఎం కేజ్రీవాల్ సతీమణి**

అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు వేధిస్తున్నారని ఆయన సతీమణి సునీత ఆరోపించారు.మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆయన సతీమణి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను అధికారులు తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచేందకు ఇడి అధికారులు తీసుకురాగా.. అక్కడికి వచ్చిన సునీత విలేకరులతో మాట్లాడారు. తన భర్త ఆరోగ్యం బాగా లేదని.. చక్కెరస్థాయిలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇడి అధికారులు తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని ఈ దౌర్జన్యం ఎంతో కాలం సాగదని, ప్రజలే తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. మరోవైపు కేజ్రీవాల్ ఇడి కస్టడీ ముగియగా..ఆయన్ను ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఇడి అధికారులు మరో ఏడు రోజులు కస్టడీ ఇవ్వాలని కోరగా జడ్జి నాలుగు రోజుల కస్టడీకి అనుమతించారు. తిరిగి ఏప్రిల్ 1 హాజరు పరచాలని ఆదేశించారు. దీంతో కేజ్రీవాల్ ఏప్రిల్ 1వరకు కస్టడీలోనే ఉండనున్నారు.

# జైలులో వసతులు కల్పించట్లేదు

>> తనకు వెసులుబాట్లు కల్పించిందన్నారు. ఈ మేరకు జైలు అధికారులకు అదేశాలిచ్చిందన్నారు. కోర్టు ఆదేశించినా జైలు అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఇంటి భోజనాన్ని అనుమతించడం లేదని ఆమె పిటీషన్‌లో పేర్కొన్నారు. పరుపులు ఏర్పాటు చేయలేదని, చెప్పులు కూడా అనుమతించడం లేదన్నారు. బట్టలు,బెడ్‌షీట్స్, బుక్స్,బ్లాంకెట్స్‌ను అనుమతించడం లేదని తెలిపారు. పెన్ను,పేపర్లను అందుబాటులో ఉంచడం లేదని కనీసం కళ్లజోడును కూడా అనుమతించడం లేదన్నారు. చేతికి ఉన్న జపమాలను కూడా అనుమతించలేదని ఆరోపించారు. తాలిబొట్టును కూడా మెడలో వేసుకోనివ్వడం లేదన్నారు. జైలు అధికారుల తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. తనకు వెసులుబాట్లు కల్పించేలా తీహార్ జైలు సూపరింటిండెంట్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో కోరారు. ఈ పిటీషన్‌ను పరిశీలించిన ధర్మాసనం... శనివారం విచారణ జరుపుతామని తెలిపింది.

## వారం - వర్జ్యం

తేది: 29-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,
శిశిర ఋతువు, బహుళ పక్షం,
చవితి రా 8:22 , విశాఖ రా 8:35,
వ,రా 12:50 -2:32,
దు:ఉ 08:40 - 09:29,2) మ 12:45-1:34,
శుభసమయం ఉ.9:30-10:15,
రాహుకాలం - ఉ . 10:30-12:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:పోటీపరీక్షల్లో చురుకుగా పాల్గొంటారు. వస్త్రాలు,వస్తువులు కొనుగోలు చేస్తారు .

**వృషభ**:కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.ధన, వస్తూ లాభాలు పొందుతారు.

**మిథునం**:నూతనవిద్యాఅవకాశాలు లభిస్తాయి.సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం**:మంచి నీళ్లు దానం చేయండి. సంఘ సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం**: జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య**: భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి.

**తుల** :చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం**:మానసిక ప్రశాంతత లభిస్తుంది. కాంట్రాక్టులు లభిస్తాయి. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**ధనుస్సు**: దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట పొందుతారు.ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మకరం** :భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.నూతన విద్య అవకాశాలు పొందుతారు.

**కుంభం**:నూతన కార్యక్రమాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మీనం** : పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.వివాహ ప్రయత్నాలు కలిసివస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు కాంగ్రెస్‌లోకి కడియం

>> సభ్యుడు కేశవరావు, జిహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరుతున్నామని ప్రకటించిన కొద్దిసేపటికే మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె, వరంగల్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కడియం కావ్య అదే బాటులో నడిచేందుకు సన్నద్ధమయ్యారు. తాము సైతం కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్ లోక్‌సభ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య ప్రకటించారు. ఈ మేరకు గురువారం రాత్రి బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావుకు లేఖ రాశారు. ఈ లేఖలో బిఆర్‌ఎస్‌పై సంచలన ఆరోపణలు చేశారు. బిఆర్‌ఎస్‌పై అవినీతి,భూకబ్జాలు,ఫోన్ ట్యాపింగ్,లిక్కర్ కుంభకోణం కేసులతో పార్టీ ప్రతిష్ట దిగజారిపోయిందని తెలిపారు. జిల్లాలోని నాయకుల మధ్య సమన్వయం,సహకారం లేకపోవడం, ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించడం పార్టీకి మరింత నష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తాను పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కాగా,కడియం కావ్యకు వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని తెలుస్తోంది. ఇంతకు ముందే ఆమెకు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చేందుకు సుముఖత చూపినప్పటికీ, ఆమె ఆఫర్‌ను కాదని బిఆర్‌ఎస్ టిక్కెట్ తీసుకున్నట్లు సమాచారం. కానీ ఇప్పుడు కాంగ్రెస్‌ను టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. ఈ మేరకు ఆమె బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చి కడియం శ్రీహరితో పాటు కడియం కావ్య కూడా కాంగ్రెస్‌లో చేరనున్నారని తెలుస్తోంది. ఈమేరకు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులను వివరించనున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:28/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 814439
2nd Prize Rs.7000/- 84122
3rd Prize Rs.3500/-
27927 30669 45447 46278 51636
69590 80597 88663 89594 98524
4th Prize Rs.200/-
2501 2885 3616 3954 5499 5822 7259
7464 8580 9882
5th Prize Rs.100/-
0215 0755 0819 1569 2139 6001 6157
6402 6999 9565
6th Prize Rs.50/-
0022 1249 3063 4405 5580 7228 9030
0336 1252 3076 4510 5805 7407 9035
0340 1292 3086 4608 6199 7522 9054
0444 1378 3132 4612 6373 7577 9418
0524 1556 3451 4756 6406 7824 9459
0598 1776 3718 4772 6584 7914 9551
0764 1793 3869 4863 6834 8029 9604
0768 1821 4010 4869 6835 8058 9885
0902 2097 4107 4877 6878 8221 9903
0957 2101 4199 4946 6890 8278 9961
0970 2487 4200 5103 6891 8319
1099 2557 4254 5242 7067 8416
1178 2626 4326 5344 7140 8737
1183 2669 4332 5367 7150 8828
1209 2858 4342 5388 7186 8970

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 955125
2nd Prize Rs.7000/- 82592
3rd Prize Rs.3500/-
11699 17792 38612 38617 73549
76523 80865 81363 85633 96508
4th Prize Rs.200/-
1374 2301 2374 3683 4358 4850 4864
7815 8642 9421
5th Prize Rs.100/-
0295 0431 1751 2349 2380 4166 7969
8100 8824 9467
6th Prize Rs.50/-
0159 1504 2872 4555 6361 7466 8888
0161 1632 2885 4623 6396 7879 8938
0168 1661 3158 4685 6633 7922 9148
0198 1794 3236 4706 6646 8054 9182
0258 1966 3438 4899 6698 8131 9233
0318 2088 3482 5007 6774 8303 9290
0702 2328 3497 5388 6826 8323 9572
0968 2461 3587 5395 6849 8359 9656
1071 2517 3596 5407 6926 8403 9714
1119 2621 3600 5644 7135 8509 9964
1162 2721 3757 5698 7159 8521
1393 2727 3947 5966 7197 8664
1394 2738 4110 5982 7321 8709
1455 2785 4305 6101 7416 8720
1496 2869 4417 6128 7444 8794

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:28/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 782644
2nd Prize Rs.7000/- 66660
3rd Prize Rs.3500/-
03076 03785 06495 07018 17601
28831 50141 65758 66058 88308
4th Prize Rs.200/-
1211 2396 2753 3613 3996 5574 7237
7389 7846 9167
5th Prize Rs.100/-
0025 1410 2382 3664 3731 4650 5871
7078 7493 7852
6th Prize Rs.50/-
0135 1166 1986 3854 6273 7927 9241
0162 1247 2124 3959 6442 8096 9251
0170 1315 2132 4015 6499 8326 9389
0248 1341 2345 4030 6593 8327 9399
0261 1359 2355 4033 6670 8337 9450
0405 1408 2372 4037 6678 8356 9512
0519 1438 2468 4104 6751 8586 9619
0719 1520 2488 4261 6871 8680 9695
0831 1553 2497 4432 6873 8687 9751
0861 1758 2851 4547 7045 8826 9899
0896 1828 2933 4915 7093 8855
0993 1847 3098 4985 7123 9072
1007 1856 3128 6115 7225 9133
1048 1889 3546 6175 7513 9197
1074 1913 3832 6189 7546 9238

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 241837
2nd Prize Rs.7000/- 02041
3rd Prize Rs.3500/-
00182 00909 17850 26094 29079
49714 52795 54956 60475 79318
4th Prize Rs.200/-
4169 5163 5230 5452 5486 5714 6721
7564 7800 8658
5th Prize Rs.100/-
0077 0177 0247 1362 2096 2533 2745
4390 5130 8080
6th Prize Rs.50/-
0022 1346 3246 4881 6741 7674 8644
0027 1581 3370 5058 6753 7701 8683
0195 1678 3453 5315 6772 7729 8866
0601 1705 3557 5454 6888 7755 8886
0712 1919 3595 5466 6915 7789 9211
0752 2018 3607 5539 6927 7951 9281
0778 2366 3636 5545 6964 7969 9468
0840 2383 3721 5674 7132 8026 9604
0848 2592 4476 5721 7297 8123 9719
0933 2722 4662 5998 7309 8294 9729
0969 2768 4693 6025 7325 8382
1100 2832 4696 6076 7372 8411
1131 3088 4743 6123 7507 8587
1293 3214 4754 6159 7511 8598
1295 3215 4794 6597 7546 8627

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:28/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 472188
2nd Prize Rs.7000/- 21467
3rd Prize Rs.3500/-
01321 11593 19490 33025 42054
47456 53005 66433 68797 85041
4th Prize Rs.200/-
1176 4000 5430 5589 6283 6413 6943
7351 9484 9627
5th Prize Rs.100/-
2643 3108 3381 3598 4131 4591 4650
6578 9412 9676
6th Prize Rs.50/-
0024 1652 2546 3801 5133 7401 9038
0097 1809 2560 3814 5278 7519 9162
0100 1812 2951 4039 5405 7729 9398
0190 1887 3084 4070 5486 7813 9501
0365 1922 3109 4090 5822 7911 9551
0481 1949 3147 4092 5997 7990 9647
0559 2091 3243 4130 5998 8095 9660
0798 2108 3265 4293 6005 8124 9686
0852 2117 3268 4380 6290 8130 9793
1142 2118 3427 4409 6511 8394 9951
1278 2172 3481 4456 6609 8407
1484 2270 3556 4558 6924 8503
1489 2295 3577 4654 7157 8752
1545 2496 3692 4681 7279 8840
1620 2515 3759 4711 7373 8978

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 681490
2nd Prize Rs.7000/- 67664
3rd Prize Rs.3500/-
01742 08726 11841 45199 61436
61712 62762 81200 86957 87982
4th Prize Rs.200/-
0128 2190 3172 4038 4408 4540 4849
5466 5722 6888
5th Prize Rs.100/-
0066 3382 5860 5950 6501 6997 7086
7722 7779 9143
6th Prize Rs.50/-
0264 1179 2861 4314 5366 7676 9025
0337 1192 2939 4392 5399 7707 9256
0348 1295 3058 4649 5420 7729 9262
0409 1344 3168 4716 5617 7750 9427
0440 1472 3441 4754 5932 7932 9459
0617 1648 3473 4783 6081 7989 9494
0638 1960 3484 4862 6178 8240 9676
0649 2081 3572 4875 6265 8398 9699
0774 2260 3703 4919 6432 8478 9881
0810 2271 3777 4996 6468 8546 9886
0820 2290 3830 5093 6649 8577
0956 2627 3934 5189 6698 8693
1028 2659 3944 5205 6840 8695
1057 2719 3956 5338 7466 8746
1059 2760 4189 5365 7484 8756

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:28/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 225226
2nd Prize Rs.7000/- 60380
3rd Prize Rs.3500/-
05679 07837 16226 26218 48705
61361 66845 66960 67378 98257
4th Prize Rs.200/-
0073 0569 2313 3283 3525 3963 4789
6129 7199 8852
5th Prize Rs.100/-
0597 1913 3658 4359 4698 4752 6830
7880 8584 9705
6th Prize Rs.50/-
0052 2293 3716 5308 6718 7941 8937
0388 2526 3752 5414 6735 7951 8973
0403 2533 3790 5439 6822 8029 8998
0423 2801 3920 5449 6826 8110 8999
0491 2929 4068 5926 7044 8155 9006
0563 2945 4080 5957 7077 8168 9089
0588 3063 4086 6236 7307 8176 9138
0646 3117 4267 6262 7374 8378 9413
0660 3363 4594 6377 7375 8483 9566
0978 3408 4736 6424 7450 8513 9805
0997 3538 4996 6553 7528 8532
1228 3553 4998 6618 7688 8550
1352 3612 5127 6633 7704 8576
1596 3668 5156 6660 7917 8644
2197 3699 5294 6697 7925 8823

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 187781
2nd Prize Rs.7000/- 18412
3rd Prize Rs.3500/-
05075 12141 12313 19029 24293
29553 54621 76423 79096 90209
4th Prize Rs.200/-
1216 2557 4549 5320 5649 6640 6664
7020 7377 7672
5th Prize Rs.100/-
0044 0321 0831 4373 5837 7469 8135
8146 8373 8441
6th Prize Rs.50/-
0106 1288 3530 4555 5830 7440 9045
0168 1554 3537 4586 5867 7564 9161
0228 1628 3604 4656 5959 7707 9183
0536 1725 3607 4861 5977 7767 9282
0598 1855 3618 4912 6052 7797 9361
0639 2059 3648 5006 6053 7890 9676
0790 2083 3760 5105 6215 8111 9718
0935 2356 3825 5161 6246 8127 9778
1000 2673 3849 5201 6420 8418 9803
1045 2702 4011 5203 6448 8458 9942
1066 2836 4036 5228 6461 8567
1070 2876 4109 5560 6794 8779
1107 2952 4192 5616 7089 8789
1172 3015 4217 5638 7098 8880
1193 3460 4394 5710 7217 9044

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:28/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 559913
2nd Prize Rs.7000/- 48741
3rd Prize Rs.3500/-
01605 03656 24333 29516 36545
46491 61465 71721 84895 99923
4th Prize Rs.200/-
0406 1592 3753 5179 6646 8385 8574
8822 8889 9706
5th Prize Rs.100/-
0976 1415 3028 3270 3727 5099 5182
5987 8464 9963
6th Prize Rs.50/-
0081 1954 3006 4536 6215 7496 8719
0112 1959 3069 4710 6574 7629 8798
0250 1960 3073 4716 6668 7648 8831
0300 1964 3124 4927 6695 7910 9049
0824 1978 3184 5007 6744 7992 9082
0835 2007 3258 5104 6752 8000 9259
0851 2194 3608 5370 6770 8015 9329
1048 2313 3726 5522 6928 8032 9436
1108 2567 3882 5742 7072 8071 9766
1190 2608 3960 5802 7087 8185 9863
1225 2610 4130 5873 7165 8203
1251 2634 4279 5877 7235 8394
1397 2755 4287 6000 7340 8578
1897 2860 4477 6099 7358 8615
1904 2946 4531 6198 7369 8695

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 638944
2nd Prize Rs.7000/- 73741
3rd Prize Rs.3500/-
12934 15371 17401 24442 24541
25813 30329 59210 62729 92800
4th Prize Rs.200/-
2028 2363 2463 3055 3426 5530 5539
7232 8668 9494
5th Prize Rs.100/-
0077 0322 2109 2511 4045 4625 5800
5933 6395 7688
6th Prize Rs.50/-
0044 1443 2872 4276 5609 7376 8637
0062 1463 2884 4354 5618 7537 8757
0139 1568 3053 4590 5697 7612 9024
0280 1602 3187 4734 5715 7619 9056
0327 1770 3210 4765 5737 7623 9507
0489 1796 3514 4830 5799 7626 9582
0505 1866 3585 4888 5861 7819 9587
0570 1936 3594 5045 6242 7945 9648
0604 1943 3715 5077 6300 7997 9700
1130 2014 3764 5091 6374 8187 9921
1200 2063 3865 5291 6513 8322
1246 2218 3898 5311 6776 8371
1299 2263 3960 5432 6960 8379
1384 2275 3995 5452 7040 8407
1398 2443 4228 5497 7287 8612

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:28/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 347148
2nd Prize Rs.7000/- 58964
3rd Prize Rs.3500/-
14279 25544 36464 47914 58141
69245 69734 71390 82372 93361
4th Prize Rs.200/-
1434 2153 2703 2726 3207 6185 6877
8201 9202 9265
5th Prize Rs.100/-
0049 0928 1627 1911 4055 5223 5652
6580 6787 8434
6th Prize Rs.50/-
0013 2164 3462 4973 5913 8385 9454
0246 2184 3587 4993 5931 8575 9509
0296 2307 3728 5009 6184 8596 9608
0597 2316 3837 5216 6339 8621 9651
0787 2683 3959 5244 6381 8634 9675
0836 2842 4087 5352 6440 8675 9804
1020 2931 4101 5486 6461 8730 9817
1036 3069 4190 5524 6655 8769 9848
1136 3073 4365 5665 6716 8837 9883
1350 3114 4420 5689 6770 8924 9910
1498 3142 4691 5693 6960 8937
1581 3195 4805 5768 7156 9066
1593 3292 4808 5785 7357 9142
1807 3398 4939 5815 8236 9278
2078 3456 4948 5854 8344 9281

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 946218
2nd Prize Rs.7000/- 92314
3rd Prize Rs.3500/-
13589 24268 35376 46525 57501
68437 68575 79973 81222 92874
4th Prize Rs.200/-
1778 1857 2707 3599 6953 7137 8048
8465 8740 9010
5th Prize Rs.100/-
0862 3508 4290 4540 4861 5305 5389
5879 7033 9493
6th Prize Rs.50/-
0003 1263 2703 3977 5316 6764 9077
0017 1309 2773 3994 5483 7005 9357
0116 1498 2878 4149 5543 7287 9358
0131 1627 2980 4165 5624 7405 9441
0244 1665 2985 4234 5666 7513 9658
0309 1748 3019 4333 5774 7681 9659
0334 1839 3097 4346 5914 7717 9850
0361 1926 3131 4398 5923 7785 9893
0484 1949 3248 4592 5932 7935 9941
0605 1995 3336 4700 6000 8171 9954
0735 2078 3760 5124 6086 8484
0747 2179 3791 5243 6195 8490
0812 2211 3800 5249 6450 8571
0969 2266 3826 5283 6511 8697
1243 2348 3927 5284 6578 8778

# సెగలు కక్కుతున్న సూరీడు

## మండుతున్న ఎండలు.. 20 జిల్లాల్లో 40 నుండి 42 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సూరీడు సెగలు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు ఉదయం 9 గంటలకే మాడు పగులుతోంది. బయటకు రావాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 40 డిగ్రీల నుండి 42 డిగ్రీ లు దాటి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 42.2 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంతేకాకుండా వనపర్తి, నిర్మల్, రంగారెడ్డి, నల్లగొండ, ఆసిఫాబాద్ జిల్లాల్లో 41 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు చోటు చేసుకోవడం విశేషం. మిగిలిన జిల్లాల్లో కూడా 37 డిగ్రీలు దాటి 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఎండలు మంటపెడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఇది మరింతగా 3లకు పైబడి పెరిగే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేస్తూ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలను అప్రమత్తం చేసింది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే నిజామాబాద్ జిల్లాలో 42.2 గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డవ్వగా, ఆదిలాబాద్‌లో 42.1 డిగ్రీలు, ఆసిఫాబాద్, నల్లగొండ, రంగారెడ్డిలో 41.6 డిగ్రీలు, వనపర్తి, నిర్మల్‌లో 41.2 డిగ్రీలు, కామారెడ్డిలో 40.9 డిగ్రీలు, ఖమ్మంలో 40.8 డిగ్రీలు, ములుగు, మంచిర్యాలలో 40.7 డిగ్రీలు, నాగర్‌కర్నూలు, వికారాబాద్‌లో 40.4 డిగ్రీలు, భువనగిరి, సంగారెడ్డిలో 40.3 డిగ్రీలు, సూర్యాపేట్, జగిత్యాల, భూపాలపల్లి, సిద్దిపేట్‌లో 40.1 డిగ్రీలు, సిరిసిల్లలో 40 డిగ్రీలు, కొత్తగూడెంలో 39.9 డిగ్రీలు, హైదరాబాద్‌లో 39.6 డిగ్రీలు, గద్వాల్, మల్కాజిగిరిలో 39.5 డిగ్రీలు, పెద్దపల్లి, మహబూబాబాద్‌లో 39.2 డిగ్రీలు, కరీంనగర్‌లో 38.9 డిగ్రీలు, నారాయణ్‌పేట్, మెదక్‌లో 38.8 డిగ్రీలు, వరంగల్‌లో 38.6 డిగ్రీలు, హన్మకొండలో 38.5 డిగ్రీలు, జనగామ జిల్లాలో గరిష్టంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్

## ఓటు హక్కును వినియోగించుకున్న సిఎం రేవంత్‌రెడ్డి

## పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**కొడంగల్, మార్చి 28, ప్రభాతవార్త:** మహబుబ్‌నగర్ స్ధానిక సంస్థల శాసన మండలి ఉపఎన్నిక పోలింగ్ ముగిసింది. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన పోలింగ్‌లో వంద శాతం పోలింగ్ జరిగింది. కొడంగల్ నియోజక వర్గంలోని కొడంగల్, దౌల్తాదాద్, బొంరాస్‌పేట్ మండలాల పరిధిలో 56 మంది ఓటర్లు ఉండగా అందులో ముగ్గురు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, 40 మంది మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, 12 మంది మున్సిపల్ కౌన్సిలర్‌లతోపాటు పట్టణ స్థానిక సంస్థల ఎక్స్‌అఫీషియో సభ్యులైన శాసనసభ్యులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో కొడంగల్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కాగా ప్రత్యేక క్యాంపుకు తరలిన బీఆర్ఎస్ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో ఉదయం 11 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకొని




కొడంగల్‌లో ఓటుహక్కును వినియోగించుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డి, పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

తమ ఓటుహక్కును వినియోగిం చుకున్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప అద్వర్యంలో పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా పర్సాపూర్ ఎంపీటీసీ గోవిందమ్మ తన చంటిబిడ్డతో పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటుహక్కును వినియోగించుకోగా దౌల్తాబాద్ మండలంలోని సుల్తాన్‌పూర్ 80ఏళ్ళకు పైబడిన ఎంపీటీసీ తన ఓటుహక్కును వినియోగించుకుంది. ఇదిలావుండగా పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డిలు సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డిల అద్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బండి సంజయ్‌సహా 9 మందిపై కేసులు నమోదు

## 'కోడ్' ఉల్లంఘించిన బిజెపి నాయకులు

### పోలీసులపై దాడి ఘటనలో కేసు నమోదు

**హైదరాబాద్ (బోడుప్పల్), మార్చి 28, ప్రభాతవార్త :** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌పై మేడిపల్లి పీఎస్‌లో కేసు నమోదయ్యింది. బుధవారం మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో జరిగిన ఘర్షణలో గాయపడిన వారిని పరామర్శించేందుకు వచ్చిన బండి సంజయ్‌తో పాటు బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.

ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో పెద్ద ఎత్తున జనం గుమికూడవద్దని మీరు ఇక్కడికి రావాలంటే ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలని చెప్పిన కూడా వినిపించుకోకుండా బండి సంజయ్‌తో పాటు బీజేపీ నాయకులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వేళ్లే క్రమంలో అడ్డుకున్న పోలీసులపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడిన పోలీసుల ఫిర్యాదు మేరకు బండి సంజయ్‌తో పాటు సంఘటనలో పాల్గొని పోలీసులపై దాడి చేసిన 9 మంది బీజేపీ నేతలపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారు పవన్‌రెడ్డి, సుంకరి మౌనిక, కాచవాని సింగారంకు చెందిన ప్రభంజన్‌గౌడ్, బోడుప్పల్‌కు చెందిన కూరపాటి విజయ్‌కుమార్, పర్వతాపురం సాయి ఐశ్వర్య కాలనీకి చెందిన సుగుణరెడ్డి, కళ్యాణ్, ఘట్కేసర్‌కు చెందిన హనుమాన్, బండారు సాయి తదితరులపై కేసు నమోదు చేశారు.

# 2024-25 బడ్జెట్‌ను ఆమోదించిన ఒయు

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 28, ప్రభాతవార్త:** ఆర్థిక సంవత్సరం 2024....25 బడ్జెట్‌ను గురువారం ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ సెనేట్ ఆమోదించింది. ఈ మేరకు గురువారం బడ్జెట్ ను చర్చించడానికి, ఆమోదించేందుకు ఒ.యూ అకాడమిక్ సెనేట్ కీలకమైన సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ గత సంవత్సరం సాధించిన వివిధ అంశాలపై మాట్లాడారు. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరాజన్, ప్రస్తుత గవర్నర్ రాధాకృష్ణన్, ఉన్నత విద్యా ప్రదాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉపముఖ్య మంత్రి భట్టు విక్రమార్క, ప్రత్యేక కార్యదర్శి రామక్రిష్ణ తధితరులకు పరిపాలనలో సులభతరం చేసేందుకు కృషి చేసినందుకు వారికి



బడ్జెట్ వివరాలను వెల్లడిస్తున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్

కృతజ్ఞతలన్నారు. అనంతరం బడ్జెట్‌ను వాణిజ్య శాఖకు చెందిన ప్రొ.అప్పారావు సమర్పించారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి బ్లాక్ గ్రాంట్ రూ. 487.03 కోట్లు, రూ. 30 కోట్లు, అంతకుముందు ఏడాదితో పోలీస్తే రూ. ఈ మెరుగుదలకు సీఎం ఆయన పరిపాలన యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అంచనాల రసీదులు రూ.718.86 కోట్లు, అంచనా వ్యయం రూ. 796.45 కోట్ల, ఇది రూ. 44.68 కోట్లు అని ప్రొ. అప్పారావు వెల్లడించారు. ఈ లోటును తీర్చడానికి కార్యకలాపాలు సజావుగా జరిగేలా చూడటానికి అదనపు గ్రాంటును అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆదిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ప్రొఫెసర్లు, డైరెక్టర్లు, సెనేట్ సభ్యులు, భోదనేత సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల చేనేత కార్మికుల ఆందోళనను విరమింపచేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన చాడ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** తెలంగాణ సిరిసిల్లఓని చేనేత కార్మికుల ఆందోళనను విరమింపచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. సిరిసిల్లలో గత ప్రభుత్వ కాలంలో బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని.. ఆ బకాయిలు చెల్లించకపోవడంతో చేనేత పరిశ్రమ కుదేలైందన్నారు. కార్మికులు పనిలేక వీధిన పడాల్సిన పరిస్థితి వచ్చిందని సీఎంకి రాసిన లేఖలో చాడ పేర్కొన్నారు. గత 45 రోజులుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని పవర్‌లూమ్ కార్మికులు ఆందోళనబాట పడుతున్నారని.. భిక్షాటన కార్యక్రమాలు, నిరవధిక నిరాహార దీక్షలకు కార్మికులు పూనుకోవడం జరుగుతుందన్నారు. వారి పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందన్నారు.

పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించకపోవడంతో వలన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మూతపడి రోజు కూలి చేసుకునే కార్మికులకు ఉపాధి కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్ల కార్మికుల ఆందోళన రాష్ట్ర వ్యాపితంగా విస్తరించకుండా వారి సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని కోరారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదనీ, స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదని ఆరోపించారు. స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎంతోమంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ, వాటికి ఇవ్వాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. అందుకే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తారని స్పష్టం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. అందుకే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారనీ, రానున్న రోజుల్లో ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.

# 31 నుంచి జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు

## మార్చి 30 చివరి పనిదినం

### ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతిఓజా ఆదేశాలు జారీ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్ కాలే జీలకు మార్చి 31 నుంచి వేసవి సెలవులు ప్రకటించారు. మార్చి 30 జూనియర్ కాలేజీలకు చివరి పనిదినం అని పేర్కొంటూ ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 31 నుంచి మే 31 వరకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవులుగా ప్రకటించారు. వేసవి సెలవుల్లో ఎటువంటి క్లాసులను నిర్వహించడానికి వీల్లేదని.. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని బోర్డు కార్యదర్శి హెచ్చరించారు.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను ఎవరు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు సంబంధించి ఇంటర్ బోర్డు అడ్మిషన్ షెడ్యూల్‌ను జారీ చేసిన అనంతరమే అడ్మిషన్లను తీసుకోవాలని బోర్డు కార్యదర్శి శృతి ఓజా స్పష్టం చేశారు.

**చివరి పనిదినాన్ని 30కి మార్చాలి**

**జిజెఎల్ఏ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి**

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరంలో చివరి పనిదినం మార్చి 31 నుంచి 30కి మార్చాలని గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్చి 31 ఆదివారం అయినందున.. చివరి పనిదినాన తప్పకుండా హాజరు కావాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారని.. అయితే మార్చి 31 ఆదివారం కాబట్టి.. చివరి పనిదినాన్ని మార్చి 30కి మార్చాలని కోరారు. 2023-24 విద్యాసంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించే అధికారులు చివరి పనిదినం ఆదివారం వస్తుందనే కనీస అవగాహన లేకుండా అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారని.. అదే క్యాలెండర్‌ను గతంలో ఇంటర్‌బోర్డు కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి దానినే ఫైనల్ చేశారని గుర్తు చేశారు. ఇటువంటి విషయాలను అధికారులు ప్రతిపాదనలు పంపించిన సమయంలో ఐఏఎస్ స్థాయి అధికారులు ఒకసారి క్రాస్ చెక్‌చేసుకొని ఫైనల్ చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో కార్ల గోదాం

## మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్ (నార్సింగి), మార్చి 28, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహా నగర శివారు ప్రాంతమైన గండిపేట మండలం ఖానాపూర్‌లో గురువారం సాయంత్రం ఓ కార్ల గోదాంలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. స్థానికులు గుర్తించి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి దట్టమైన పొగలు, భారీ ఎత్తున ఎగిసి పడుతున్న మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ సంఘటనకు షార్ట్ సర్క్యూటే కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని, కొన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయని గోదాం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో



ఖానాపూర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోతున్న కార్ల గోదాంలో మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

6.పాతకార్లు పూర్తిగా మంటల్లో కాలిపోయినట్లు తెలిపారు. ఈ కార్ల గోదాం యజమాని రాంరెడ్డి అని సిబ్బంది వివరించారు.

# తెలంగాణ జెన్‌కోలో పోస్టుల పరీక్ష వాయిదా

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో లో అసిస్టెంట్ ఇంజనీర్లు, కెమిస్ట్ ఉద్యోగాలకు సంబంధించి ఈ నెల 31వ తేదీన జరగాల్సిన పరీక్ష వాయిదా పడింది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ గురువారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈ పోస్టులకు జరగాల్సిన ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటి) (నియామక పరీక్ష)ను వాయిదా వేసినట్లు పేర్కొంది. తదుపరి ఈ పోస్టులకు పరీక్షను ఎప్పుడు నిర్వహించేది అనే విషయాన్ని తెలియచేయడం జరుగుతుందని వెల్లడించింది.

# బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ హౌస్‌అరెస్ట్

**హైదరాబాద్ (గోషామహల్), మార్చి 28, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజక వర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్‌ను మంగళ్ హాట్ పోలీసులు హౌస్ అరెస్ట్‌చేశారు. చెంగిచర్లకు వెళ్లను న్నట్లు ప్రకటించడంతో పోలీసులు ముందు జాగ్రత్తచర్యగా రాజాసింగ్‌ను చెంగిచర్లకు వెళ్లకుండాహౌస్ అరెస్ట్ చేశారు. హోళీపండుగ రోజు చెంగిచెర్ల హిందువులపై దాడి జరిగిందన్నారు. ఈ దాడిలో చాలామంది మహిళలు, యువత గాయపడ్డారు. పోలీసులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దాడికి గురైన వారిపై ఎట్లా కేసు నమోదు చేస్తారన్నారు. చెంగిచెర్లకు వెళ్లి బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకుని హౌస్‌అరెస్ట్ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ఎనిమిదో నిజామైన కెసిఆర్ హాయంలో హిందువులపై దాడి జరిగిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ హాయంలో కూడా హిందువులపై దాడులు జరుగుతు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 581 of 2023**

Between
M/s. HDFC Bank Limited ... Applicant
and
Mr. Gore Amarnath Reddy ... Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Gore Amarnath Reddy,** S/o. G. Panduranga Reddy, Age: 41 Years, Occ: Salaried, H No. 3-362, Flat No. 501, Road NO. 19, Mega Hills, Ayyappa Society, Madhapur, Near Narayana College, Hyderabad - 500081. **Also at: Gore Amarnath Reddy,** C/o. Scottline Technologies Ptivate Limited, Rama Tulasi Residency, Plot No. 477, 1st Floor, 100 Feet Road, Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. **Also at: Gore Amarnath Reddy,** 71-158-8-A, Old Kallur, Near Water Tank, Kallur, Kurnool - 518003. ... Defendant

Please take the summons in the above **O.A. No. 581/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 31,10,921.59/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Daily newspaper and posted the matter to **22-04-2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **22.04.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this Day of **13th day of March, 2024.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**


# ఏప్రిల్ 5న తొలి ద్రవ్యసమీక్ష

## ఎంపిసి షెడ్యూల్‌ను ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ద్వైమాసిక మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) సమావేశాల షెడ్యూల్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. తొలి ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష ఏప్రిల్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకూ జరగనుంది. రెండోది జూన్ 5వ తేదీన మొదలవుతుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 6 ద్వైమాసిక మానటరీ పాలసీ కమిటీ సమావేశాలు జరుగుతాయి. అగస్టు, అక్టోబరు, డిసెంబరు, 2025 ఫిబ్రవరిలో మిగిన 4 సమావేశాలు ఉంటాయి. ప్రతీ సమావేశం 3 రోజులు పాటు జరుగుతుంది. చివరి రోజు మధ్యాహ్నంలోగా నిర్ణయం ఉంటుంది.

కాగా ద్రవ్య విధాన కమిటీలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారు. ఇందులో ముగ్గురు ఎక్స్‌టర్నల్ మెంబర్స్. వీరందరికీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ నాయకత్వం వహిస్తారు.

ప్రస్తుతం ఉన్న గవర్నర్ శక్తికాంతదాస్ ఈ సమావేశాలను లీడ్ చేస్తారు. ఇక మెజార్టీ సభ్యుల తీర్మానం ఆధారంగా పాలసీ నిర్ణయాలను గవర్నర్ ప్రకటిస్తారు. కాగా తొలి సమీక్షలో రెండు రోజులు ద్రవ్యోల్బణం, దేశ, విదేశీ ఆర్థిక అంశాలపై నిపుణులంతా చర్చిస్తారు. తదనంతరమే కీలక వడ్డీ రేటైన రెపో, రివర్స్ రెపోలను తగ్గించమో, లేక పెంచడమో చేస్తారు. ఇక బ్యాంకింగ్, కరెన్సీ మార్కెట్లకు సంబంధించి పలు నిర్ణయాలను తీసుకుంటారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 579 of 2023**

Between
M/s. HDFC Bank Limited ... Applicant
and
Mr. V Lokesh ... Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. V Lokesh,** S/o. V. Sivaramulu, Age: 32 Years, Occ: Self Employed, H. No. 3-978, Road No. 49, Ayappa Society, Madhapur, Near CGR International School, Hyderabad - 500081. **Also at: V Lokesh,** C/o. Scottline Technologies Private Limited, Rama Tulasi Residency, Plot No. 477, 1st Floor, 100 Feet Road, Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. **Also at: V Lokesh,** 2-58, Besta Geri Chippagiri, Kurnool - 518392. ... Defendant

Please take the summons in the above **O.A. No. 579/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 28,10,648.06/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Daily newspaper and posted the matter to **22-04-2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **22.04.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this Day of **13th day of March, 2024.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**


# మరింత మందికి విద్యార్థులకు విదేశీ విద్యానిధి

## ప్రభుత్వానికి సంక్షేమ శాఖల ప్రతిపాదనలు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల పరిధిలో అమలవుతున్న విదేశీ విద్యానిధి పథకం లబ్దిదారుల సంఖ్యను పెంచేందుకు కసరత్తు జరుగుతోంది. ఏటా దరఖాస్తుదారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిభ కల విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు మరింత మందికి ఆర్థిక సహాయం అందించే ఉద్దేశ్యంతో ఆయా సంక్షేమ శాఖలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాయి. ఈ మేరకు బిసిల్లో 3,000 మంది, ఎస్సీల్లో 500 మంది, ఎస్టీల్లో 200 మందికి అవకాశం ఇవ్వాలని ప్రతిపాదనల్లో అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక్కక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున విదేశీ విద్యకై ప్రభుత్వం అందిస్తోంది. దీన్ని తాజాగా మరింత మంది సంక్షేమ విద్యార్థులకు అందిచేందుకు అవకాశం కలుగనుంది.

# వైభవంగా తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం




ప్రతిభా పురస్కారగ్రహీతలతో బి.నర్సింగరావు, టి.కిషన్‌రావు, బి.రమేష్, ఆర్.రామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 28, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధ రంగాలలో విశేషమైన కృషిచేసిన ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 12మంది ప్రముఖులను 2022 సంవత్సరానికిగాను ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాలతో సత్కరించింది. ఈ మేరకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం సాయంత్రం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ దర్శకుడు, నటుడు బి.నర్సింగరావు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తిలతో కలిసి వివిధ ప్రక్రియల్లో ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారు.. వైద్యం వెంకటేశ్వరాచార్యులు-కవిత్వం; డా. టి.రాజారెడ్డి- పరిశోధన; అన్నవరం శ్రీనివాస్-చిత్రలేఖనం; టి.గంగాధర్-శిల్పం; డా. పసుమర్తి రామలింగశాస్త్రి-నృత్యం; డా. పప్పు వేణుగోపాలరావు- సంగీతం; ఆర్.దిలీప్‌రెడ్డి-పత్రికారంగం; బిహెచ్.కళ్యాణి-నాటకం; కొంకుల్ల ఎల్లయ్య-జానపద కళారంగం; డా. గంగ్రడ లక్ష్మణరావు-అవధానం; ఆచార్య కొలకలూరి మధుజ్యోతి-ఉత్తమ రచయిత్ర; దేవులపల్లి కృష్ణమూర్తి-నవల/కథ లను ఘనంగా శాలువాతో సత్కరించి ప్రతిభా పురస్కారం, పురస్కారం కింద ఒక్కొక్కరికి 20,116 రూపాయల నగదు అందజేసి శుభాభినం దనలు తెలిపారు.

ఈ సందర్భంగా భట్టురమేష్ స్వాగతోపన్యాసంలో ప్రతిభా పురస్కారాల నేపథ్యాన్ని వివరించగా, అధ్యక్షోపన్యాసంలో తంగెడ కిషన్‌రావు ప్రతిభా పురస్కార గ్రహీతల వివరాలను తెలుపుతూ పేరుపేరునా సభకు పరిచయం చేయగా రింగు రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.


సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితమే మనిషి నాశనమే.

-గోల్డ్‌స్మిత్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?


జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి డెబ్భైఐదేళ్లు దాటి పోయినా నేటికీ అందరికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లు చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతోఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరూ అనేతేడా లేకుండా బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు చికిత్సలు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో రకరకాల వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్న, మొన్నటి వరకు ప్రపంచాన్నే చిగురుటాకులా గడగడలాడించిన కరోనా రక్కసి బారినపడినవారు ఆ వ్యాధినుంచి కోలుకోవడానికి వాడిన మందులప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. మంచానికే పరిమితమైన వారెందరో ఉన్నారు. ఇవిగాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. డెంగ్యూ యేటా వేలాది మందిని బలి తీసుకుంటున్నది. రోగనిర్ధారణలో జరుగుతున్న జాప్యంతో అది పెరిగి ప్రాణాంతకంగా తయారవుతున్నది. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయట పడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో తదితర అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు కొత్తగా ఈ విషయాలు చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధకశక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో, నెలలోనో పెరిగేదీ కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి. ఏమేరకు అందిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధా నంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది. అటు కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటికాలుష్యం, అంతకంతకు పెరిగిపోతున్నది. దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పడం, పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితులు ఏర్పడ్డాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఇదిప్రతియేడు చలికాలంలో జరుగుతూనే ఉంది. ఒక్క ఢిల్లీయే కాదు. భారతావనిలో వందకుపైగా నగరాలు వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. ఇంకొకపక్క పొగాకు ఉత్పత్తులుచేస్తున్న కాలుష్యం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా నూటముప్పైకోట్ల మంది ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు సరదాగా తాగడం ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా బీడీలకు అలవాటుపడడం ఆందోళన కలిగించే అంశం. దేశంలో రోజూ సరాసరి ఐదువేల మందికిపైగా కొత్తగా ధూమపానానికి అలవాటుపడుతున్నారు. బీడీ, చుట్టా, సిగరెట్, హుక్కా, రూపురేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్యకారణాల్లో ధూమపానం రెండోస్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధులు వ్యాపింపచేసే శక్తి దానికి ఉంది. ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇలాంటివి ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగాల విస్తరణకు మూలం అవుతున్నాయి. పాలకులు ఈ కోణంలో ఆలోచించకుండా వీటిని నియంత్రించే ప్రయత్నాలు త్రికరణశుద్ధిగా అమలు చేయకుండా ప్రజారోగ్యాన్ని కాపాడడం సాధ్యంకాదనే విషయాన్ని గుర్తించాలి.

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.



గురునానక్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టేకాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## ప్రజల సమస్యలే ముఖ్యం

ఏపార్టీ వచ్చినా ప్రజలఅభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. పార్టీలు వ్యక్తిగతం వేరు, ప్రజల సంక్షేమం వేరు. చదివే శక్తిఉన్నా డబ్బు లేక కొందరుచదవలేరు. వ్యాధి ముదురుతున్నా, డబ్బులు లేకచికిత్స లేక మరణిస్తున్నవారెందరో. అలాగే నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలను కులాల వారీగా విభజించి, పాలించడం అన్యాయం. ప్రజలకు ఉన్నవాడు,లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయ నిరాకరణ, లేనివాడికి సహాయం ఇలా చేస్తే భారతావని ఇప్పటికే అభివృద్ధి చెందేది. పాలకులు పాత విధానాలు వీడి కొత్త విధానాలతో పాలన చేయాలి.

-ఎన్.మధుపాళి, విశాఖజిల్లా

## ఓటు మార్పుకు కొలమానం

దేశవ్యాప్తంగాఎన్నికలు జరుగుతున్నప్రాంతాల్లోఓటు హక్కు కలిగి ఉన్న వాళ్లలో ఎక్కడో తప్ప 70శాతానికి మించి ఓట్లు పోలవడం లేదు. చాలా చోట్ల 50 నుండి 60శాతానికి ఆగిపోతోంది. ఇది ప్రజాస్వామ్యదేశంలో ఓడి గెలుస్తున్నవాళ్లకు గెలిచి ఓడుతున్నవాళ్లకు తేడా లేకుండాపోవడమే. ఇక ఓటు వేసిన70శాతం మందిలోనే రాజకీయ నాయకులే మాట్లాడుకుంటున్నట్లుగా దొంగఓట్ల పోలింగ్ కూడా జరిగితే మరి అసలు ఓట్ల శాతం ఎంత? 60 శాతానికి మించి ఓటింగ్ లేకపోతే ఎన్నుకున్న నాయకుడు అధికారంలోకి రావాలని ఎంతమంది కోరుకున్నట్లు? అతి కొద్ది మెజార్టీతో ఓడిపోతున్న నాయకునిపై విశ్వాసం లేనట్లేనా?

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## ఆన్‌లైన్ గేమ్స్‌తో జాగ్రత్త

ఈమధ్యకాలంలో మీడియాలో వచ్చిన ఓ వార్త తీవ్ర ఆందోళన కలిగించేలాఉంది. అదేమిటంటే ఒక వ్యక్తి కింగ్ 567అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడి తమ తల్లి దండ్రులు తన ఖాతాలోకి బదలీ చేసిన 95 లక్షల రూపాయల నుపోగొట్టుకున్న తీరునుచూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలాచెడు,వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించుకోవచ్చు. ఈ సంఘటనకు కేవలం ఆ ఒక్కడినే బాధ్యున్ని చేయలేం. దీనికితమ పిల్లల అలవాటును పసిగట్టలేక బాధ్యతరాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లి దండ్రుల తప్పిదం .

-ఎన్.నాగరాజు, కరీంనగర్‌జిల్లా

## ఉచిత విద్య,వైద్యమే మేలు

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు. అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితంఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలుఇవ్వాలి. అలాగే మిగతావాళ్లకి స్వయంఉపాధి కల్పించాలి. వారికి ఐదులక్షల వరకూ వడ్డీలేని రుణంఇవ్వాలి. సబ్సిడీ 50శాతం ఇవ్వాలి. అలాగే వ్యవసాయదారులకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచితవిద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి. ఆదాయం ఉన్నవాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, యాదాద్రిజిల్లా

## ప్రశ్నించేహక్కు ఉండాలి

ఓటుహక్కు వినియోగించుకుని కోరుకున్నప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలుతీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏవర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసంపోరాడడం, ఉద్య మాలు చేయడం సహజమే. సహేతుకమే. అలాచేయకపోయి ఉంటే నేటికివిదేశీ పాలనలోవారి దాస్యశృంఖలాలలోనే మగ్గుతుండేవాళ్లం. స్వాతంత్య్ర సమరయోధులెందరో అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధించబట్టే నేడుస్వాతంత్ర వాయువులు పీల్చగలుగుతు న్నారు. ప్రశ్నలకుసమా ధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది.

-బి. సుబ్బిరాయుడు, నల్గొండజిల్లా

## ప్రజల్లో మార్పు రావాలి

కాలం వేగంగా విస్తరిస్తోంది. కాలంతోపాటు సమాజమూ మారుతోంది. అలాగే అన్ని రంగాల్లో మార్పులు, చేర్పులు వస్తాయి. ఇంగ్లీషు మీడియం చదువులు, కులాంతర, మతాంతర వివాహాలు,దేశీయ,విదేశీ వివాహాలు, ఇతర దేశాలకు వలసవెళ్లడం,మనుషులు మిగతావారి గురించిపట్టించుకోకపోవడం ఇలాంటివి సహజం. అయితే జీవితం యాంత్రికం అవ్వకుండా చూసుకోవాలి. ప్రజల్లో మార్పు రావాలి. అందరు కలిసి చేసుకునే పండుగల్లో పాల్గొనడం ద్వారా ప్రజల్లో ప్రేమాభిమానాలు పెరుగుతాయి. కుటుంబాల్లో మార్పు వచ్చినప్పుడు పిల్లల్లో విలువలపట్ల ప్రాధాన్యత పెరుగుతుంది.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉచిత పథకాలు సంక్షేమం కోసమేనా?

**నేడు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు చెల్లించడానికి సరిపోవడం లేదు. కేంద్రం నుంచి ఆదాయం, కొత్త అప్పుల ద్వారా ఉచితాల సంతర్పణ చేసుకుంటూ పోతూ భావితరాల వారి ప్రయోజనాలను తాకట్టు పెట్టే అధికారం మనకు ఎక్కడిది? ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు రాజ్యాంగ చట్టబద్ధ సంస్థలు ఒక్కటే కాదు ప్రజలలో కూడా చైతన్యం రావాలి. ఆనాడే సంస్కరణలు విజయవంతం అవుతాయి.పని చేయని వాడికీ, పనిచేసేవాడికీ కూడా ప్రభుత్వమే అన్నీ సమకూరిస్తే చివరికి పనిచేసేవాడు కూడా పని చేయడం మానేస్తాడు. వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుంది.**



రుద్రరాజు

ఉచిత పథకాలు రాజ్యాంగ బద్ధమా? అనే అంశం మరలా తెరపైకి వచ్చింది. గతంలో దీనిపై అనేక చర్చలు జరిగాయి. అత్యున్నతన్యాయస్థానం వరకూ వెళ్లింది. ఎన్నికల సంఘం దీనిని పరిశీలన చేయాలనే సూచనలు వచ్చాయి. సాక్షాత్తుప్రధాన మంత్రి మోడీ అధికారమే పరమావధిగా సంక్షేమాన్ని ఏమాత్రం పెంచని ఉచితాలు ఆర్థికాభివృద్ధికి ఆటంకం అంటూ ప్రకటన కూడా చేశారు. తాజాగా మరలా సుప్రీం కోర్టు కూడా ఈ పిల్ స్వీకరించి దీనిని అత్యంత ప్రాముఖ్యత గల అంశంగా ప్రకటించడం జరిగింది. దేశంలో ఆర్థిక సమతుల్యత చాలా ముఖ్యం. అందరి దగ్గరా సమానంగా డబ్బు ఉండకపోవచ్చు. కనీస అవసరాలైనా అందరికీ తీరేలా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రం. ఈ ఉద్దేశంతోనే కొన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలౌతున్నాయి. అయితే కాలం గడుస్తున్నకొద్దీ సంక్షేమం అనేది శృతి మించి ఉచితాలు తెరపైకి వచ్చాయనే అభిప్రాయాలున్నాయి. అన్నం పెడితే ఒక పూట ఆకలితీరుతుంది. కానీ అన్నం సంపాదించుకునే మార్గం చూపితే జీవితాంతం ఆకలి తీరుతుంది. జీవితాంతం ఆకలి తీర్చే మార్గం చూపడమే నిజమైన అభివృద్ధి. కానీ ప్రభుత్వాలు మాత్రం దేశం మొత్తం మీద అన్నిప్రభుత్వాలు పోటాపోటీగా ఈ రకమైన ఉచిత పథకాల ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాయి. అధికారాన్ని దక్కించుకోవడమే పరమావధిగా ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఉచిత హామీలను ఇచ్చే రాజకీయ పార్టీలు పనిచేస్తున్నాయి. దీనికి ఏ రాజకీయ పక్షం కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే వీరు అందరూ కూడా ఒక తానులో ముక్కలే. పదవులే పరమావిధిగా అధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజలకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నారు. అంతేకాదు. ఉచిత వరాల ప్రక్రియ అనేది ఒక వేలం పాటలా తయారైంది. ఒక రాజకీయ పక్షం ఒక ఉచితం ప్రకటిస్తే దానిని మించి మరో రాజకీయ పక్షం పోటీగా ప్రకటన చేస్తుంది. శ్రేయో రాజ్యస్థాపనే లక్ష్యంగా గల ప్రభుత్వాలు సంక్షేమం కోసం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేయడంలో తప్పులేదు. అది ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత కూడా. దేశంలో దారిద్య్రంతో ఇబ్బంది పడుతున్న ఆకలి కోరల్లో చిక్కుకున్న ప్రజానీకాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే ఈ బాధ్యత నిర్వహించే సందర్భంలో సంక్షేమం,అభివృద్ధి ఈ రెండూ కూడా జోడెద్దుల బండిలాగా కలిసి ప్రయాణం చేసేరీతిలో ప్రభుత్వాలు నడుచుకోవాలి. దీనిలో ఏఒక్కటి విస్మరించినా ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడం ఖాయం. అయినా ప్రస్తుత ప్రభుత్వాలు ఈ లక్ష్యాలను పక్కన పెట్టి అధికారమే పరమావధిగా ఓటు బ్యాంక్ రాజకీయాలలో జనాకర్షక ఉచిత పథకాలను ప్రకటిస్తూ ముందుకు పోతున్నాయి. దీనివలన ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతుంది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూఉంది. ప్రజలు గతంలో సమిష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసేవారు. అది కాలక్రమేణ వ్యక్తిగత ప్రయోజనాలవైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తిపరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు. శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికి పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడు దిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీనవర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాముల్ని చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే



సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు. అర్హతలలో నిమిత్తం లేకుండా అమలు చేసేపథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమిష్టి ప్రయోజనాలకోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైనవిగానే భావించాలి. ఎందుకంటే ఉచితవైద్యం,ఉచిత విద్యా ఇలాంటివి ఉత్పాదకతనుమెరుగుపరుస్తాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులు అందించడం, మధ్యాహ్నం భోజన పథకం,అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు మహిళలకు పోషకాహారాన్ని అందించడం. ఏ ఆధారం లేని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రైతుబంధు, రైతుభరోసా వంటి పథకాలు వలన ఎన్నో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇటువంటి వాటిని లక్ష్యం నెరవేరే వరకూ ఎప్పటికీ కొనసాగించాలి. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఆంధ్రప్రదేశ్‌లో నాడు నేడు పథకం ఉంది. అది సామాజిక ప్రయోజనం మెరుగుపరిచే విధంగా ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించారు. ఇటువంటి వ్యయాన్ని సమర్థించాలి. అదే మీరు ఒక కులానికి చెందినవారు మీ వయసు ఇంత దాటితే నగదు బదిలీ చేస్తాం అనే పథకాలు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప సామాజిక సంక్షేమాన్ని పెంచవు. అయితే దీనికి భిన్నంగా మా ప్రభుత్వం, అధికారంలోనికి వస్తే కలర్ టీవీ ఇస్తాం, మిక్సీ ఇస్తాం, మొబైల్ ఫోన్ ఇస్తాం, గ్రైండర్ ఇస్తాం స్కూటీ ఇస్తాం, బంగారం ఇస్తాం అంటూ కొన్నిప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. వినోదం, విలాసాలను ఉచితంగా ఇవ్వడం సంక్షేమం అవుతుందా? మతపరమైన యాత్రలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం, వివాహాలకు బహుమతి అందించడం వంటి వాటిని సంక్షేమ కార్యక్రమాలు అనవచ్చా? దీనికి పోటీగా రాజకీయ పక్షాలు ఈతరహా మరిన్ని తాయిలాలు ప్రకటించుకుంటూపోతే నిధులు ఎక్కడ నుంచి వస్తాయి అనే ఆలోచనే ప్రభుత్వాలకు స్ఫూరించడం లేదు. దీనితోపాటు ఎవరికోసం సంక్షేమ కార్యక్రమాలు రూపకల్పన చేసి నిధులు ఖర్చుచేస్తే ఆ వర్గప్రయోజనాలు మెరుగవ్వాలి. దీనితో పాటు సంక్షేమం పొందేవారిలో దాదాపు 30 శాతం శ్రీమంతులు ఉన్నారు. ఇది కూడా ప్రభుత్వాలకు తెలియంది కాదు. పేదప్రజలకు చెందాల్సిన సంక్షేమ నిధులు శ్రీమంతులకు కట్టబెట్టి సమాజంలో మరింత ఆదాయ అసమానతల పెంపుకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి. ఏది సంక్షేమ కార్యక్రమం ఏదికాదు అనే తేడా కూడా గుర్తించలేనంత స్థితిలో నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పేదలకు అందించే ఉచిత పథకాలను విమర్శించేవారు పేదలకు అందించే ప్రయోజనాల గురించి మాట్లాడటం లేదు. ఒకవ్యవస్థ ద్వారా పేదలకు ఇచ్చే కొద్దిపాటి మొత్తాలను ఉచితాలుఅంటున్నారు. కానీ తక్కువ పన్నురేట్లు మినహాయిపు పేరుతో నిత్యం ధనవంతులు పొందుతున్న ఉచితాలను మాత్రం ప్రోత్సాహకాలు అంటున్నారు. ఇదెక్కడి న్యాయం అంటూ సామాజికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ఎప్పటికి కొసాగించాలి. అయితే ప్రజాకర్షణ కోసం సర్కారు ఖజానాని దివాలా తీయించే ఉచిత తాయిలాల ప్రకటన ఏమాత్రం సమర్థనీయం కాదు. అధికారమే పరమావధి ఓటు బ్యాంకు రాజకీయాలలో ఉచిత పథకాలు నగదు బదిలీ వంటివి చేస్తూ ఇది కూడా సంక్షేమమే అంటూ ఆర్థిక క్రమశిక్షణ గతి తప్పించటాన్ని ఎవరూ క్షమించకూడదు. సంక్షేమ పథకాల ముసుగులో రాయితీలు, ఉచితాలు, ఇతర తాయిలాలతో ప్రలోభపెట్టి రాజకీయ పబ్బంగడుపుకునే రాజకీయ పక్షాలకు ఓటర్లు చెక్‌పెట్టాల్సిన అవసరం ఉంది. చాలా సందర్భాలలో ప్రభుత్వాలు ప్రకటించిన ఉచిత పథకాలు పొందే లబ్ధిదారులు సైతం ముక్కున వేలేసుకుని ఆశ్చర్యపోతున్నారు. ఈ డబ్బుఎక్కడ నుంచి తీసుకువస్తారని ప్రభుత్వాలకు ఆ మాత్రం స్పృహ లేదు. ఏది ఏమైతేనే అధికారం కావాలి. నిధులు కొరత అయితే కొత్త పన్నులు వేస్తారు. అదీ సాధ్యం కాకపోతే రుణాలు చేస్తారు. ఏది ఏమైనా చిట్టచివరకు ప్రజల తాట వలిచి పరోక్ష పన్నులు రూపంలో వసూలు చేస్తారు. అనే సత్యాన్ని సాధారణ పౌరుడు గుర్తించలేకపోతున్నాడు. దురదృష్టం ఏమిటంటే నేడు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు చెల్లించడానికి సరిపోవడం లేదు. కేంద్రం నుంచి ఆదాయం, కొత్త అప్పుల ద్వారా ఉచితాల సంతర్పణ చేసుకుంటూ పోతూ భావితరాల వారి ప్రయోజనాలను తాకట్టు పెట్టే అధికారం మనకు ఎక్కడిది? ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు రాజ్యాంగ చట్టబద్ధ సంస్థలు ఒక్కటే కాదు ప్రజలలో కూడా చైతన్యం రావాలి. ఆనాడే సంస్కరణలు విజయవంతం అవుతాయి. పని చేయని వాడికీ, పనిచేసేవాడికీ కూడా ప్రభుత్వమే అన్నీ సమకూరిస్తే చివరికి పనిచేసేవాడు కూడా పని చేయడం మానేస్తాడు. వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుంది. ●

# ప్రపంచానికి మరో హెచ్చరిక మాస్కో ఉగ్రదాడి

జి.కృష్ణమూర్తి

కొద్ది రోజులుగా అడపాదడపా దాడులకు తెగబడ్డ ఉగ్రవాదులు తాజాగా రష్యా రాజధాని మాస్కో దాడితో తాము మునుపటిలా బలంగానే ఉన్నామని నిరూపించుకున్నారు. ఈ దాడి ప్రపంచ దేశాలకు మరో హెచ్చరికగా మారింది. సిరియా, పాకిస్థాన్ వంటి దేశాల్లో విచ్చలవిడిగా పురుడుపోసుకుని లోకంపై పడ్డ ముష్కరులు, అనేక దేశాల ముందస్తు చర్యలు, దాడుల ఫలితంగా ఒకింత మిన్నకుండిపోయారని చెప్పొచ్చు. తాజా కాల్పులతో మళ్లీ పుంజుకున్నట్లు లెక్కవేసుకోవాలి. మాస్కోలోని క్రాకస్ సిటీ కన్సర్ట్‌హాల్‌లో మొన్న జరిగిన ప్రముఖ రష్యన్ రాక్‌బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత విభావరి కార్యక్రమంలో చాలా మంది సంగీత ప్రియులు భారీగానే వచ్చారు. ముందస్తు ప్రణాళికతో ఏకంగా ఆ హాల్లోకి ప్రవేశించిన ముష్కరులు విచ్చలవిడిగా కాల్పులకు పాల్పడ్డారు. దొరికిన వారిని దొరికినట్టుగా కాల్చి పారేశారు. బాంబులు విసిరి మరింత బీభత్సం సృష్టించారు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. హాల్ అంతా రక్తసిక్తమైంది. ఇప్పటివరకు 133 మంది అసువులు బాశారు. ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎంతో మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనకుతామే కారకులమని ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్‌సిరియా ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. మాస్కోలో ఉగ్రదాడిపై అమెరికా స్పందిస్తూ ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లు తెలిపింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలను




లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించినట్టు పేర్కొంది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులకు అందించినట్లు తెలిపారు. అమెరికా, రష్యా ఇరు దేశాల నడుమ ఉన్న స్పర్థలు కారణంగా ఆ హెచ్చరికలను రష్యా పెడచెవిన పెట్టిందని, రష్యా దృష్టంతా ఉక్రెయిన్‌పై ఉండడమూ ఒక కారణంగా నిపుణులు వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఉగ్రదాడిలో ఉక్రెయిన్ల పాత్ర ఉందని, ఇప్పటికే 11 మందిని అరెస్ట్ చేశామని పేర్కొంది. వీరిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నారని తెలిపింది. కాగా ఐసిస్ 199లో జమాత్ అల్ -తాహిద్ వల్-జిహాద్ పేరుతో ఆవిర్భవించింది. 2003లో అమెరికా నేతృత్వంలోని పాశ్చాత్య దేశాల సేనలు ఇరాక్‌పై దురాక్రమణకు పాల్పడడంతో మరో తీవ్రవాద సంస్థ అల్ ఖైదాతో చేతులు కలిపింది. అప్పటినుంచి ఇరాక్ అంతటా తమ కార్యకలాపాలను విస్తరించి బీభత్సం సృష్టించింది. తమ కార్యకలాపాలను ఇతర దేశాలకు విస్తరింపచేసి, ప్రపంచాన్ని వణికించింది. భారతదేశంలో పఠాన్‌కోట, ఉరితోపాటు పారిస్, ఇస్తాంబుల్, ఢాకా, బాగ్దాద్, సౌదీ అరేబియా ఇలా అనేక దేశాలపై ఉగ్రపంజా విసిరింది. భారత దేశంలో 2014 డిసెంబరు 16 ఈ సంస్థను నిషేధించారు. వివిధ దేశాలకు చెందిన సైన్యాల దాడుల వల్ల 2017 జులై నాటికి ఐఎస్ ఇరాన్‌లోని అతిపెద్ద నగరమైన మోసుల్‌పై పట్టును కోల్పోయింది. ఈ ఓటమి తర్వాత సంస్థ మిగిలిన దేశాల్లో కూడా క్రమేపీ ఉనికిని కోల్పోయింది. 2017 నవంబర్ నాటికి దాదాపుగా కనుమరుగైందనే చెప్పాలి. తాజా సంఘటనతో మళ్లీ కోరలు సాచింది. ●

# 'ఇసి' స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించగలదా?

డాక్టర్. కోలాహలం రామ్ కిషోర్

ఎన్నికల తేదీ ప్రకటించేకంటే ముందే ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయిల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీ కాలం పూర్తి అయినందున పోస్ట్ వేకెంటుగా ఉంది. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆయన ఒక్కరే రాబోయే లోకసభ ఎన్నికలను నిర్వహిస్తారా అన్న మీమాంస తలెత్తిన సమయంలో ప్రధాన మంత్రి ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. సుఖ్బీర్ సింగ్ సంధు, (ఉత్తర ప్రదేశ్),జ్ఞానేశ్వర్ కుమార్ (కేరళ) ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరిస్తారు. కేవలం ప్రధాన మంత్రి మోడీ మాట మాత్రమే చెల్లుబాటు అయ్యేరీతిలో ఈ నియామకాలు జరిగిపోయాయి. ఇంతకు ముందు ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీలో ప్రధానమంత్రితో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ కమిటీలో స్థానం ఉండటం కేంద్రానికి ఇష్టం లేదు. అందుకే, గత మార్చిలో సుప్రీంకోర్టు నిర్దేశించిన సుప్రీంకోర్టు మాట చెల్లకుండా చేయడానికి కేంద్రప్రభుత్వం హడావుడిగా ఎన్నికల కమిషనర్ల నియామక విధివిధానాల చట్టాన్ని మార్చివేసింది. అంతేకాకుండా ఆ కమిటీలో సుప్రీం కోర్టుప్రధాన న్యాయమూర్తికి స్థానం లేకుండా చేసింది. కొత్త కమిటీలో ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యుడు ఒక ప్రతిపక్ష నాయకుడు మాత్రమే సభ్యులుగా ఉంటారు. అయితేసుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా స్థానం లేకుండా చట్టం తీసుకురావడానికి సవాల్ చేస్తూ ప్రజాస్వామ్యం సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ కూడా సుప్రీం కోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరగవలసిన సమయంలో అర్జెంట్‌గా కేంద్రం ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని హడావుడిగా పూర్తి చేసింది. ఈ కమిటీలో సభ్యుడైన లోక్‌సభ కాంగ్రెస్ పక్ష నాయకుడు అధీర్ రంజన్ కొత్త చట్టం తీసుకురావడం వ్యతిరేకించారు. అంతేకాకుండా ఈ నియామక పద్ధతిమీద కూడా అభ్యంతరాలు లేవనెత్తుతూ ఒకఅసమ్మతి పత్రాన్ని సమర్పించారు. అయితే ఈ అసమ్మతి పత్రాన్ని ఖాతరు చేసేవారెవరు? అసమతి తెలియజేశాను. అన్న ఆత్మసంతృప్తి మాత్రమే ఆ ప్రతిపక్ష నాయకుడికి దక్కింది. ఈ ముగ్గురు సభ్యులలో ఇద్దరు ప్రభుత్వానికి చెందినవారే కనుక ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ఇక అసమ్మతికి, భిన్నాప్రాభిప్రాయానికి తావుండే అవకాశం లేదు.



కనుక మోడీ మాటే అంతటా అన్నివేళలా చెల్లుబాటు అవుతుంది. ఈ ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ సమావేశం అయింది. దీనికి అనుసరించిన తీరు అందులో ప్రస్తావనకు వచ్చిన పేర్లు కూడా అంతా ఒక పథకం ప్రకారమే గుట్టుగా జరిగిపోయినట్లు స్పష్టంగా కనపడుతుంది. అధీర్ రంజన్ చౌదరి ఢిల్లీకి చేరుకున్నారు. ఆయనకు మధ్యాహ్న సమావేశం ఉంటుందని సమాచారం అందించారు. ఆయన 212 మంది పేర్లతో కూడిన ఒక జాబితాను పంపించారు. అంత తక్కువ సమయంలో పొడవైన జాబితా పరిశీలించిన ఒక అభిప్రాయం చెప్పడం కష్టం, లేదా అభ్యంతరాలుచెప్పే అవకాశం ఉండదు కనుక, ఈ జాబితాను షార్ట్ లిస్ట్ చేసిన జాబితా పంపాలని కోరితే సరిగ్గా సమావేశం జరగటానికి కొద్దిగా ముందు ఆరుగురుపేర్లతో ఒక లిస్ట్ పంపించారు. ఈ కమిటీ సభ్యుడైన ప్రతిపక్ష నాయకుడి మాటలకు ఎట్టి పరిస్థితిలో విలువ ఇవ్వకూడదన్న ఉద్దేశంలోనే ప్రభుత్వం ఇలా లాంఛనచర్యతో ఉదాసీనంగా వ్యవహరించింది. ప్రభుత్వం అనుకున్నట్టే నియామకాలు కూడా జరిగిపోయాయి. రాజ్యాంగ ప్రకారం ఎన్నికల కమిషన్ సర్వ స్వతంత్రప్రతిపత్తి కలిగిన సంస్థ, ఎన్నికల కమిషనర్ ప్రధాని అధికారిని మరో ఇద్దరు కమీషనర్లను ప్రభుత్వం సలహామేరకు రాష్ట్రపతి నియమిస్తారు. నియమాకాలు ప్రభుత్వం ద్వారానే జరుగుతాయి. అందులో ఎవరికీ, ఏలాంటి అభ్యంతరాలు లేవు. కానీ, ఎవరిని నియమిస్తున్నారు. ఈ నియామక ప్రక్రియ సజావుగా చట్టానికి లోబడే ఉందా? లేదా అనేది సమస్య అయితే ఎటుతిరిగి చివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటే చెల్లుబాటు అవుతుంది. ఎన్నికల సంఘంలో సభ్యులుగా ఎవరైతేనేమి అన్న అహంకార ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అలాగే తన మాటలకు తిరుగుండదని కాబోలు సిబిఐ విజిలెన్స్ కమిషన్ కన్నా ఎక్కువ స్వతంత్ర పత్తితో మెలగవలసిన వ్యవస్థ ఎన్నికల కమిషన్. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏలాగు మోడీ గుప్పెటలోనే ఉన్నాయి. అనే విషయం ప్రతిరోజూ సర్వత్రా వినపడేవిషయమే. భారతరాజ్యాంగం ఎన్నికల కమిషర్‌కు ఒక విశేషమైన ప్రత్యేక ప్రతిపత్తి స్థానాన్ని కల్పించి, ఆ కమిషన్ వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వీలుండదు. ఇలాంటి వెసులుబాటు ఉంటేనే, కానీ మన ప్రజాస్వామ్యానికి గుండెకాయవంటి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగదు. కానీ ఎన్నికల ప్రక్రియ అంతా తన ఇష్టానుసారమే జరగాలన్నది మోడీ పంతమైనప్పుడు రాజ్యాంగాన్ని మాత్రం ఆయన ఎలా ఖాతర్ చేస్తారు? 2019 ఎన్నికల్లో మోడీ,అమిత్‌షా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారన్న ఫిర్యాదువస్తే అప్పటి ఎన్నికల కమిషనర్ అధిపతి 'లవాస' ఏదో చర్య తీసుకోవాలన్న ఆలోచన చేస్తే ఆయన కుటుంబంపై సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించారు. ఆయన ఒత్తిడులను తట్టుకోలేక విధిలేని పరిస్థితుల్లో తన పదవులకీ రాజీనామా చేసి పోయేదాకా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడిలు తెచ్చింది. ●

# బరేలీ, అమేథీ అభ్యర్థులపైనే ఆసక్తి



## యుపిలో కాంగ్రెస్ కసరత్తులు

**లక్నో, మార్చి 28:** లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఏడు దశల్లో ఎన్నికలు జరుగనుండగా.. తొలిదశ నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. రెండో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. కాంగ్రెస్ కంచుకోటగా భావిస్తున్న రాయ్‌బరేలి, అమేథీ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు.లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడులైంది. ఏడు దశల్లో ఎన్నికలు జరుగనుండగా..తొలిదశ నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. రెండో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. కాంగ్రెస్ కంచుకోటగా భావిస్తున్న రాయ్‌బరేలి, అమేథీ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఇంకా కాంగ్రెస్ ప్రకటించలేదు. యూపీ నుంచి నలుగురు అభ్యర్థులను ప్రకటించినా.. ఈ జాబితాలోనూ రాయ్‌బరేలీ, ఆమేథీ నుంచి అభ్యర్థులను ప్రకటించకపోవడంతో కార్యాకర్తలు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నేతలు వేచి చూసి ధోరణిని కొనసాగిస్తున్నారు. ఆమేథీ, రాయ్‌బరేలీ ప్రాంతాలకు చెందిన నేతలు ప్రియాంక గాంధీతోపాటు ఇతర సీనియర్ నేతలతో సమావేశమై గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి అభ్యర్థిత్వంపై చర్చించారు. అదే సమయంలో భారత్ కూటమి అభ్యర్థిగా వరుణ్ గాంధీని అమేథీ నుంచి పోటీ చేయించనున్నట్లు ఊహాగానాలున్నాయి ఫిలిభిత్ నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వరుణ్ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలకు సంబంధించి 8వ జాబితాకు ముందు కాంగ్రెస్ అగ్రనాయకత్వం చాలా మేధోమథనం చేసింది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమా వేశంలో ఉత్తరప్రదేశ్, గోవా,బీహార్, జార్ఖండ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల పేర్లపై కూలంకషంగా చర్చించారు. సమావేశంలో 40 మంది పేర్లు చర్చకు వచ్చాయి. ఈభేటీలో కూడా అమేథీ, రాయబరేలీ స్థానాలపై చర్చ జరగలేదని చెబుతున్నాయి. పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ తదుపరి, సమావేశం 31న జరగనుంది. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ తన స్టార్ కంపెయినర్ల పేర్లను ప్రకటించింది. ఇందులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, మధ్యప్రదేశ్ స్టార్ క్యాంపెనియర్ల జాబితాలోన మాజీ ముఖ్యమంత్రులు. కమల్‌నాథ్, దిగ్విజయ్‌సింగ్ పేర్లు ఉన్నాయి. బిజెపి నుంచి స్మృతి ఇరానీ పేరు ఖరారు చేసింది. కీన రాయబరేలీ నుంచి కార్డులను తెరవలేదు.

కుమార్ విశ్వాస్‌తో సహా మరి కొందరు నేతలపేర్లపై ఊహానాగాలు కొనసాగుతు న్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో 17 సీట్లు వచ్చాయి. గతవారం తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అయితే రాయబరేలీతోపాటు మథురలో ఎవరిని దింపుతారనే ఉత్కంఠ నెలకొంది. సీనియర్ ఎస్పీనేత ఎంపీ రేవతి రమణ్‌సింగ్ కుమారుడు రమణ్‌సింగ్‌ను బరిలోకి దింపేందుకుసన్నాహాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఆయన కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది.



## ఆరుసార్లు గెలిచి బిజెపిలో చేరిన బిజెడి ఎంపి

**కటక్, మార్చి 28:** ఆరుపర్యాయాలు ఎంపిగా గెలిచిన భర్తృహరి మహతాబ్ ఈసారి బిజెపిలో చేరారు. బిజుజనతాదళ్‌లో ఎదురులేని నేతగా ఎదిగిన మహతాబ్ తాజాగా బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నారు. కీలకమైన నేతల సమక్షంలో 67 ఏళ్ల మెహతాబ్ బిజెపి కండువా కప్పుకున్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో మహతాబ్ కటక్ లోక్‌సభ స్థానాన్ని గెలిచారు. తన సమీపప్రత్యర్థి బిజెపి ప్రకాష్‌మిశ్రాపై భారీ మెజార్టీతో ఆయన గెలుపొందారు.మొదటిసారి లోక్‌సభకు కటక్‌నుంచే 1998లో ఎన్నికయ్యారు. తర్వాత 1999, 2004, 2009, 2014 ఎన్నికల్లో ఏకధాటిగా గెలుస్తూ వచ్చారు. బిజెడితరపున 2019లో కూడా ఆయన పోటీ చేసి గెలిచారు. ఆయనకు ఎంపిగా నిరాఘాటంగా గెలిచినందుకుగాను సంసద్‌రత్న పురస్కారం కూడా లభించింది. 2017నుంచి 2020 వరకూ వరుసగా ఆయన పనితీరుకు, పార్లమెంట్‌లో జరిగిన చర్చలపైనా ఆయనకు ఈ పురస్కారం లభించింది. అవినీతి, సంక్షేమ విధానాలపై పనిచేసిన పార్టీ ఇటీవల గాడి తప్పిందని ఆయన ఆరోపించారు. ఇటీవలి కాలంలో బిజెడినుంచి బిజెపిలోకి దూకుతున్న నాయకులు సంఖ్య ఎక్కువ ఉంది. వీరిలో బిజెడి నిర్వహణ కార్యదర్శి పిపిదాస్ సమీపబంధువు, ఒడియానటుడు అరిందమ్‌రాయ్‌కూడా బిజెపిలో చేరారు. సీనియర్ గిరిజన నాయకుడు మాజీ మంత్రి బలభద్ర మాఝీ మాట్లాడుతూ తనను గడచిన ఐదేళ్లుగా పూర్తిగా నిర్లక్ష్యంచేసారని ఆరోపించారు. ఒడిశాలో 21 పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి.

2019 ఎన్నికల్లో బిజెడి 12 స్థానాలు గెలిచింది. బిజెపి ఎనిమిదిస్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. ఇక అసెంబ్లీఎన్నికలపరంగా బిజెడి మొత్తం 147 స్థానాల్లో 113 గెలిచింది. బిజెపి రెండోస్థానంలో నిలిచి 23స్థానాలు గెలిచింది. మూడోస్థానంలో ఉన్న కాంగ్రెస్ తొమ్మిది స్థానాలుమాత్రమే గెలుచుకోగలిగితే సీపిఎం కేవలం ఒకే ఒక్కస్థానం, ఒకరు స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. ఈసారి బిజెడి, బిజెపి చర్చలు జరిగాయి. దశాబ్దకాలం తర్వాత చర్చలు కొనసాగినా రెండు పార్టీలుకూడా సీట్ల పంపకాల్లో విఫలం అయ్యాయి.



## కాంగ్రెస్‌కు సావిత్రి జిందాల్ రాజీనామా

**చండీగఢ్,మార్చి 28:** దేశంలో అత్యంత ధనవంతమైన మహిళగా పేరు పొందిన సావిత్రి జిందాల్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు.ఆమె కుమారుడు, పారిశ్రామిక వేత్త నవీన్ జిందాల్ ఈ మధ్యనే కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు. బిజెపి ఆయనకు కురక్షేత్రనుంచి లోక్‌సభ ఎన్నికలకు టికెట్ కేటాయించింది.అయితే కొన్నాళ్ల పాటు సావిత్రి కాంగ్రెస్‌లోనే కొనసాగారు. ఈ క్రమంలో కుటుంబసభ్యుల సలహా మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. సోషల్ మీడియాపోస్టులో కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించి గురువారం బిజెపిలో చేరారు. అనంతరం మాట్లాడుతూ 'నేను హిస్సార్ నియోజకవర్గంలో 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేశారు. హర్యానాకు కొన్నేళ్లగా మంత్రిగా పనిచేశారు. హిసార్‌ప్రజలు నాకుటుంబం. నాకుటుంబసభ్యుల సలహామేరకు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం సావిత్రి కుమారుడు మాజీ ఎంపి నవీన్ జిందాల్‌కూడా కాంగ్రెస్‌నువీడి బిజెపిలో చేరారు.

## 'ఎంపిగా లేకపోతేనేం'.. ఓటర్లకు వరుణ్ గాంధీ లేఖ



**లక్నో, మార్చి 28:** సొంత పార్టీపైనే విమర్శలు చేసి వార్తల్లో నిలిచిన బిజెపి ఎంపీ వరుణ్ గాంధీకి తాజా ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. ఉత్తరప్రదేశ్‌లో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఫిలిభిత్ స్థానంలో ఈ సారి రాష్ట్ర మంత్రి జితిన్ ప్రసాదను నిలబెట్టింది కాషాయ పార్టీ. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్తు కార్యాచరణపై ఆసక్తి రేగింది. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా లేదా కాంగ్రెస్‌లో చేరతారా అనే ఉత్కంఠ నెలకొంది. ఈ పరిమాణాల వేళ తన నియోజకవర్గ ప్రజలకు ఆయన భావోద్వేగ పూరితమైన లేఖను రాశారు. ఈ ప్రాంతంలో తన బంధం విడదీయరానిదని చెప్పారు. '1983లో మూడేళ్ల వయసులో మా అమ్మ వేలు పట్టుకొని ఈ ప్రాంతంలో అడుగుపెట్టడం ఇప్పటికీ నాకు గుర్తే.

ఈ ప్రజలంతా నా కుటుం బమే. ఎంపీగా నా పదవీకాలం ముగిసినా, మీతో నా బంధం చివరిశ్వాస వరకు కొనసాగుతుంది. ఫిలిభిత్ ప్రజలకు సేవచేసే అవకావం రావడం అదృష్టంగా భావిస్తున్నాం. ఇక్కడి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నేను ఎల్లప్పుడూ పనిచేస్తా. ఎంపీగా లేకపోయినా ఒక కుమారుడిగా మీకు సేవ చేస్తా. మీ కోసం మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. సామాన్యుల తరపున గళమెత్తేందుకు రాజకీయాల్లోకి వచ్చా. ఎట్టి పరిస్థితుల్లోనూ అది కొనసాగించేందుకు మీ ఆశీర్వాదం కావాలి' అని వరుణ్ రాసుకొచ్చారు.

కొంతకాలంగా బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకత్వాల తీరుపై వరుణ్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే గతేడాది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆయన కేదార్‌నాథ్‌లో కలుసుకోవడం ఆసక్తికర చర్చకు దారితీసింది. బిజెపికు దూరంగా ఉంటున్న ఆయన పార్టీ మారే అవకాశం ఉందంటూ అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనకు కమలదళంలో టిక్కెట్ దక్కకపోవడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు వరుణ్ తల్లి మేనకాగాంధీని యూపీలోని సుల్తాన్‌పున్ నుంచి బిజెపి మరోసారి బరిలోకి దించింది.



## భారత సరిహద్దులు పూర్తి సురక్షితం: రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, మార్చి 28:** సాయుధ బలగాలపై దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని,దేశ సరిహద్దులు పూర్తి సురక్షితమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.సాయుధ బలగాలపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్నారు ఆయన. అగ్నివీర్ పథకంపై వస్తోన్న విమర్శలతోపాటు పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా తన 50 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో పలు విశేషాలను పంచుకున్నారు. భారత్-చైనా సరిహద్దు అంశంలో విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తిప్పటికీ.. తాను ఎన్నడూ ఇబ్బందికంగా భావించలేదన్నారు. 'దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నేను చేయగలిగినదంతా వారికి చెబుతాను. కానీ రక్షణరంగంలో మాత్రం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన విషయాలు ఎన్నో ఉంటాయి. వాటిని బహిరంగంగా చెప్పలేం. మన సైన్యం, భద్రత దళాలపై విశ్వాసం ఉండాలి. రక్షణ మంత్రిగా ఐదేళ్లు, అంతకు ముందు హోంమంత్రిగా ఉన్నాను. నేను చూసిన, అర్థమైన అంచనా వేసిన ఆధారంగా .. మనదేశం, మన సరిహద్దులు పూర్తిగా సురక్షితమని హామీ ఇవ్వగలను' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.'సాయుధ బలగాల్లో యువతరం ఉండాలన్న వాదన ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు. మన జవాన్ల సరాసరి వయసు 30-50 ఏళ్లు. 18-20 ఏళ్ల వయసులో అగ్నివీరులుగా చేరితే.. వారి పోరాట స్ఫూర్తి కొంచెం ఎక్కువగా ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇది సాంకేతిక యుగమని, దేశ యువత కూడా ఈ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. అగ్నివీర్ పథకం ద్వారా అటువంటి వారికి సాయుధ బలగాల్లో తీసుకుంటున్నారని అన్నారు. వారి భవిష్యత్తుపై ఈ పథకం ఎలాంటి ప్రభావం చూపదని, ఇందుకోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందన్నారు.

## తండ్రి అయిన పంజాబ్ సిఎం



**ఛండీగఢ్, మార్చి 28:** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ దంపతులకు పండంటి ఆడపిల్ల పుట్టింది. గురువారం ఉదయం ఆయన భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని సిఎం భగవంత్ మాన్ ఎక్స్‌లో తెలియచేశారు. మొహాలీలోని ఫోర్టిస్ ఆసుపత్రిలో గురుప్రీత్ ప్రసవం జరిగినట్టు తెలిపారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చరిత్రలో పదవిలో ఉండగానే తండ్రి అయిన తొలి ముఖ్యమంత్రి భగవంత్ మాన్. ఆయన వయసు 51యేళ్లు. రెండేళ్ల కిందట గురుప్రీత్‌ను మాన్ వివాహం చేసుకున్నారు. మొదటి భార్యతో ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం వారు కెనడాలో స్థిరపడ్డారు. మొదటి భార్యతో మాన్ విడాకులు తీసుకున్నారు. భగవంత్ మాన్ సింగ్‌కు ఇంతకుముందు ఇందంప్రీత్ కౌర్‌తో పెళ్లయింది. 2014లో ఆయన ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. అయితే వీరి వైవాహిక బంధం ఆరేళ్ల పాటు సాగింది. విబేధాలు కారణంగా విడాకులు తీసుకున్నారు. తర్వాత 2022 జులైలో కురుక్షేత్రలోని పెహ్వాకు చెందిన గురుప్రీత్ కౌర్‌ను వివాహం చేసుకున్నారు. భగవంత్ మాన్ మొదటి హాస్యనటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టారు. రాజకీయాల్లోకి చేరడానికి ముందు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2022 పంజాబ్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంతో ముఖ్యమంత్రిగా మార్చిలో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు పంజాబ్‌లోని సంగ్రూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభ నుంచి రెండు సార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు.

## డేరా చీఫ్ దారుణ హత్య

**డెహ్రాడూన్, మార్చి 28:** ఉత్తరాఖండ్‌లోని నానక్ మట్టా సాహిబ్ గురుద్వారా డేరా చీఫ్ బాబా టార్సెమ్ సింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం తెల్లవారుజామున టార్సెమ్ సింగ్ ఆశ్రమంలోని ఆవరణలో ఒంటరిగా కుర్చీపై కూర్చుని ఉన్నాడు. ఈ క్రమంలోనే బైకుపై వచ్చిన దుండగులు అతనిపై కాల్పులకు తెగపడ్డారు. అనంతరం తీవ్ర గాయాలపాలైన టార్సెమ్‌ను ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మరణించినట్లు ఉదమ్ సింగ్ నగర్ ఎస్ఎస్పీ మంజునాథ్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. మరింత లోతైన విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉధమ్ సింగ్ జిల్లాలో భారీ భద్రత బలగాలను మోహరించారు. శాంతియుతంగా ఉండాలని సిక్కులకు సూచించారు. కాగా నానక్ మట్ట సాహిబ్ గురుద్వారా అనేది రాష్ట్రంలోని ప్రముఖ సిక్కుల పుణ్యక్షేత్రం. ఇది ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలో ఉంది. పంజాబ్, హర్యానా, యూపీల నుంచి ఇక్కడికి అనేది మంది వస్తుంటారు. బాబా తార్సేమ్ సింగ్ సైతం రాష్ట్రమంతా గుర్తింపు కలిగిన వ్యక్తి కావడం విశేషం.

## ఆత్మహత్యాయత్నం చేసిన ఎంపి కన్నుమూత



**కోయంబత్తూర్, మార్చి 28:** లోక్‌సభ ఎన్నికల ముందు తమిళనాడులో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఈరోడ్ ఎంపీ, ఎండిఎంకే నేత గణేశమూర్తి (77) కన్నుమూశారు. ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో ఇటీవల ఆయన ఆత్మహత్యకు యత్నించిన విషయం విదితమే. కోయంబత్తూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో డిఎంకె కూటమిలో ఎండిఎంకేకు ఈరోడ్ స్థానం దక్కింది. అక్కడి నుంచి గణేశమూర్తి ఉదయించే సూర్యుడి (డిఎంకె) గుర్తుపైనే పోటీ చేసి విజయం సాధించారు. అయితే ప్రస్తుతఎన్నికల్లో కూటమి సర్దుబాట్లలో భాగంగా ఎండిఎంకెకు తిరుచ్చి కేటాయించగా, అక్కడి నుంచి దురైవైగోను పార్టీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో గణేశమూర్తి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈక్రమంలోనే మార్చి 24న ఉన్నట్టుండి ఆయన అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రిలో చేర్చారు. విషపూరిత ట్యాబ్లెట్లు మింగి ఎంపీ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆ తర్వాత పార్టీ వర్గాలు వెల్లడించాయి. గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన, గురువారం ఉదయం పరిస్థితి విషమించడంతో కన్నుమూసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఆత్మహత్యగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. 1947 జూన్‌లో జన్మించిన గణేశమూర్తి, 1993లో ఎండిఎంకె ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పార్టీలో ఉన్నారు. 1998లో తొలిసారిగా పళని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభ సభ్యుడిగా వ్యవహరించిన ఆయన, 2009లో ఈరోడ్‌నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.



## షిండే శివసేనలో చేరిన బాలివుడ్ నటుడు గోవిందా

**ముంబయి, మార్చి 28:** బాలివుడ్‌ప్రముఖ నటుడు గోవింద మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి షిండే సమక్షంలోనే ఆయన పార్టీలో చేరుతున్నట్లుప్రకటించారు. ఎన్నికల్లో గోవిందా ముంబయి వాయవ్యస్థానంనుంచి పోటీచేస్తారని వినిపిస్తోంది. దాదాపుగా 16 ఏళ్ల తర్వాత ఏక్‌నాథ్‌షిండే శివసేనతో మళ్లీ గోవిందా రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. అంతకు ముందు గోవిందా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసారు. బిజెపి సీనియర్ నాయకుడు రామ్ నాయక్‌ను ముంబయి నార్త్ లోక్‌సభ సీటులో ఓడించారు. 2004లో ఎంపిగా గెలిచిన గోవిందా తర్వాత 2008లో తన కెరీర్‌కోసం ఎంపి పదవికి రాజీనామాచేసారు. ఈసారి ముంబయి వాయవ్య నియోజకవర్గంనుంచి పోటీ చేస్తారని వినిపిస్తోంది. 2019లో శివసేన నాయకుడు గజానన్ కిర్తీకర్ కాంగ్రెస్ అభ్యర్థి సంజయ్ నిరుపమ్‌పై గెలిచారు. ఈనియోజక వర్గాన్ని రాజకీయపార్టీలు పవర్‌హౌస్‌కేంద్రంగా పిలుస్తుంటాయి. ఈస్థానం నుంచే గోవిందాను పోటీకి దించేందుకు షిండే శివసేన నిర్ణయించింది.



## 15 నిమిషాలు నింగిలో ఎగిరిన ఎల్‌సిఎ ఫైటర్ విమానం

**బెంగళూరు, మార్చి 28:** మేడిన్ ఇండియాలో భాగంలో నిర్మించిన లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ ఇవాళ తొలిసారి గగన వీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఎ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ ప్రకటించింది. తన తొలి గగన వీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఏ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రకటించింది. తన తొలి ఫ్లయిట్‌లో ఆ విమానం సుమారు 15 నిమిషాల పాటు గగన వీధిలో విహరించినట్లు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ అధికారులు చెప్పారు.

## భారత్ ప్రమేయాన్ని కొట్టిపారేయలేం..



### నిజ్జర్ హత్యపై ట్రూడో మళ్లీ అదే పాట!

**ఒట్టావా, మార్చి 28:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు నేపథ్యంలో భారత్, కెనడా మధ్య దౌత్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలో భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ కేసు దర్యాప్తుపై తాజాగా స్పందించిన ట్రూడో, మరోసారి భారత్‌పై నోరుపారేసుకున్నారు. ఈ దర్యాప్తులో భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామన్న ఆయన, కేసులో ఢిల్లీ ప్రమేయాన్ని తేలిగ్గా తీసుకోలేమంటూ వ్యాఖ్యలు చేశారు. కెనడాకు చెందిన కేబుల్ పబ్లిక్ అఫైర్స్ మీడియా ఛానల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ట్రూడో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత సహకారంపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, 'కెనడా గడ్డపై మన పౌరుడి హత్య జరగడం అత్యంత తీవ్రమైన అంశం. ఇందులో భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని విశ్వసనీయఆరోపణలు వచ్చాయి. దీన్ని మేం తేలిగ్గా కొట్టిపారేయలేం. విదేశీ ప్రభుత్వాల చట్టవిరుద్ధమైన చర్యల నుంచి కెనడా పౌరులను కాపాడుకునే బాధ్యత మాపై ఉంది. అందుకే దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం' అంటూ మళ్లీ పాత పాటే పాడారు. 'ఈ కేసులో కెనడా ప్రభుత్వం తగిన దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటన ఎలా జరిగిందన్నది మరింత లోతుగా తెలుసుకునే విషయమై భారత ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేసేందుకు మేం ఎదురుచూస్తున్నాం. మా పౌరులు ఏ అంతర్జాతీయ శక్తుల జోక్యానికీ గురికాకుండా చూసుకోవడం మా కర్తవ్యం' అని వ్యాఖ్యానించారు.

గతేడాది జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం విదితమే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. ఆయన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని, వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని భారత్ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది.

## నాటో దేశాలపై దాడి చేయం..
### ఎఫ్ 16లను మాత్రం కూల్చివేస్తాం: పుతిన్

**మాస్కో, మార్చి 28:** నాటో దేశాలపై రష్యాదాడి చేస్తుందనే పశ్చిమ దేశాల వాదనను పుతిన్ కొట్టిపారేశారు కానీ,ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు ఎఫ్16 యుద్ధ విమానాలు అందజేస్తే మాత్రం వాటిని కూల్చేస్తామని స్పష్టం చేశారు. టోర్జోక్ ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరాన్ని ఆయన సందర్శించారు. అక్కడి పైలట్లతో ముచ్చటించిన ఆయన కొద్దిసేపు సైనిక హెలికాప్టర్‌లోని సిమ్యూలేటర్‌ల కూర్చుని దాన్ని పరిశీలించారు.'1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత ఆమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి రష్యావైపుగా విస్తరించింది. కానీ, నాటో దేశాలపై దూకుడుగా వ్యవహరించాలనే ఆలోచన మాకు లేదు. పోలెండ్ చెక్ రిపబ్లిక్‌లపై రష్యా దాడి చేస్తుందని పశ్చిమ దేశాలు పిచ్చి వాదనలు చేస్తున్నాయి. వాషింగ్టన్‌తో మాస్కో సంబంధాలు ఇంతవరకు దిగజారడం లేదు. ఒక వేళ ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా సైన్యాన్ని పంపినా, ఎఫ్-16లను ఇచ్చినా కూల్చివేయడం ఖాయం. పొరుగు దేశాల నుంచి రష్యా లక్ష్యంగా చేసుకున్నా అమెరికా కోసం ఆ దేశాలు మూల్యం చెల్లించుకోవాల్సిందే'నని పుతిన్ వెల్లడించారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 129
### ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 129 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,34,022కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,99,665 మంది కోలుకోగా 814మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,543కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

# రాష్ట్రంలో ఎండిన 20 లక్షల ఎకరాల పొలాలు



ఎండిన పొలాల వద్ద రైతుతో మాట్లాడుతున్న కెటిఆర్

## ఢిల్లీకి జాతర చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి
## ఎండిన పొలాలకు ఎకరానికి 15 వేలు ఇవ్వాలి
## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 28, ప్రభాతవార్త:** కెసిఆర్‌పై కోపంతో కాళేశ్వరం నుంచి నీళ్లను ఎత్తిపోయక రైతులను ఆగం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో ఎండిన వరి పొలాలను కెటిఆర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నీళ్లు లేక సుమారు 20 లక్షల ఎకరాల వరి పంటలు ఎండిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం మూలంగానే రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు అడుగకున్న అధికారంలోకి వస్తున్నామని రుణాలు తీసుకోని వారు కూడ తీసుకోవాలని వెంటనే 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పింది రేవంత్ రెడ్డని నాలుగు నెలలు గడుస్తున్న రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మరోవైపు రైతులకు బ్యాంకులు అప్పు చెల్లించాలని నోటీసులు పంపిస్తున్నారని తెలిపారు. యాసంగి పంట కోసం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 7 వేల కోట్లు పెట్టిపోతే ఆ సొమ్ము రైతులకు ఇవ్వకుండ కాంట్రాక్టర్‌లకు చెల్లించారని ఆరోపించారు. ప్రస్తుతం రైతుల పరిస్థితి చూస్తుంటే గోస అనిపిస్తుందన్నారు. పోయిన సారి ఈ సమయంలో కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసి చెరువులు, కుంటలు కెసిఆర్ నింపారని మేడిగడ్డ మూడ పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేయడం లేదని విమర్శించారు. కుంగిపోయిన పిల్లర్ల వద్ద కాపర్ డ్యాం కట్టి సముద్రంలో కలుస్తున్న నీటిని తెస్తే ఈ దుస్థితి ఉండేది కాదని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం, కెసిఆర్‌పై కడుపు మంటతో మేడిగడ్డను రిపేర్ చేయకుండ నిర్లక్ష్యంగా ఉండడంతో ఈ రోజు పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. లక్షలాది ఎకరాలు ఎండిపోయి రైతులు బాదపడే పరిస్థితి నెలకొందన్నారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తానన్న డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డికి పంట పొలాల వద్దకు వచ్చి రైతులను పరామర్శించే తీరిక లేకుండ పోయిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి నాలుగు నెలలుగా ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లు జాతర మాత్రమే చేయడం తప్ప రైతుల పొలాలు చూసిన పాపాన పోవడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఇస్తానన్న 15 వేలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన దాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6న తుక్కుగూడ వేదికగా లోక్‌సభ ఎన్నికల సమరశంఖం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే హాజరు
## తెలుగులో పాంచ్ న్యాయ్ గ్యారంటీల మేనిఫెస్టో విడుదల
## కొండగల్‌లో 25వేల మంది హాజరుకు సిఎం ఆహ్వానం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారు తుక్కుగూడ వేదికగా ఏప్రిల్ 6న కాంగ్రెస్ మరోమారు లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించనుంది. ఈ సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అగ్రనేత రాహుల్‌గాంధీతోపాటు పలువురుఏఐసిసి నేతలు పాల్గొంటున్నారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాల ఉండగా ఇప్పటి వరకు 13 లోక్‌సభ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులను ప్రకటించారు. ఇంకా నాలుగు నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక కోసం ఆదివారం సమావేశం కానున్నారు. ఏప్రిల్ 6 వరకు అభ్యర్థుల ఎంపిక జరిగితే అక్కడే 17 మంది ఎంపిల పరిచయ కార్యక్రమం ఉంటుంది. కొండగల్ నియోజకవర్గం నుంచి 25వేల మంది ఈ సభకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు.

భారత్‌జోడో న్యాయాత్ర ముగింపు సందర్భంగా ముంబాయిలో విడుదల చేసిన ఐదుగ్యారెంటీల మేనిఫెస్టోను తెలుగులో తుక్కుగూడలలో విడుదల చేసే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తరువాత రాష్ట్రంలో ఈ సభతో ఎన్నిక ప్రచార వేగం పెంచే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్యనాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నారు.

లోక్‌సభ ఎన్నికలలో 14 ఎంపి సీట్లు గెలుపొందేందుకు ఇప్పటికే మూడంచెల ఎన్నికల ప్రణాళికను తయారించి ఆచరణ దిశగా కసరత్తును టిపిసిసి అధ్యక్షుడు పకడ్బందిగా చేస్తున్నారు. తుక్కుగూడలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన మైదానంలో గత సెప్టెంబర్ 17న విజయభేరి సభను నిర్వహించి అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది. ఆనాటి విజయభేరి సభలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశానికి వచ్చిన అగ్రనేతలు బహిరంగసభలో పాల్గొన్నారు. సభ నుంచి నేరుగా ఒక్కో అగ్రనేత తెలంగాణలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలకు వెళ్ళి ఆనాటి రాత్రి బసచేసి తెల్లవారి సామాన్య కార్యకర్తలతో నియోజకవర్గంలో సమావేశాలు కూడా నిర్వహించారు.

పార్లమెంట్ ఎన్నికలలో తుక్కుగూడ సెంటిమెంట్ ఫలించి ఇండియా కూటమి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసేందుకు టిపిసిసి సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగురవేసేలా ఐదు గ్యారెంటీ హామీలను తెలుగులో విడుదల చేస్తారు. మహిళలు ,బిసిలు ఎస్సీలుఎస్టీలు రైతులు నిరుద్యోగులు లక్ష్యంగా గ్యారెంటీలు ఉన్నాయి. టిపిసిసి గతంలో మాదిరిగానే మూడువందల మంది నాయకులు కూర్చొనే రీతిలో వేదికను ఏర్పాటు చేయనున్నారు. కుడివైపు కళాకారులకోసం ఎడమవైపు రాష్ట్ర సీనియర్ నేతలు కూర్చొనేలా స్టేజి నిర్మించే అవకాశం ఉంది. తెలంగాణ మంత్రులు తుక్కుగూడ వేదికను సందర్శించి వేదిక ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

# ఎంపి అవినాశ్ ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో.... ఎంపీ అవినాష్‌రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసులో అప్రూవర్‌గా మారిన దస్దగిరికి బెయిల్ రద్దు చేయాలని కోరే అధికారం లేదని ఆవినాష్ తరపు న్యాయవాది వాదించారు. నెల రోజు క్రితమే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ వేసిన పిటీషన్‌ను డివిజన్ బెంచ్ అనుమతించిందని హైకోర్టు పేర్కొంది. అప్రూవర్‌కు అడిగే హక్కు ఉందని డివిజన్ బెంచ్ తీర్పులో స్పష్టంగా ఉందని తెలిసింది. ఈ మేరకు దస్తగిరి పిటీషన్‌ను తిరస్కరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. మరోవైపు భాస్కర్‌రెడ్డి,ఉదయ్ కుమార్‌రెడ్డి బెయిల్ పిటీషన్లపై సిబిఐ కౌంటర్ దాఖలు చేయగా.... విచారణను హైకోర్టు ఏప్రిల్ 3కు వాయిదా వేసింది.

# డిఆర్‌టి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా జి.కె.దేశ్‌పాండే
## ప్రధాన కార్యదర్శిగా డి.రాఘవులు



డిఆర్‌టి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన వారిలో జి.కె.దేశ్ పాండే, డి.రాఘవులు, ఎన్.వి. సుబ్బారాజు తదితరులు

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాత వార్త:** బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది జి.కె.దేశ్‌పాండే ఎన్నికయ్యారు. గురువారం డిఆర్‌టి బార్ అసోసియేషన్ ఎన్నికలు నగరంలోని త్రివేణి కాంప్లెక్స్ లో జరిగాయి. అధికారుల పర్యవేక్షణలో ఈ ఎన్నికలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగాయి. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి.కె.దేశ్‌పాండే మరో సీనియర్ న్యాయవాది బి.సంజయ్ కుమార్‌పై పోటీ చేసి విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో జి.కె.దేశ్‌పాండేకు 24 ఓట్లు రాగా, బి.సంజయ్‌కుమార్‌కు 23 ఓట్లు వచ్చాయి. హోరాహోరీగా సాగిన కౌంటింగ్‌లో 1 ఓటు మెజారిటీతో దేశ్‌పాండే విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్షుడుగా ఎన్.వి.సుబ్బరాజు, జి.పూర్ణిమ పోటీ పడ్డారు. వీరిలో ఎన్‌వి సుబ్బారాజు 25 ఓట్లు సాధించి ఉపాధ్యక్షుడిగా విజయం సాధించారు. జాయింట్ సెక్రటరీగా కె.కల్యాణ్ చక్రవర్తి, ట్రెజరర్‌గా అదిరన్ కిరణ్ రాజ్, లైబ్రేరియన్‌గా టి.రణ్‌దీర్‌సింగ్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా ఎ.నరేష్, జె.నరేంద్రకుమార్, శ్రవణ్‌కుమార్ రాగి గెలుపొందారు. కాగా, ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా డి.రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సిహెచ్ కిషోర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా జి.పుష్కల, పి.రాజేశ్వరిలు ఏకగ్రీవంగా ఎన్నికకావడం విశేషం. డిఆర్‌టీ బార్ అసోసియేషన్‌లో మొత్తం 49 ఓట్లు ఉండగా, 47 మంది ఓటు వినియోగించుకున్నారు. సీనియర్ న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, అభయ్‌సింగ్, పిఎస్ఎన్ రవీంద్రతో సహా పలువురు ఓటింగ్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశ్‌పాండే మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో పాటు పడతానని పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డిఆర్‌టి బార్ అసోసియేషన్ అధ్యక్షడుగా ఎన్నిక కావడానికి సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ ఎన్నికలకు ఎన్నికల నిర్వహణ అధికారులుగా కె.బుచ్చిబాబు, పి.రాజేశ్వరి, ఎన్.శ్రీకాంత్‌లు వ్యవహరించారు

# మూడు నెలలుగా వేతనాలు లేక వైద్య విధానపరిషత్ ఉద్యోగుల ఇబ్బందులు
## ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న ఉద్యోగులు గత మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని గురువారం టీవీవీపి కమిషనర్ డా.అజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిం ఎం.నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా ఆసుపత్రులలో నాలుగైదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదనీ, హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. పెండింగ్ బకాయిల విడుదలకై ఈనెల 26 నుంచి గంట పాటు అన్ని ఆసుపత్రుల్లో నిరసన తెలుపుతున్నామనీ, ఈనెల 31 లోగా పూర్తి జీతాలు చెల్లించని పక్షంలో ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు కమిషనర్‌కు వెల్లడించారు. అతి తక్కువ జీతాలతో పని చేస్తున్న పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది జీతాలు లేక విద్యా సంవత్సరం ముగుస్తున్నందున పిల్లలకు ఫీజులు, నిత్యావసర వస్తువులు సైతం కొనుక్కొనేందుకు జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాగా,_ టీవీవీపి కమిషనర్ డా.అజయ్ కుమార్ మాట్లాడుతూ టీవీవీపీ ఉద్యోగుల పెండింగ్ వేతనాల విషయంపై హెల్త్ సెక్రటరీతో మాట్లాడతాననీ, తక్షణమే బడ్జెట్ రిలీజ్ చేసి జీతాలు అందే విధంగా తమ వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు సంతోషి, అంజమ్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను దోచుకున్న కెసిఆర్ ప్రభుత్వం
## ఐఎన్‌టియుసి నాయకుడు జనక్‌ప్రసాద్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం సింగరేణి డబ్బులు 18వేల కోట్లు ఉపయోగించుకొని కార్మికుల శ్రమను దోచుకున్నారని ఐఎన్‌టియుసి జాతీయ నాయకుడు జనక్ ప్రసాద్ ఆరోపించారు. గాంధీభవ్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ అధికారంలోకి వచ్చినాక 20వేల ఉద్యోగులను సింగరేణి సంస్థనుంచి తొలగించాడని విమర్శించారు. సింగరేణి కార్మికుల కోసం సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ ఎన్నిక ముందు సింగరేణి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారని ప్రపంచంలో అత్యధిక పవర్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గు మన వద్ద ఉందని ఆయన తెలిపారు. కార్మికుల జీతాలు పెంచలేదు.కాళేశ్వరం వడ్డీ వెయ్యి ఏళ్ళు పంటల ఆదాయం తో కట్టలేమని ఆయన ఆవేదన చెందారు. బిజెపి కులం మతం రాజకీయాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 72వేల కోట్ల రుణాలు రైతులకు మాఫీ చేశారని మోడీ ఏం చేశారో చెప్పాలని అన్నారు.రైతు వ్యతిరేక చట్టాలపై కెసిఆర్ ఎందుకు మాట్లాడటంలేదని ఆయన ప్రశ్నించారు.

# పార్ట్‌టైమ్ ఉద్యోగాల స్కామ్.. రూ.32.34 కోట్లు జప్తు
## భాగ్యనగరంలో బయటపడిన భారీ స్కామ్.. రంగంలోకి ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** భాగ్యనగరంలో భారీ స్కామ్ వెలుగు చూసింది. నిరుద్యోగుల అవసరాలనే ఆసరాగా చేసుకుని అందినకాడికి కేటుగాళ్లు దోచేసుకున్నారు. పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో భారీ మోసానికి తెరలేపారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.524 కోట్లు దోచేశారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు నిందితులు కుచ్చుటోపీ పెట్టారు.హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా... ఈ కేసు ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. దుబాయ్‌లో నుంచి ఆపరేట్ చేస్తున్న పార్ట్‌టైమ్ ఉద్యోగాల ముఠాపై ఈడీ కొరడా ఝుళిపించింది. స్కామ్‌లో 580 ఖాతాల్లోని రూ.32.34 కోట్లు అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తెలిపింది. పార్ట్‌టైమ్ జాబ్‌ల పేరుతో జరిగిన మోసాలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో 50కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటి ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. సైబర్ నేరగాళ్లు వాట్సాప్,టెలిగ్రామ్ ద్వారా నిరుద్యోగులకు వల వేశారు. హోటల్స్,టూరిస్ట్ వెబ్‌సైట్లు,రిసార్టులు వంటి వాటికి రేటింగ్ ఇస్తే ఆదాయం వస్తుందని నమ్మించారు. బోగస్ మొబైల్ అప్లికేషన్లు సృష్టించి పెట్టుబడులు పెట్టించారు. యుఏఈలో ఉన్న కీలక నేరగాళ్లు ఇదంతా చేయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. భారత్‌లో బ్యాంకు ఖాతాలు సేకరించి వాటిలో సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్మును ఆ ఖాతాలకు మళ్లిస్తున్నారు. ఇప్పటి వరకు 175 ఖాతాల ద్వారా 15 రోజుల్లోనే రూ.524 కోట్లు కాజేసినట్లు ఈడీ గుర్తించింది. వీటిని మరో 480 ఖాతాలకు మళ్లించి క్రిప్టో కరెన్సీ, హవాలా రూపంలో దేశం దాటిస్తున్నట్లు తేలింది. దుబాయ్‌కి బదిలీ చేసుకున్నట్లు ఈడీ గుర్తించింది. వాట్సాప్,టెలిగ్రామ్ యాప్‌ల ద్వారా పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇస్తారు.వీటికి అకర్షితులైన వారిని ఆయా గ్రూప్‌లలో యాడ్ చేస్తారు. ఫేక్ వెబ్‌సైట్, యాప్ ఇచ్చి బాధిత వ్యక్తుల మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయిస్తారు. వాటిలో లాగిన్ అవ్వాలంటే బ్యాంక్ వివరాలు,సహా కీలక సమాచారం అందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వర్క్ పేరుతో కొన్ని టాస్క్‌లు ఇస్తారు. తొలుత అందరినీ నమ్మిస్తూ డబ్బులు చెల్లిస్తారు. ఆ తర్వాత అసలు కథ మొదలు పెడతారు. అందిన కాడికి దోచేసుకుంటారు. ఇలా దేశ వ్యాప్తంగా 50కి పైగా కేసులు నమోదయ్యాయి.

# నిర్లక్ష్యానికి గురైన నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ
## కడెంసహా 44 పెండింగ్ ప్రాజెక్టులకు త్వరలో మోక్షం
### ఇఎన్‌సి క్షేత్రస్థాయిలో పర్యటనలో అంచనా వ్యయాల మదింపు కసరత్తు

**హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ప్రతిపాధించిన 44 భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దను తీసుకుంటున్నది. తెలంగాణ ఆవిర్భావం తరువాత గత పది సంవత్సరాలుగా గత పాలకులకు ఆయకట్టు విస్తీర్ణం పెంచే ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి అక్రమ ఆదాయం సంపాదించిపెట్టే ప్రాజెక్టులను నిర్మించి ప్రజలపై అప్పుల భారం మోపారు. తెలంగాణ పునర్జీవనం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకోవడంతో నీటిపారుదలశాఖ ఇఎన్‌సి ఇటీవలే పదవి బాధ్యతలు స్వీకరించిన అనీల్ కుమార్ ఏసి గదులను వదలి నదిపరివాహక తీరంలో పరుగులు పెడుతున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పునరుద్దరణ సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలిస్తున్నారు. కడెం ప్రాజెక్టుతో ఈ మహత్తర యజ్ఞం ప్రారంభమైంది. కడెం ప్రాజెక్టు గేట్లు మొరాయించి తరుచుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను దినదినగండం నూరెళ్ళఆయుష్షుగా అనిశ్చితి గురి చేస్తున్నది. కడెం నీటి ప్రవాహం క్రమబద్దీకరణకోసం కడెంకు ఎగువన 51 కి.మి దూరంలో కుప్టి వద్ద 5.36 టిఎంసి నీటి సామర్థ్యంతో ప్రాజెక్టును నిర్మించాలని యోచిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ ప్రాంతంలో రిజార్వాయర్ నిర్మాణం కోసం పరిపాలన అనుమతులు పొందేందుకు డిటెల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేస్తున్నారు.భూసేకరణ వంటి అంశాలను కూడా లెక్కిస్తున్నారు. సుమారు 30నుంచి 40వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సాగునీటి నిపుణులు భావిస్తున్నారు. కడెం ప్రాజెక్టు ఆధునీకరణకూడా యుద్ద ప్రాతిపదికన చేయడానికి అనీల్‌కుమార్ క్షేత్రస్థాయి పర్యటన ఉద్దేశ్యంలా ఉంది. కడెం ప్రాజెక్టు ఆధునీకరణఖు రూ.1323కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు చేసినా కొత్త గేట్లు కూడా బిగించలేదు. గత బిఆర్ఎస్ పాలకుల సొంత ఇంజనీరింగ్ తో తయారుచేసిన అప్రతిపాదనలు సిడబ్ల్యుసి పరిశీలినకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపారు. మేడిగడ్డ వంటి అనుభవంఎదరుకాకుండా ఇంజనీరునిపుణులు మాత్రమే డిజైన్ ఖరారు చేయాలని తెలుపగా వాటిని సవరణలు చేసి కడెం ప్రాజెక్టు పునరుద్దరణ ప్రణాళికను సిడబ్ల్యుసి సమ్మతి తెలిపింది. 1944లో నిజాం రాజు మీర్‌ఉస్మాన్ అలీఖాన్ కొండల మధ్య గోదావరి ఉపదని కడెం వద్ద ప్రాజెక్టును 18గేట్లతో నిర్మించారు .1958లో 1995లో2022లో భారీ వరదల కారణంగా దెబ్బతిన్నది.2023లో గేట్లు తెరుచుకోకపోవడంతో నీరు ప్రాజెక్టుపై నుంచి వాయిదా పడ్డాయి. గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఖర్చు చేసినా పెండింగ్‌లో ఉన్న అత్యంత బహుళార్థసాధప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణలో కరువు పరిస్థితులు వీడకుండా చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ పునిర్మాణం చేయడంలో భాగంగా కడెం పునరుద్దరణ దానితో సమకాలికమైన శ్రీశైలం ఎడమగట్టు ప్రాజెక్టు తొల ప్రధాన్యత ఇవ్వాలని చూస్తున్నారు. ఇఎన్‌సి అనీల్ కుమార్ కూడా అదే పనిలో ఉన్నట్లు తెలిసింది.

# నగరంలో కల్తీ మందులు స్వాధీనం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలో ఇప్పుడు కల్తీ రాజ్యం ఏలుతుంది. ఉప్పు దగ్గరి నుంచి చివరకు ఆరోగ్యాన్ని కాపాడుకొనే మందుల వరకు నకిలీవి మార్కెట్లో చలామని అవుతున్నాయి. ఇప్పుడు నగరంలోని గండిపేటలోని ఓ ఫార్మసీ దుకాణంలో ఫేక్ ఆయుర్వేద టాబ్లెట్స్‌ను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు స్వాధీనం చేసకున్నారు. పుప్పాలగూడలో ఆయుర్వేదానికి చెందిన పానియర్ టాబ్లెట్స్ రుమాటిజం వ్యాధికి మందు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు గుర్తించారు. ఇది డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం, 1954కి విరుద్ధమని డీసీఏ డైరెక్టర్ జనరల్ వీజీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు దాడిచేసి ఆరోగ్యానికి హాని కలిగించే పానియర్ టాబ్లెట్స్‌ను డీసీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దుకాణ యజమానిపై కేసు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శేరిలింగంపల్లి డీసీఏ అధికారులు జరిపిన ప్రత్యేక దాడుల్లో ఈ ఔషధాన్ని గుర్తించారు. ఈ మందు పంజాబ్‌లోని లూథియానాలో విన్ ట్రస్ట్ ఫార్మాసూటికల్స్ లిమిటెడ్ దీనిని తయారు చేసిందని డీసీఏ తెలిపింది. శేరిలింగంపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గండిపేట డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ డి.శ్వేతబిందు ఈ దాడులు నిర్వహించారు.

# రేపటితో ముగియనున్న ఎస్ఎస్‌సి ప్రధాన పరీక్షలు
## రెండు రోజులపాటు ఓఎస్ఎస్‌సి, ఒకేషనల్ పరీక్షలు
### ఆరో రోజు 99.72 శాతం హాజరు
## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి ప్రధాన పరీక్షలు రేపటి(శనివారం)తో ముగియనున్నాయి. అనంతరం ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 3 నుంచి మూల్యాంకనం ప్రారంభం కానుంది. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా ఆరవ రోజు సైన్స్ విభాగంలో సైన్స్ పార్ట్-2 బయలాజికల్ సైన్స్ పరీక్ష జరిగింది. పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. గురువారం జరిగిన పరీక్షలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదైంది. ఒక సీఎస్‌ని, ఒక డీవోని, ఇద్దరు ఇన్విజిలేటర్లను పరీక్షల విధుల నుంచి తొలగించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. ఆరవ రోజైన గురువారం జరిగిన పరీక్షలకు 99.72 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,95,146 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,93,741 మంది హాజరయ్యారు. మరో 1405 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 7524 నమోదు చేసుకోగా వారిలో 6587 మంది పరీక్షలకు హాజరు కాగా.. మరో 937 మంది గైర్హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటలన అధికారిని, కరీంనగర్ జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ని, సంగారెడ్డి జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ను విధుల నుంచి తొలగించారు.

# 'సిఎంఆర్ఎఫ్' చెక్కుల కేసులో నిందితులకు రిమాండ్
## వివిధ కోణాల్లో విచారిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు
## కోట్ల రూపాయలు చెక్కులు, కమీషన్ల రూపంలో కాజేసినట్లు అనుమానం



జె.నరేశ్,



కె.వంశీ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు అందాల్సిన చెక్కులను కొల్లగొట్టిన అంశంలో అరెస్టైన 5గురు నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. దీంతో ప్రధాన నిందితుడు జోగుల నరేష్‌కుమార్‌తోపాటు బాలగోని వెంకటేశ్, ఖమ్మంజిల్లా కొణిజర్ల మండలానికి చెందిన కొర్లపాటి వంశీ, గోదావరిఖనికి చెందిన పులిపాక ఓంకార్‌లను జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు.

వీరిని శుక్రవారం మరోసారి కోర్టులో హాజరు పరచనున్నట్లు జూబ్లీహిల్స్ సిఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈవ్యవహారంలో ప్రధాన సూత్రదారిగా వ్యవహరించిన నరేష్‌కుమార్ గతంలో మాజీ మంత్రి హరీష్‌రావు కార్యాలయంలో పనిచేయడంతో హరీష్‌రావు పిఏ అక్రమాలకు పాల్పడ్డారంటూ ప్రచారం జరిగింది. దీన్ని హరీష్‌రావు కార్యాలయం కూడా ఖండిస్తున్నట్లు ప్రకటించింది. చెక్కుల మిస్సింగ్‌పై డిసెంబర్ 17న నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

**లబ్ధిదారుడి ఫిర్యాదుతో వెలుగులోకి ..**

సిఎం రిలీఫ్‌ఫండ్‌చెక్కు మంజూరైనా రాకపోవడంతో మెదక్‌జిల్లా పీర్ల తండాకు చెందిన రైతు రవినాయక్ ఆరా తీశారు. అయితే ఆయన పేరుపై సిఎంఆర్ఎఫ్ చెక్కు వచ్చిందని,సొమ్ముకూడా డ్రా అయ్యిందని తేలింది.

దీంతో జూబ్లీహిల్స్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా నరేష్, వంశీ, వెంకటేష్, ఓంకార్‌లు కలిసి ఈనిర్వాకం చేసినట్లు వెలుగులోకి వచ్చింది.

**అసలేం జరిగింది..?**

గత ప్రభుత్వంలో హరీష్‌రావు మంత్రికావడంతో ఆయన నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల వారు సిఎం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేవారు. వారికి మంజూరైన చెక్కులు హరీష్‌రావు క్యాంప్ ఆఫీస్ ద్వారా పంపిణీ చేసేవారు. హైదరాబాద్‌లోకి కోకాపేట్‌లో ఉన్న ఈక్యాంప్ ఆఫీసులో మొట్టుగూడకు చెందిన జోగుల నరేశ్‌కుమార్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేశాడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో డిసెంబర్ 6వ తేదీన హరీష్‌రావు తన క్యాంపు కార్యాలయాన్ని మూసేశారు. వివిధ ప్రాంతాల నుంచి లబ్దిదారులకు చెందిన 240 చెక్కులు ఆఫీసులోని మిగిలిపోవడంతో వాటిని తిరిగి సచివాలయంలోని సిఎంఆర్ఎఫ్ కార్యాలయంలో అప్పగించాల్సిందిగా నరేష్‌కుమార్ సూచించారు. ఇక్కడే నరేష్ తన తెలివితేటలను ప్రదర్శించారు. అసెంబ్లీలో అటెండర్‌గా పనిచేస్తున్న బాలగోని వెంకటేశ్, ఖమ్మంజిల్లా కొనిజర్ల మండలం బిఆర్ఎస్ నేత కొర్లపాటి వంశీ, గోదావరిఖనికి చెందిన పులిపాక ఓంకార్‌లతో కలిసి పథకం వేశాడు. ఓంకార్ ఈచెక్కులపై ఉన్న పేర్లను పోలిన పేర్లున్న ఇతర వ్యక్తులను గుర్తించి ..వారి ఖాతాల్లో చెక్కులు డిపాజిట్ చేయించారు. వారినుంచి నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని నలుగురూ పంచుకుంటూ వచ్చారు.

## ఐదేళ్ల తర్వాత చిన్నాన్న గుర్తొచ్చారా..?

### వివేకాను చంపిందెవరో దేవుడికి తెలుసు

### నాన్నను చంపిన వారిని మీరు పక్కనే ఉంచుకున్నారు

### సిఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన సునీత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన ప్రసంగంలో చెల్లెళ్ల ప్రస్తావన తీసుకువచ్చిన విషయం తెలిసిందే. వివేకా హత్య కేసులో తనపై బురద చల్లేవారికి చెల్లెళ్లు ఉపయోగపడుతున్నారని వ్యాఖ్యానించారు. దీనిపై వివేకా కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీతారెడ్డి ఘాటుగా స్పందించారు. చిన్నాన్న చావు వెనుక ఉన్న కుట్రను ఇంత వరకు నిర్ధారించలేదని అన్నారు. చిన్నాన్న కుమార్తె పైనే నిందలు వేయడం న్యాయమా? అని ప్రశ్నించారు. చెల్లి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉంటే అన్నగా మీ బాధ్యత ఏంటీ? అని సునీత సిఎం జగన్‌ను ప్రశ్నించారు. తిరిగి నా పైనే కేసులు పెట్టడం న్యాయమా? అని నిలదీశారు. 'ఇప్పుడు ఎన్నికలు రావడంతో చిన్నాన్న గుర్తుకు వచ్చారా? చిన్నాన్న చనిపోయి ఐదేళ్లవుతోంది. ఐదేళ్లుగా మీ ప్రభుత్వమే ఉన్నా ఏం చేశారు? మీరు ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడటం సరికాదు. మీరు చేయాల్సిన పని సరిగా చేయనందునే నేను బయటికి రావాల్సిన వచ్చింది, నేను చెప్పేదంతా నిజం... మీరు కూడా ఇలాగే చెప్పగలరా? అని ప్రశ్నించారు. గతంలోనే మీరే సిబిఐ విచారణ కోరారు.... ఆ తర్వాత మీరే వద్దన్నారు. మీ పేరు బయటికి వస్తుందనే సిబిఐ విచారణ కోరట్లేదా? నిందితుడిని పక్కనబెట్టుకుని, అతడికి ఓటు వేయాలని కోరుతున్నారు. అతుడు నిందితుడు అని సిబిఐ చెబుతున్నా, మీరు అతడికి ఓటు వేయాలని కోరతున్నారు. మీ చిన్నాన్నను చంపిన వ్యక్తికి ఓటు వేయాలని అడగడం మీకు తప్పుగా అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నా కూడా చిన్నాన్న గుర్తుకు రాలేదు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో సానుభూతి కోసమే చిన్నాన్నను తెరపైకి తీసుకువస్తున్నారు. నేను పోరాడేది న్యాయం కోసం... మీరు పోరాడేది పదవులు కోసం. ఈ సందర్భంగా, హంతకులకు ఓటు వేయొద్దని ప్రజలను కోరుతున్నానని పేర్కొన్నారు. పదవులు ఆశించి రాకీయాలు చేస్తున్నట్లు నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఐదేళ్ల పాటు చెల్లెలు గుర్తుకు రాలేదా? నాకు న్యాయం కావాలి అని నేను ఎలుగెత్తుతుంటే, మీరు రాజకీయాలకు వాడుకుంటున్నారు. అన్నీ మరిచిపోయి ఓటు అడిగేందుకు మీకు మనసెలా అంగీకరిస్తుంది? హత్య చేసిన వారితో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. హత్య చేసిన, చేయించిన వారితో తిరుగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి అని సునీత తీవ్రవ్యాఖ్యలు చేశారు.

## ఆ నలుగురిపై ఆచితూచి అడుగులు

### హాట్ సీట్‌గా ఖమ్మం, వరంగల్, కరీంనగర్

### హైదరాబాద్‌పై కూడా ప్రత్యేక దృష్టి

### మార్చి 31న మరోమారు సిఇసి సమావేశం

### టిపిసిసి చేతులెత్తేసింది.. బాధ్యత తీసుకొన్న ఎఐసిసి

**హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త:** పార్లమెంటు దిగువసభ ఎన్నికల బరిలో నిలిపే 13 నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక జరిగినా, ఇంకా నాలుగు నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక పీటముడి విప్పేందుకు ఆదివారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి మరోమారు భేటి కానున్నది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలను బలమైన అభ్యర్థులు నాకంటే నాకు అంటూ పోటీ పడుతుండటంతో అభ్యర్థుల ఎంపిక బాధ్యతను టిపిసిసి పూర్తిగా అదిష్ఠాన నిర్ణయంకు వదిలేసింది. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోమారు ఫ్లాష్ సర్వే చేపట్టి నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మంట్ల నాయకుల అభిప్రాయలను పరిగణలోకి తీసుకొని అభ్యర్థుల పేర్లను ప్రకటించడానికి కసరత్తు ప్రారంభించింది. శుక్ర, శనివారాల్లో ఫ్లాష్ సర్వే అదిష్ఠాంన చేసే అవకాశం ఉందని తెలియడంతో ఈ నాలుగు నియోజకవర్గాలలో టికెట్లు ఆశించేవారు అనిశ్చితికి గురువుతున్నారు.

ఖమ్మం, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలపై పీటముడి విప్పేందుకు సర్వే, అభిప్రాయసేరణ ఆధారపడాలని అదిష్ఠానం నిర్ణయించింది. ఖమ్మం లోక్‌సభ స్థానంకు విపరీతమైన పోటీ ఉంది. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రలకు సంబందించిన నలుగురు ప్రముఖులు పోటీ పడుతుంటే స్థానిక కాంగ్రెస్ నాయకులు మరో ఇద్దరు మొత్తం ఆరుగురు పోటీ పడుతున్నారు. మాజీ పిసిసి వి.హనుమంతరావు టికెట్ లభించదని వెనక్కి తగ్గారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, ఆయన వియ్యంకుడు రఘురామిరెడ్డి ఒకే ఇంటి నుంచి బావాబామ్మర్దులు పోటీపడుతుండగా, ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క సతీమణి నందిని, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కుమారుడు యుగంధర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు రాజేంద్ర ప్రసాద్, లోకేశ్‌యాదవ్ ఖమ్మం లోక్‌సభ స్థానం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు.

కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయడానికి వెలిచాల రవీందర్‌రావు, ముల్కనూర్ సొసైటీ అధినేత మాజీ హుస్నాబాద్ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి టికెట్ కోసం పోటిపడుతుంటే మధ్యలో చింతపండు నవీన్ ఎలియాస్ తీన్మార్ మల్లన్న కూడా టికెట్టు కావాలని పట్టుబడుతున్నారు. వరంగల్ బరిలో నిలవడానికి దొమ్మాటి సాంబయ్యపేరును రాష్ట్ర నాయకత్వం ప్రతిపాదించిన సిటింగ్ ఎంపి పసునూరి దయాకర్ సహా పరంజ్యోతి, నెమిండ్ల శ్రీనివాస్‌పేర్లను తీసుకొని ఫ్లాఫ్ సర్వే చేయాలని అదిష్ఠానం భావిస్తున్నది.

హైదరాబాద్ నుంచి టెన్నీస్ క్రీడాకారిణి సానియామిర్జా పేరు తెరపైకి తీసుకొచ్చారు. షహనాజ్ ,మస్కతీ అలీ పేర్లు కూడా పరిశీలిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం పదిలంగా ఉండాలంటే ఎంఐఎం మద్దతు అవసరం అని రాష్ట్రపార్టీ భావిస్తున్నా ఏఐసిసి మాత్రం సానియామిర్జాను బరిలో దింపి అక్కడ కూడా సత్తా చాటాలని ఎంచుకుంటున్నారు.

## కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బంది పెట్టడానికే ఫ్రీజింగ్

### ఎఐసిసి మీడియా ఇన్‌చార్జి సుజాత పాల్

**హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త:** ప్రజలు కాంగ్రెస్ వైపు మద్దతు చూపడంతో కాంగ్రెస్‌ను ఆర్థికంగా కుంగతీయడానికి ఆదాయపన్ను కట్టులేదని అకౌంట్స్‌సీజ్ చేశారని ఏఐసిసి మీడియా ఇంచార్జీ సుజాతపాల్ విమర్శించారు. గాంధీభవన్‌లో ఆమె మాట్లాడుతూ ఐటిసిబిఐలను దుర్వినియోగం చేస్తున్నారని పాల్ ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపిలు 14లక్షల నగదు ఇచ్చినందుకు 106శాతం పెనాల్టీ వేశారని దుయ్యబట్టారు. చందాలు బిజెపికి ఇవ్వండి దందాలు చేసుకోండి అన్నట్లు మోడీ పాలన తీరు ఉందని దుయ్యబట్టారు. బిజెపికి 419 బోగస్ కంపెనీల నుంచి చందాలు వచ్చాయని ఆరోపించారు. 3,84,800కోట్లు కాంట్రాక్టర్ల పనులు ఇప్పించి 2004కోట్ల వాటి నుంచి పొందారని అన్నారు 38గ్రూపులు 179 ప్రాజెక్ట పనులు అప్పగించారని ఆమె తెలిపారు. ఇడి ఐటి దాడులు చేయించి చందాలు వసూలు చేసుకుంటున్నారు అని ఆమె ఆరోపించారు.

## నేషనల్ మేనిఫెస్టో ప్రచార కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి "ప్రజల ముంగిట్లో జాతీయ మేనిఫెస్టో" ప్రచారకమిటి తెలంగాణ ఐటి ఇండస్ట్రీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును చైర్మన్‌గా ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో కన్వీనర్‌గా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, మెంబర్లుగా టిపిసిసి మేధావుల కమిటీచైర్మన్ శ్యామ్‌మోహన్, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్‌రావు, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ రాయబరీ డా. బిఎం వినోద్‌కుమార్, పిసిసి అధికార ప్రతినిధి మహ్మద్ రియాజ్ ఐఎన్‌టియుసి స్టేట్ సెక్రటరీ జనక్ ప్రసాద్‌లను నియమిస్తూఉత్తర్వులు జారీచేశారు.

## కెసిఆర్ ఎవరినీ నమ్మలేదు.. అందుకే ఫోన్ ట్యాపింగ్

### సిఎం రేవంత్ సిబిఐ విచారణ జరిపించాలి: బిజెపి ఎంపి లక్ష్మణ్



గురువారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించినా ఆ పార్టీ నేతలు అహంకారాన్ని వీడటం లేదని బీజేపీ ఎండి లక్ష్మణ్ విమర్శించారు. నియంతృత్వంతో వ్యవహరించే వారు ఎవరినీ నమ్మరనీ, అందుకే కేసీఆర్ తమ సొంత పార్టీ నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేయించారని వ్యాఖ్యానించారు. గురువారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో హార్డ్ డిస్క్‌లు, సమాచారాన్ని ధ్వంసం చేశారు.

దీనికి కేసీఆర్, కేటీఆర్ మూలకారకులని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిజాలు బయటికి రావాలంటే దీనిపై సీబీఐ విచారణను సీఎం రేవంత్ కోరాలని సూచించారు. మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందనీ, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిలో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయముందని స్పష్టం చేశారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కదలలేదనీ, సచివాలయానికి ఒక్కసారి కూడా రాని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్‌యేనని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ పథకంలో స్కామ్‌లు చేశారు, కమీషన్లు తీసుకున్నారు, ప్రశ్నించే వారిని బెదిరింపులకు పాల్పడ్డారు, నియంతృత్వ పోకడలతో రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అడ్డం పెట్టుకుని ఇందులో భాగస్వాములైన కొంత మంది పోలీసు అధికారులు భారీ అవినీతికి పాల్పడ్డారనీ, ఈ విషయాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయనీ, ఈ విషయంలో నిందితులు ఎవరైనా శిక్షించాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## పెండింగ్‌లో ఉన్న బిల్లులు

### తక్షణమే ఇ-కుబేర్‌లో మంజూరు చేయాలి

### ప్రభుత్వానికి పిఆర్‌టియు తెలంగాణ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దాదాపు రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు రావల్సిన టీఎస్‌జీఎల్ఐ మెచ్యూరిటీ, సరెండర్ బిల్స్, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ లోన్లు మొదలైన బిల్లులు ఈ కుబేర్‌లో రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యంగా టీఎస్‌జీఎల్ఐ మెచ్యూరిటీ అయి కూడా దాదాపు రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నాయని.. అయినప్పటికీ ఇంత వరకు ఎలాంటి చెల్లింపులు లేక ఉపాధ్యాయులు వారి వ్యక్తిగత అవసరాలు మరియు పిల్లల వివాహాలు, హాస్పిటల్ ఖర్చులకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావు ఉపాధ్యాయులకు తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఆర్‌సీ ఎరియర్స్ 18 నెలలుగానూ కేవలం మూడు నెలలు మాత్రమే చెల్లించారని తెలిపారు. రెండు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఉపాధ్యాయుల బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించకపోతే ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారని చెన్నయ్య, భిక్షం గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలన్నారు.

## దానం నాగేందర్ 'అనర్హత'పై స్పీకర్‌కు ఆదేశం ఇవ్వలేం: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** బిఆర్ఎస్ బి ఫామ్‌పై ఎమ్మెల్యేగా గెలిచి... మళ్లీ కాంగ్రెస్ పార్టీ బిఫామ్‌పై ఎంపీగా బరిలో దిగుతున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. గురువారంనాడు హైకోర్టులో ఈ పిటీషన్‌పై విచారణ కొనసాగింది. వాదనలు విన్న న్యాయమూర్తి భిన్నంగా స్పందించారు. అనర్హత వేటు వేయాలని బీఫాం ఇచ్చిన బిఆర్ఎస్ అడగకుండా ఓటు వేసిన మీరెందుకు అడుగుతున్నారని పిటీషన్ వేసిన రాజు యాదవ్‌ను ప్రశ్నించారు. దానం నాగేందర్ పార్టీ మార్పుపై బీఫాం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీకి అభ్యంతరం ఉండాలి కానీ ఓటర్‌గా ఉండి మీరు పిటీషన్ వెయ్యడం ఏంటన్న హైకోర్టు ప్రశ్నించింది. అనర్హతవేటు వేయాలని తాము అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి ఆదేశం ఇవ్వలేమని తేల్చి చెప్పింది.

## కాళేశ్వరం కేసు ఏప్రిల్‌కు వాయిదా

**హైదరాబాద్, మార్చి28,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పై హైకోర్టులో విచారణ ఏప్రిల్‌కు వాయిదా వేశారు. హైకోర్టు పార్టీ ఇన్‌పర్సన్‌కు అనుమతి ఇవ్వలేదు. కాళేశ్వరంపై కెపాల్ కూడా మరో పిటీషన్ దాఖలు చేశారు. కాళేశ్వరంపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విచారణ జరుగుతోంది. మరోవైపు జుడిషయలన కమికూడా వేశామని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఎన్‌డిఎస్‌ఏ కూడా చంద్రశేఖర్ కమిటీతో విచారణజరుపుతోంది. ఏప్రిల్ నాటకి హైకోర్టు సూచించినఅంశంతో రావాల్సి వుంటుంది.

## జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులు

### కార్యాచరణ రూపొందిస్తున్న ప్రభుత్వం

### ఆధార్ సంఖ్య తరహాలో స్మార్ట్ కార్డు

### ఎన్నికల కోడ్ ముగియగానే ప్రకటన

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ప్రభుత్వం అందజేయనుంది. దీనికి సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తోంది. ఆధార్ కార్డు సంఖ్య తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ సంఖ్యతో కూడిన కార్డులను అందజేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈమేరకు రాష్ట్ర ప్రజల హెల్త్ ప్రొఫైల్ ఎలా ఉండాలి ? వారికి సంబంధించిన సర్వేలో ఏ వివరాలు సేకరించాలి ? ఏ ఏజ్ గ్రూపు వారి నుంచి ఆరోగ్య వివరాలు సేకరించాలి అనే అంశాలపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఏ వైద్యుడిని సంప్రదించినా వారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులను రూపొందించనున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం హెల్త్ సర్వే పేరిట రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వివరాలను సేకరించింది. అయితే, ఆ వివరాలను 50 ఏళ్ల పై బడిన వారికి మాత్రమే పరిమితం చేసింది. వీరికి ఏయే వ్యాధులు ఉన్నాయి ? వారికి ఏ ఔషధాలు అవసరం అనే వివరాలను సేకరించి ప్రభుత్వం ఉచితంగా మందులను సైతం పంపిణీ చేసింది.

## జెఇఇ మెయిన్-2024 తుదివిడత పరీక్షల నిర్వహణ

### త్వరలో అడ్మిట్ కార్డులు జారీ: ఎన్‌టిఎ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలో జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2024 తుది విడత పరీక్షలకి సంబంధించిన పరీక్షల నిర్వహణ నగరాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఫైనల్ చేసింది. జేఈఈ మెయిన్-2024 తుది విడత పరీక్షలు ఏప్రిల్ 4, 5, 6, 8, 9 తేదిల్లో పేపర్-1 పరీక్షను, ఏప్రల్ 12న పేపర్-2ను నిర్వహించనున్నారు. తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలను దేశంలో ఏ ఏ నగరాల్లో నిర్వహిస్తున్నారనేది ఎన్‌టీఏ ఫైనల్ చేసింది. అభ్యర్థులకు తమకు దగ్గరలో ఉన్న నగరాలు ఏమిటనేది తెలుసుకోవచ్చని పేర్కొంది. త్వరలోనే అడ్మిట్ కార్డులను జారీ చేయనున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

కేవలం అభ్యర్థులకు పరీక్షల నగరాలను తెలియజేడానికి ప్రకటించినట్టు తెలిపింది. మొత్తం 319 నగరాల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. వాటిలో 22 నగరాలు విదేశాల్లో ఉన్నట్టు ఎన్‌టీఏ పేర్కొంది. ఇప్పటికే జేఈఈ మెయిన్-2024 మొదటి విడతను జనవరిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. జూన్‌లో జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహించనున్నారు.

## న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొస్తున్నారు

### సిజెఐకి 600 మంది లాయర్ల లేఖ



**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ప్రముఖ న్యాయవాదులు హరీశ్ సాల్వే, పింకీ ఆనంద్ సహా 600 మందికిపైగా లాయర్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. 'పొలిటికల్ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూప్‌లు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. న్యాయపరమైన ప్రక్రియలను ప్రభావితం చేసి, కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఇందుకోసం వారు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు న్యాస్థానాల కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈ మధ్య కొందరు న్యాయవాదులు పగలు రాజకీయ నాయకులను సమర్థించడం, రాత్రి మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేయడం వంటి అంశాలు బాధాకరం' అని లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. 'రాజకీయ నాయకులు కొందరిపై అవినీతి ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వారినే కోర్టుల్లో సమర్థించడం వింతగా ఉంది. కోర్టు నిర్ణయాలు తమకు అనుకూలంగా రాకపోతే వెంటనే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ముంబై లీలావతి హాస్పిటల్ ట్రస్టీ బృందం


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం ముంబై లీలావతి హాస్పిటల్ ట్రస్టీ బృందం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసింది. లీలావతి హాస్పిటల్ ట్రస్టీ ప్రశాంత్ మెహతా ఆధ్వర్యంలోని బృందం ముఖ్యమంత్రిని కలిసింది. అంతకు ముందు ఫ్రాన్స్ రాయబారి థియరీ మాథౌ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయన సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

## జనగామ ఎసిపి దామోదర్‌రెడ్డిపై బదలీ వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** జనగామ జిల్లా ఏసీపీ దామోదర్‌రెడ్డిపై బదలీ వేటుపడింది. ఈనెల 23న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంగించి పాల్గొన్నారని ఎన్నికల సంఘానికి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదుపై విచారణ జరిపిన అనంతరం ఏసీపీ మహేందర్‌రెడ్డిని డీజీపి ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. నెలన్నర వ్యవధిలోనే బదిలీ వేటు పడటం చర్చనీయాంశమైంది

## 12 పరుగుల తేడాతో రాయల్స్ గెలుపు

### పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్



**జైపూర్, మార్చి 28:** ఐపిఎల్ కొత్తసీజన్‌లో రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీకేపిటల్స్ మధ్యజరిగిన తొమ్మిదవ మ్యాచ్‌లో చివరివరకూపోరాడినా ఢిల్లీకేపిటల్స్‌కు విజయం దక్కలేదు. 12 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఢిల్లీకేపిటల్స్ ఐదు వికెట్ల నష్టానికి 173 పరుగులు మాత్రమే చేసింది. దీనితో రాయల్స్ 12పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీకేపిటల్‌ఖ్కస జట్టులో డేవిడ్ వార్నర్ 49, స్టబ్స్ 44 పరుగులు చేసి కొంతమేర జట్టును ఆదుకున్నారు. మిగిలిన బ్యాటర్లందరూ విఫలం అయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో బర్గర్, చాహల్ తలో రెండు వికెట్లుతీసారు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలోఐదు వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. రియాన్‌పరాగ్ 45 బంతుల్లో ఏడు ఫోర్లు, ఆరు సిక్స్‌లతో 84 పరుగులుచేసి విశ్వరూపం చూపించాడు. అశ్విన్ 29, ధ్రువ్‌జురెల్ 20 పరుగులుచేసారు. ఢిల్లీ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ముకేష్‌కుమార్, అన్రిచ్‌నోర్జే, అక్షర్, కుల్దీప్ యాదవ్‌లు తలొక వికెట్‌తీసారు. సూపర్ ఇన్నింగ్స్‌కు బౌలర్ల పట్టుదల తోడు కావడంతో సంజూశాంసన్‌సేన రెండో విక్టరీ నమోదుచేసింది. హోరాహోరీపోరులో 12 పరుగుల తేడాతో ఢిల్లీకేపిటల్స్‌ను చిత్తుచేసింది. టిట్సన్‌స్టబ్స్ 44 పరుగులుచేసిచివరిదాకా పోరాడినా ఢిల్లీని గెలిపించలేకపోయాడు. దాంతో 16వ సీజన్‌మాదిరిగానే ఈసారి కూడా ఢిల్లీ ఓటమి బాటలో కొనసాగుతోంది. నిర్దేశించిన 186 పరుగుల్లో ఢిల్లీకి బోణి సజావుగానే సాగింది. ఆ తర్వాత తడబడింది. పవర్‌ప్లేలో బర్గర్ విజృంభణతో 30 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయింది.

ఒకే ఓవర్‌లో వరుస బంతుల్లో మిచెల్‌మార్ష్23, రికీ భూయి లను బర్గర్ వెనక్కిపంపించాడు. అక్కడినుంచి కెప్టెన్ రిషబ్‌పంత్ 28 ఓపెనర్ డేవిడ్ వార్నర్ 49 పరుగులుచేసారు. అయితే ఆవేశ్‌ఖాన్ ఓవర్‌లో సందీప్‌శర్మ సూపర్‌క్యాచ్‌తో వార్నర్ పెవిలియన్‌చేరాడు. తర్వాత చాహల్ తన స్పిన్ ఉచ్చులో పంత్ పోరెల్‌ను పడేశాడు. అప్పటికే 122పరుగులకే ఐదు వికెట్లు పడిన ఢిల్లీ ఓటమి అంచున నిలిచింది. ఆదశలో స్టబ్స్ 44 పరుగులుచేసి సిక్సర్లతో కొంత ఆశలు రేపాడు. చివరిలో సందీప్‌శర్మవేసిన 19వ ఓవర్‌లో స్టబ్స్ తొలిబంతికి సిక్స్, రెండో బంతికి ఫోర్ బాదాడు. చివరి బంతికి అక్షర్‌పటేల్ 15 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రరెండుపరుగులే తీసాడు. దాంతో చివరి ఓవర్‌లో 17 పరుగులు అవసరం అయ్యాయి. ఆవేశ్‌ఖాన్ కేవలం నాలుగు రన్స్ ఇవ్వడంతో ఢిల్లీకి ఓటమి తప్పలేదు. రాజస్థాన్ జట్టు సొంతమైదానంలో భారీ స్కోరుచేసింది. ఢిల్లీపేసర్ల ధాటికి టాపార్డర్ విఫలం అయినా మిడిలార్డర్ అండతో నిలిచింది. రియాన్‌పరాగ్ 85 రుగులతో నాటౌట్‌గా నిలిచి రెండో అర్థసెంచరీని కూడా నమోదుచేసాడు. అశ్విన్ 25 పరుగులుచేసాడు. చివరిలో హెట్‌మెయిర్ 14పరుగులచేసి విధ్వంసం సృష్టించాడు.

## నిజామాబాద్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి



జీవన్‌రెడ్డి (ఫైల్)

### 45 యేళ్లుగా రాజకీయాల్లో అలుపెరుగని ప్రజానాయకుడు

### పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల మధ్యనే

### ఎంపి అభ్యర్థిగా ప్రకటించగానే కార్యకర్తల్లో ఉత్సాహం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తాటిపర్తి జీవన్‌రెడ్డి పేరు ఖరారు చేసింది. రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ నేత రాజకీయాల్లో 45 యేళ్లుగా అలుపెరుగని ప్రజా నాయకుడు, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తనకు తానే సాటి అని చెప్పవచ్చు. జీవన్‌రెడ్డి 1951 జనవరి 5న పెగడపల్లి మండలం బతికెపల్లికి చెందిన తాటిపర్తి రాంచందర్‌రెడ్డి-చంద్రవ్వలకు మొదటి సంతానం. జీవన్‌రెడ్డి భార్య అహల్యాదేవి వీరికి ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు రాంచంద్రారెడ్డి, బాలకృష్ణారెడ్డి, చంద్రకృష్ణారెడ్డి. మొదట న్యాయవాది వృత్తిలో కొనసాగుతూనే 1977 రాజకీయాల్లోకి వచ్చి 1980లో మల్యాల సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1983లో ఎన్టీరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 1985లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 1989లోకాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. 1994లో ఓటమిపాలైన 1996 ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. 1999, 2004లో ఎమ్మెల్యే గా ఎన్నికై రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గం లో రెండుసార్లు రోడ్లు, భవనాల శాఖమంత్రిగా పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో రెండుసార్లు పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలయ్యారు. ఉద్యమంలో పాల్గొంటూ తెలంగాణ సాధనకై తన వంతు కృషి చేయడంతో పాటు ధర్నా, రాస్తారోకోలో పాల్గొని జైలు వరకు వెళ్లివచ్చాడు. 2019 నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతు న్నారు. కాగా 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని తెలుపగా నాకు వద్దు ఓడిపోయాక మంత్రి పదవి ఎందుకని తిరస్కరించారు. దీంతో పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించింది. తన తండ్రి తాటిపర్తి రాంచందర్‌రెడ్డి న్యాయవాదిగా వృత్తిలో ఉన్నప్పుడు చేయించిన కట్టె కుర్చిలోనే నేటికి కూర్చుంటున్నారు.

ఈ మధ్యకాలంలో తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న సీక్వెల్ అంటే టిల్లు స్క్వేర్ అని చెప్పవచ్చు.. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటించిన డీజే టిల్లు ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఈచిత్రం యువత, సినీప్రియుల్లో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.. దీంతో ఈచిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న టిల్లు స్క్వేర్.. పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రానికి సిద్ధ జొన్నలగడడ కథనం, సంభాషణలు అందించారు.. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఈనెల 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో సిద్ధు జొన్నలగడ్డ గురువారం మీడియాతో మాట్లాడారు.



# థియేటర్లలో నవ్వులు పూయిస్తుంది..

**డీజే టిల్లు లాంటి భారీ విజయానికి సీక్వెల్‌గా వస్తున్న సినిమా కదా... ఏమైనా ఒత్తిడి ఉందా?**

డీజే టిల్లు సమయంలో ప్రేక్షకుల్లో అంచనాల్లేవు.. హీరో పాత్ర ఎలా ఉంటుంది అనేది ముందు తెలీదు.. అందుకే ఆ పాత్రను చూసి ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అయ్యారు. ఇపుడు అదే పాత్రతో మరోసారి మ్యాజిక్ చేయాల్సి రావటంతో కాస్త ఒత్తిడి సహజం.. అయితే ఒత్తిడిని జయించి మెరుగైన అవుట్‌పుట్‌ను అందించటానికి కృషిచేశాం.

**ఈ సీక్వెల్ పాత్రకి కొనసాగింపుగా ఉంటుందా? లేక కథకు కొనసాగింపుగా ఉంటుందా?**

రెండింటికీ కొనసాగింపుగా ఉంటుంది.. పాత్ర కొనసాగింపు పూర్తిస్థాయిలో ఉంటుంది. కథ కొనసాగింపు కూడ కొంత ఉంటుంది కానీ.. అది పాత కథను గుర్తుచేస్తూ కొత్త అనుభూతిని ఇస్తుంది.. టిల్లు పాత్ర కూడ సీక్వెల్‌లో ఇంకా ఎక్కువ ఎనర్జిటిక్‌గా ఉంటుంది.. ఎందుకంటే ఈసారి ఇంకా పెత్త సమస్యలో ఇరుక్కుంటాడు.. ఆ సమస్య ఏంటి అనేది ఇపుడు చెప్పను.. థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేస్తారు.. చాలా సర్‌ప్రైజ్‌లు, షాక్‌లు ఉంటాయి.. సినిమా అంతా నవ్వుకుంటూనే ఉంటారు. టిల్లు ఎక్కడా నవ్వడు.. కానీ అందరినీ ఫుల్‌గా నవ్విస్తాడు.

**మీకు అనుపమ లాంటి స్టార్ హీరోయిన్ తోడయ్యారు?**

కథలో ఏ పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత ఆ పాత్రకు ఉంటుంది.. డీజే టిల్లులో కూడా హీరో, హీరోయిన్ రెండు పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. ఇపుడు టిల్లు స్క్వేర్ కూడ అలాగే ఉంటుంది. హీరో పాత్ర లేకపోతే హీరోయిన్ పాత్ర పండదు..హీరోయిన్ పాత్ర లేకపోతే హీరో పాత్ర ఉండదు.

**త్రివిక్రమ్ ఏమైనా సూచనలు చేశారా?**

ఆయనకు సినిమాల్లో ఎంతో అనుభవం ఉంది.. అలాగే ఎన్నో పుస్తకాలూ చదివిన నాలెడ్జ్,. ఆయన లా నాలెడ్జ్ సంపాదించటం అంత తేలికైన విషయం కాదు. త్రివిక్రమ్‌గారి సలహాలు, సూచనలు కచ్చితంగా సినిమాకు హెల్ప్ అవుతాయి. అయితే ఆయన ఎపుడూ కథలో మార్పులు చెప్పలేదు. ఈ భాగం ఇంకా మెరుగ్గా రాస్తే బాగుంటుంది వంటి సలహాలు ఇచ్చేవారు.

**పార్ట్ 3 కూడా ఉంటుందా?**

సీక్వెల్ అనుకున్నపుడు లక్కీగా ఒక మంచి కథ తట్టింది.. అలాగే పార్ట్3కి కూడా జరుగుతుందేమో చూడాలి.. రెండు మూడు ఐడియాస్ ఉన్నాయి. చూడాలి ఏమవుతుందో. అయితే టిల్లు-3 కంటే ముందుగా మరో విభిన్న కథ రాసే ఆలోచనలో ఉన్నాను. ప్రస్తుతం నా దృష్టి అంతా టిల్లు స్క్వేర్ పైనే ఉంది.

**అసలు డీజే టిల్లు పాత్ర ఎలా పుట్టింది?**

టిల్లు పాత్ర నా ఆలోచనలు, నేను చూసిన అనుభవాల నుంచి పుట్టింది. టిల్లుకి, నాకు ఒక్కటే తేడా.. టిల్లు తన మనసులో ఉన్నవన్నీ బయటకు అంటాడు. నేను మనసులో అనుకుంటాను అంతే తేడా.

# 'సముద్రుడు' ట్రైలర్



శ్రీ రత్న ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్,అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్‌న నారదాసి దర్శకత్వంలో బదావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సముద్రుడు.. అన్ని కార్యక్రమా లు పూర్తిచేసుకుని విడుదలకు సిద్దమైంది.. ఈ నేపథ్యంలో గురు వారం ఫిల్మ్‌ఛాంబర్‌లో చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. తలకోన ప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, దర్శకులు సముద్ర, ప్రముఖ నిర్మాతలు రామ సత్య నారాయణ, ముత్యాల రాందాస్, పీపుల్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాసుల శ్రీధర్, చిత్రకో ప్రొడ్యూసర్స్ జ్ఞానేశ్వర్, పసోములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు నగేష్ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవితాలన ప్రతిభింబిస్తూ రూపొందించిన చిత్రమన్నారు. సముద్రమే వారి జీవనాధారం అని..వారి మనోవేదన ఈచిత్రం అన్నారు. హీరో రమాకాంత్ మాట్లాడుతూ, ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.



న్యూ ఫొటో లుక్: ఖుషీకపూర్

# సమ్మర్ మొత్తం ఎంజాయ్ చేస్తారు..

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు పరశురామ్ పెట్ల పాల్గొన్నారు.. ప్రేక్షకుల సందడి మధ్య ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల చేశారు.. దర్శకుడు పరశురామ్ పెట్ల మాట్లాడుతూ, ఈసినిమా గురించి నేను ఒక్కటే చెప్పాలనుకుంటున్నానని, ఈసినిమాను హీరో విజయ్ దేవర కొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌న ప్రతి తెలుగుప్రేక్షకుడు , ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్లపాటు గుర్తుంచు కుంటారని అన్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న థియేటర్స్‌లో హాయిగా చూడండి అని అన్నారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఫ్యామిలీ స్టార్ సినిమా గురంచి ఈ మధ్య చిన్న హింట్ ఇచ్చానని, తన కుటుంబాన్ని పైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తి ఫ్యామిలీ స్టార్ అని చెప్పటమే ఈ సినిమా కథాంశం అని అన్నారు. మీలోనూ ఫ్యామిలీ స్టార్స్ ఉంటారని చెప్పారు. ఈ సమ్మర్‌లో ఈ సినిమా ఆకట్టుకుంటందన్నారు.. 21 ఏళ్ల కిందట ఏప్రిల్ 5న దిల్ సినిమాతో నేను నిర్మాతగా దిల్‌రాజుగా మారానని, ఇపుడు 21 ఏళ్ల తర్వాత అదే రోజున ఫ్యామిలీ స్టార్ సినిమా రిలీజ్ అవుతుం దన్నారు.. అందరినీ ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేస్తుందని తెలిపారు..



ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. వాసు వర్మ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




# శర్వానంద్ 'మనమే'.. పాట



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ ల్యాండ్ మార్క్ 35వ చిత్రం 'మనమే'. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరి స్తున్నారు. కృతి ప్రసాద్, ఫణి వర్మ, ఎగ్జిక్యూటివ్ నిర్మా తలు. ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహ రిస్తున్నారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్, ఇక నా మాట.ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ రీసెంట్ అల్బమ్స్ ఖుషి, హాయ్ నాన్న బ్లాక్‌బస్టర్లుగా కావటంతో టాప్ ఫామ్‌లో ఉన్నారు. లండన్‌లోని అందమైన లొకేషన్స్‌లో విష్ణు శర్మ, జ్ఞాన శేఖర్ విఎస్ లావిష్‌గా చిత్రీకరించారు.. శర్వానంద్ గ్రేస్‌ఫుల్,స్టైలిష్ మూవ్‌లు చూడటానికి ట్రీట్‌గా ఉన్నాయి. యూనిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రంలో చైల్డ్ ఆర్టిస్టు విక్రమ్ ఆదిత్య కూడ కీలకపాత్రలోనటిస్తున్నాడు. త్వరలోనే ఈసినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు.

# 'శశివదనే' నుంచి సాంగ్



గోదారి అటు వైపో... నాదారి ఇటు వైపో.. అంటూ అమ్మాయిని చూసి మన హీరో పాట పాడేస్తున్నాడు.. మనసు పడ్డ అమ్మాయి కన్పించకపోతే అబ్బాయి మనసు ఎలా ప్రశ్నలతో నిండిపోతుందో.. ఈ పాట వింటే అర్థమవు తుంది.. అమ్మాయి కోసం వెతికే అబ్బాయి అన్వేషణ తెలుసుకోవాలంటే శశివదనే సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్... రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా నటిస్తున్న ఈచిత్రం గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ , అభిలాష్ రెడ్డి గోడల నిర్మిస్తున్నా రు.. గోదావరి నేపథ్యలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈసినిమాకు సాయిమోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 19న ఈచిత్రాన్ని భారీఎత్తున విడుదల చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి గోదారి అటు వైపో.. పాటను మేకర్స్ విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తూ పాడిన ఈ పాటను కిట్టు విస్సా ప్రగడ రాశారు.. శరవణన్ వాసుదేవన్ సంగీతం అందిస్తున్న ఈచిత్రానికి అనుదీప్ దేవ్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

# ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గదు

యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం టిల్లు స్క్వేర్.. గతంలో వచ్చిన డీజే టిల్లుకు ఇది సీక్వెన్స్ అనే విషయం తెలిసిందే. ఈచిత్రం మార్చి 29 ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ కొల్లి, బొమ్మరిల్లు భాస్కర్,. వెంకీ అట్లూరి, నీరజ కోన తదితరులు హాజరయ్యారు.. హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రానికి మంచి టీం దొరికిందని అన్నారు., ఈజర్నీలో అందరం మంచి స్నేహి తుల మయ్యామని తెలిపారు. ఈసినిమా అన్ని పాత్రాలు చాలా బాగుంటాయని ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేసేలా ఉంటాయన్నారు. డీజే టిల్లు అనేది యువతను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా అని, కానీ సినిమా విడుదలైన తర్వాత కుటుంబ ప్రేక్షకులు అందునా ముఖ్యంగా మహి ళలకు , చిన్నపిల్లలు టిల్లు పాత్ర బాగా నచ్చటం మమ్మల్ని ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఈసినిమా



లో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అన్నారు. మా నిర్మాత నాగవంశీగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. మాకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, ఖర్చు విషయంలో ఏమాత్రం వెనుకాడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. మాకుఅండగా నిలిచిన చినబాబు, త్రివిక్రమ్ గార్లకు చాలా చాలా థాంక్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుం టున్నానని, కచ్చితంగా ఈచిత్రం మీకు నచ్చుతుందని తెలిపారు. అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు, పెద్దలకు ధన్యవాదాలు అని, సిద్ధుతో ఈ రెండేళ్ల జర్నీని ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. కార్యక్రమలో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి,బాబీ కొల్లి, బొమ్మరిల్లు భాస్కర్, వెంకీ అట్లూరి, నీరజ కోన తదితరులు యూనిట్‌ను అభినందిస్తూ ఈ చిత్రం పెద్ద సక్సెస్ అందుకోవాలని ఆశీర్వదించారు.

# నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా ప్రారంభం



టాలీవుడ్‌లో నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా పేరుతో ప్రారంభ మైంది.. సీనియర్ జర్నలిస్టు శివ మల్లాల ఈ బ్యానర్ నిర్మాత.. గురువారం శివమ్ మీడియా లోగో, బ్యానర్‌ను ప్రముఖ నటుడు ఆలీ, నిర్మాత, దర్శకులు ప్రవీణా కడియాల, అనిల్ కడియాల చేతులమీదుగా బ్యానర్‌ను ప్రారంభించారు.. ఆలీ మాట్లా డుతూ, శివ నా తమ్ముడు లాంటి వాడని, గత 20ఏళ్లుగా వ్యక్తిగతంగా నాకు ఎంతో సన్నిహితుడు అని అన్నారు చిన్నస్థాయి నుంచి కెరీర్‌ను ప్రారంభించి, ఈ రోజున నిర్మాతగా తన బ్యానర్‌ను స్థాపించి ముందుకు వెళ్లటం ఆనందంగా ఉందన్నారు. అనిల్ కడియాల మాట్లాడుతూ, శివ మాల్లాల తొలి రోజుల్నుంచి మంచి ఫ్రెండ్ అని అన్నారు. ఈ బ్యానర్‌లో మంచి సినిమాలు తీసి విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత ప్రవీణా కడియాల, శివమ్ మీడియా నిర్మాత శివ మల్లాల తదితరులు మాట్లాడారు.

# కన్నడ బ్లాక్‌బస్టర్ 'లవ్ మోక్టైల్ 2' తెలుగులో



కన్నడ బ్లాక్‌బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరరో డార్లింగ్ కృష్ణ నటంచిన లవ్ మోక్టైల్ 2 మూవీ నుంచి 'ఎవరితో పయనం' సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈసినిమాకు నకుల్ అభయాస్కర్ సంగీ తం అందించారు. గురుచరణ్ లిరిక్స్ రాశారు. యోగి సురేష్ అద్భుతంగా ఆలపించారు.. ఈ చిత్రంలో మిలిన నాగరాజ్, అమృత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాస్కర్ ముఖ్యపాత్రలు పోషించారు. తను నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూహీరోగా నటించిన లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2 చిత్రాలతో కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్ సినిమాలుగా నిలిచాయి.. ఇపుడు ఈసినిమాను తెలుగులో కంచి కామాక్షి, కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఎంవిఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈసందర్భం గా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, కన్నడలో బ్లాక్‌బస్టర్ అయిన ఈచిత్రాన్ని వేసవి శెలవుల్లో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్‌బస్టర్ హీరోగా మంచి సినిమాల్లో నటించారని అన్నారు. ఆయన దర్శకత్వం వహిస్తూ నటించిన ఈసినిమాకు సంబంధించిన పాటను విడుదల చేశామని, టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ప్రమోషన్ యాక్టివిటీస్‌తో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపారు. మంచి సినిమాలను ఆదరించటంలో తెలుగు ప్రేక్షకులుఎపుడూ ముందుంటారని అన్నారు. ఈసినిమాను ఆదరించి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ జంటగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో... కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి,మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈ క్రమంలో హీరోయిన్ ఆయుషి పటేల్ మీడియాతో మాట్లాడారు..



# లిప్‌లాక్‌లు వంటివి నచ్చవు..

**కలియుగం పట్టణంలో...సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది.. మల్టిపుల్ షేడ్స్ ఉంటాయి.. రెగ్యులర్ హీరోయిన్ పాత్ర లా ఉండదు. ఒక్కోసీన్‌లో ఒక్కోలా ప్రేక్షకులకు అన్పిస్తుంది.. నా పాత్రకు ఇంటర్వెల్‌లో ఒకలా, క్లైమాక్స్‌లో మరో ఒపీనియన్ వస్తుంది.

**ఈ చిత్రంలో అవకాశం ఎలా వచ్చింది?**

చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే ఇష్టం... నేను పవన్‌కళ్యాణ్ గారి అభిమానిని.. ఆయనలానే ఎదగాలని అనుకునేదాన్ని.. ఈమూవీ నాకు ఓ మేనేజర్ వలన వచ్చింది. ఈమూవీ కోసం వర్క్‌షాప్‌లు చేశాం.. ఆ టైంలోనే హీరో విశ్వతో కలిసి ఎన్నో సీన్స్ గురించి చర్చించుకున్నాం..

**కడపలో షూటింగ్ చేయటం ఎలా అన్పించింది?**

కడపలో అందమైన లొకేషన్స్ చాలా ఉన్నాయి.. అక్కడి ప్రజలు ఎంతో సపోర్ట్ చేశారు..ఎంతో సరదాగా షూట్ చేశాం.. చాలా పార్ట్ అక్కడే షూట్ చేశాం.. కొంత మాత్రం హైదరబాద్‌లో షూట్ చేశాం.

**దర్శకుడు రమాకాంత్‌రెడ్డితో పనిచేయటం?**

రెండు గంటలకు పైగా నాకు కథనఉ నెరేట్ చేశారు.. ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది.. మా దర్శకుడు ఎపుడూ కూడా కట్ చెప్పరు. కట్ చెబితే ఎండ్‌లో వచ్చే ఎక్స్‌ప్రెషన్స్ మిస్ అవుతారు అని కట్ చెప్పరు. మా దర్శకుడు ఎంతో సరదాగా షూటింగ్ చేశారు.. కత ఏం చెప్పారో.. అదే తీశారు. ఆర్‌ఆర్ వల్ల సినిమా మరోస్థాయికి వెళ్లింది.

**మీ తదుపరి చిత్రాల గురించి చెప్పండి?**

కలియుగం పట్టణంలో.. రిలీజ్ కాకముందే నాకు మూడు ప్రాజెక్టుల్లో అవకాశాలు వచ్చాయి.. లిప్‌లాక్, ఎక్స్‌పోజింగ్ వంటివి నాకు నచ్చదు. అందుకే చాఆల సినిమాలు ఒప్పుకోలేదు.. నటనకు ప్రాధాన్యంఉన్న సినిమాలనే ఎంచుకుంటున్నాను.. డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఇండస్ట్రీలోకి రాలేదు. కొన్ని సినిమాలు చేసినా పర్లేదు.. మంచి చిత్రాలు చేయాలని అనుకుంటున్నాను.

# పుచ్చకాయ తింటే వడదెబ్బ తగలదు !



**మార్చి నెల మొదలైందో లేదో ఎండలు మండిపోతున్నాయి. దీంతో అతిదాహం, డీహైడ్రేషన్ ప్రభావానికి గురై మరెన్నో అనారోగ్య చిక్కులనూ ఎదుర్కోవలసి వస్తుంది. ఈ ఇబ్బదిని అధిగమించాలంటే పుచ్చకాయను మించిన పోషకాహారం లేదంటారు వైద్యులు.**

**నీటి శాతం ఎక్కువ :** వేసవిలో అతిపెద్ద సమస్య డీహైడ్రేషన్. శరీరంలో నీటి కొరత వల్ల ఈ ఇబ్బంది ఏర్పడటమే కాదు. వడదెబ్బకు గురయ్యేలానూ చేస్తుంది. అలాకాకూడదంటే రోజూ కనీసం ఓ కప్పు పుచ్చకాయ ముక్కల్ని తింటే సరి. ఎందుకంటే 92 శాతం నీళ్లు, 8 శాతం చక్కెరలతో పాటు ఎలక్ట్రోలైట్స్ కూడా ఉంటాయి. ఇవి వేడిని తట్టుకునే శక్తినిస్తాయి. అలానే తీపి అతిగా తినే అలవాటునీ నియంత్రిస్తాయి.

**.బరువూ తగ్గొచ్చు...** పుచ్చకాయలో విటమిన్ సి, ఎ,లతో పాటు బి1, బి5, బి6.. పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు తగినంతగా లభిస్తాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి. నీరూ, పీచూ ఎక్కువ ఉండటం వల్ల పొట్ట నిండుగా ఉండి.. ఆకలి అదుపులో ఉంటుంది. అందోళన తగ్గుతుంది.

**.. నరాల పనితీరు మెరుగ్గా:** పుచ్చకాయలో విటమిన్ సి తగినంత ఉండి.. శరీరం ఇనుముని గ్రహించడంలో సాయపడుతుంది. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులో ఉంటుంది. పొటాషియం రక్తపోటుని తగ్గించి నరాల పనితీరు మెరుగయేనయలా చేస్తుంది. ఇక, పుచ్చ కాయ లోపల ఎర్రటి రంగుకి కారణమైన లైకోపీన్ గుండె జబ్బులు, క్యాన్సర్ వ్యాధికారకాలను శక్తిమంతంగా అడ్డుకోగలదు.

# లోక రక్షణకై బలైన యేసు

నేడు 'గుడ్‌ఫ్రైడే'. అంటే యేసుప్రభువును సిలువ వేసిన దినం. ప్రపంచవ్యాప్తంగా ప్రభువును సిలువ వేసిన దినాన్ని పురస్కరించుకుని, ఆయనను ఆరాధిస్తారు. సర్వమానవాళి పాపం కోసం ప్రభువు తన పరిశుద్ధరక్తాన్ని సిలువలో కార్చాడు. ఈ సందర్భంగా ప్రభువు సిలువలో పలికిన యేడు మాటలను క్రైస్తవభక్తులు ధ్యానిస్తారు. ఆయన మరణత్యాగాన్ని తల పోసుకుంటూ, ప్రభువును శక్తిశ్రద్ధలతో పూజిస్తారు.

**1. 'తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34).**

దేవాదిదేవుడి(యేసుప్రభువు)ని మానవులు సిలువ వేయడం ఎంత ఘోరమైన నేరమో గ్రహించలేని స్థితిలో ఉన్నారు. దానివల్ల వచ్చే ప్రతిఫలం కూడా తెలియదు. ఇంత అవివేకం గల మానవుడి కోసం ప్రభువు తన ప్రాణాన్ని త్యాగం చేశాడు. అందుకే మనల్ని క్షమించమని తన తండ్రిని వేడుకున్నాడు.



**2. అందుకాయన వానితో 'నేడు నీవు నాతోకూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43).**

యేసుప్రభువుతో పాటు సిలువలో కుడివైపున ఒకరిని ఎడమవైపున ఒకరిని వేలాడదీశారు. వీరిద్దరు దొంగలు. నేరం చేసిన వారు కాబట్టి, సిలువ వేశారు. మొదట ఇద్దరు నేరస్తులు ప్రభువును దూషించారు. 'నీవు దేవుడివైతే నిన్ను నీవు రక్షించుకుని, మమ్మల్ని కూడా రక్షించు'మని డిమాండ్ చేశారు. అయితే అకస్మాత్తుగా ఒక దొంగలో మారుమనసు కలిగింది. తద్వారా తన తప్పులను గ్రహించి, పశ్చాత్తాపం చెందుతూనే, యేసుప్రభువును దేవుడని విశ్వసించాడు. ఆయన తన రాజ్యంతో తిరిగి రానైయున్నాడని గ్రహించాడు. అందుకే తన తోటి దొంగను గద్దిస్తూనే, ప్రభువు తన రాజ్యంతో వచ్చినప్పుడు తనను జ్ఞాపకం చేసుకోమని వేడుకున్నాడు. వెంటనే ప్రభువును ఆ దొంగను క్షమించడం మాత్రమే కాదు, ఆయనను తన రాజ్యంలో చేర్చుకున్నాడు.

**3. 'అమ్మా, యిదిగో నీ కుమారుడు తన తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26).**

ప్రభువు సిలువలో మరణిస్తున్న సమయంలో కూడా తన కర్తవ్యాన్ని, బాధ్యతను విస్మరించలేదు. యేసుప్రభువు మరయకు పెద్ద కుమారుడు. అందుకే తన మరణం తర్వాత తల్లి పోషణ బాధ్యతలను తన ప్రియశిష్యుడైన యోహానుకు అప్పగించాడు.



**4.'నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి' (మత్తయి 27:46).** ప్రభువు ఎప్పుడు కూడా తన తండ్రిని 'దేవా' అని సంభోదించలేదు. ఈ ఒక్క సందర్భంలోనే ప్రభువు తన తండ్రిని 'నా దేవా' అని పిలిచాడు. కారణం మనందరి పాపం నిమిత్తం ప్రభువు ఆయన 'పాపి'గా మార్చబడ్డాడు. మన దోషం ఆయనపై వేయడం వల్ల, అక్కడ తండ్రి, కుమారుల సంబంధం తెగి పోయింది. అందుకే ప్రభువు 'నాదేవా' అని పిలిచాడు. మన కోసం ప్రభువు తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని ఆ సిలువలో వదుకోవాల్సి వచ్చింది.

**5. 'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28).** మన కోసం దేవుడు సిలువలో దాహంతో అలమటించాడు. నిస్సహాయస్థితిలో తన దాహాన్ని తీర్చుకోలేకపోయాడు. సైనికులు ఆయనకు స్పంజీ చిరకతో నింపి, ఆయన నోటికి అందించారు. మనకు జీవజలాన్ని ఇచ్చేందుకు ప్రభువు చేదును స్వీకరించాడు.

**6. 'సమాప్తమైనదని' చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను. (యోహాను 19:30).** యేసుప్రభువు ఈ లోకాన్ని వచ్చిన ఉద్దేశాన్ని సిలువలో సంపూర్ణంగా నెరవేర్చి, మరణం పొందాడు.

**7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను' (లూకా 23:46).**

తండ్రి చేతికి ప్రభువు తన ఆత్మను అప్పగించుకున్నాడు. ఈ విధంగా యేసుప్రభువు సిలువలో 7మాటల్ని పలికి, ప్రాణాన్ని మనకోసం త్యాగం చేశాడు.

పాపపు లోకం నుంచి పరిశుద్ధ ప్రభువుకు విముక్తి, ఆయన మరణం ద్వారా ప్రజలకు రక్షణభాగ్యం లభించింది కాబట్టే ప్రభువు మరణదినం 'గుడ్‌ఫ్రైడే'గా అయ్యింది. ఆయన మరణించకపోయి వుంటే, మనకు రక్షణ అనేది లేదు. చనిపోయి, సమాధిలో పాతిపెట్టబడి, తిరిగి మూడవరోజున పునరుత్థానం అయ్యాడు. ఈ సత్యాన్ని ఎంతమంది అయితే విశ్వసిస్తారో, వారే రక్షణను పొందగలరు. కాబట్టి పరిశుద్ధ దేవుడు పాపులమైన మనకోసం మరణించాడు. 'దేవా నా తప్పులను క్షమించు' అని ఒక్క మాట చెబితే చాలు, రక్షణభాగ్యం పొందగలం. లేకపోతే నిత్యనరకం తప్పదు.

-పి.వాణిపుష్ప

# ఆర్థికంగా అడుగేయండి..

**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట.**

✦ ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా



విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది.

✦ కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.

✦ ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతింట్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.

✦ నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసు కున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు.

# ప్రశ్నల్లో దాగున్న నైపుణ్యాలు..

**పిల్లలు పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..**

**పరిచయం..** హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయిలు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖంలోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. ఔనిజానాకి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

ముగింపు కాదు.. పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. .చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా,




పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు.

**పడేయొద్దు..** పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. ఉననవాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది.

# చెమట దుస్తులతో అనారోగ్యం

**జిమ్ కెళ్లాక.. ఇంటిపనులు చేశాక చెమ్మట పట్టడం సహజం. అయితే ఆ దుస్తులతోనే రోజంతా గడిపేస్తుంటారు కొందరు. మీరూ అదే బాపతా? ఇలా చేయటం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.**

- చెమట పట్టిన దుస్తులతో ఉండటం అంటే ఫంగల్, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లను ఆహ్వానించుకోవడమే. చర్మ సమస్యలు, శరీరం దుర్వాసన రావడానికి ఇదే ప్రధాన కారణం. జిమ్ నుంచి రాగానే బద్ధకంగా గడిపేయకుండా స్నానపానాదులు కానిచ్చేయండి.



- . భారీగా వర్కౌట్లు చేసినప్పుడు శరీరం అంతా చెమటతో నిండి ఉంటుంది. దీనివల్ల జననాంగాలకూ ఇబ్బందే. ఆ ప్రాంతాల్లో దురద, మూత్ర విసర్జనలో మంట, అసౌకర్యం వంటి సమస్యలు వేధిస్తాయి. అందుకే చెమటని తుడుచుకోవడం, దుస్తులు మార్చుకోవడం తప్పనిసరి.
- . మీది జిడ్డు చర్మం అయితే చెమటతో అలా ఉండిపోవద్దు. ముఖం కడుక్కోండి. లేకపోతే ముఖంపై మొటిమలు, దద్దుర్లు, అలర్జీ వచ్చే అవకాశం ఎక్కువ. పనంతా అయిపోయాక అలసిపోయి పడుకోకుండా స్నానం చేసేయండి.
- . సాధారణంగా చెమట పట్టినప్పుడు మన శరీర ఉష్ణోగ్రత కాస్త ఎక్కువగా ఉంటుంది. చెమటతో ఉన్న దుస్తులు చల్లగా ఉంటాయి. ఉష్ణోగ్రతలోని ఈ హెచ్చుతగ్గులు రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు ఎక్కువగా కనిపిస్తాయి.

# మెంతితో మేలెంతో..

మన కూరల్లో వాడే మెంతులు ఎంత మేలు చేస్తాయో, మెంతి ఆకులను తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యం అంతే మెరుగుపడుతుంది.

★ మెంతి ఆకుల్లో కెలోరీలు తక్కువగా ఉంటాయి. కానీ శరీర ద్రవాల్లో కరిగే పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక. వీటిని రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉండటమే కాకుండా, గుండెల్లో మంట వంటి లక్షణాలను తగ్గిస్తుండి. ఇందులో ఉండే యాంటాసిడ్‌లు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటితో కూరలే కాకుండా స్మూతీలు వంటివీ చేసుకుని తీసుకోవచ్చు.



★ ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ, సి, బీటా కెరొటిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడుకొవ్వులతో పోరాడి మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. ముఖ్యంగా శరీరంలోని టాలరెన్స్‌ని పెంచడం ద్వారా ఇన్సులిన్ పనితీరు మెరుగుపరుస్తుంది. అంతేకాదు, ఈ ఆకు కూర కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుందంటున్నాయి పలు అధ్యయనాలు.

★ పగుళ్లు, గాయాల నుంచి ఎముకలు కోలుకోవాల్సి వచ్చినప్పుడు కీలకంగా పనిచేసే విటమిన్ కె, కాల్షియంలు.. మెంతి ఆకుల్లో పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజువారీ డైట్‌లో తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉండటంతో పాటు భవిష్యత్తులో ఆస్టియో పోరోసిస్ ముప్పు దరిచేరకుండా సమర్థంగా ఎదుర్కోవచ్చు.

★ బాలింతల్లో పాట ఉత్పత్తిని ప్రేరేపించే గుణాలు మెంతి కూరలో ఎక్కువగా ఉంటాయని చెబుతోంది ఆయుర్వేద శాస్త్రం. అందుకే ప్రసవానంతరం బిడ్డకు సరిపడ పాలు పడనప్పుడు రోజూ కప్పు మెంతికూరను అన్నంతో నైనా, చపాతీలో కలిపి తిన్నా, పొడిలా వాడినా మేలు చేస్తుందట.

# చలువ చేసే సగ్గుబియ్యం హల్వా

**ఇది చలవ చేస్తుంది. ఎండ తాపానినన తగ్గిస్తుంది. దహీ.. కేసర్..కోవాతోపాటు పొటాటో తోనూ కలసిపోతుంది. ఈవెనింగ్ స్నాక్ అవుతుంది. లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుది. భోజనం తర్వాత డెజర్ట్‌గానూ సర్దుకుపోతుంది. అలాంటి సగ్గుబియ్యంతో సాబుదానా హల్వా చేద్దామిలా !**

**తయారీకి కావాల్సిన పదార్థాలు :** సగ్గుబియ్యం-కప్పు, చక్కెర-కప్పు, నెయ్యి-3 టేబుల్ స్పూన్‌లుఫుడ్ కలర్-చటికెడు, ఏలకుల పొడి-అర టీస్పూన్, జీడిపప్పు-2 టేబుల్ స్పూన్, పాలకొవా- టే బుల్ స్పూన్‌లు లేదా చిక్కటిపాలు కప్పు, నీరు-2 కప్పులు.

**తయారీ విధానం :** సగ్గు బియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియనయం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి, కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగనగరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి. కోవా లేకపోతే పాలు పోసి, ఏలకుల పొడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వారెడీ.



# ఉపయోగపడే బహుమతులు

**ఆత్మీయులకీ, అయినవారికీ బహుమతులు ఇస్తుంటాం కదా! ఏదో ఒకటి ఇవ్వడం కాకుండా.. అవతలివారికి ఉపయోపడేవి ఇస్తే బాగుంటుంది. అందుకే.. వీటిని ఓసారి చూసేయండి.**

**మసాజ్ గన్ :** ఇల్లు, ఆఫీస్ పని. పిల్లలతో తరచూ అలసిపోతుంటాం. ఆపై ఒళ్లు నొప్పులు, ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించే పరికరమే మసాజ్‌గన్. ఇది వైబ్రేషన్స్ సాయంతో శరీరంలో రక్తప్రసరణను పెంచుతుంది. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే దీనిని సూచించిన మేరకు మాత్రమే ఉపయోగించాలి. అమ్మ, అమ్మమ్మల్లాంటి వారికి మంచి బహుమతి.



**ఎయిర్ ప్యూరిఫయర్ :** వైరస్‌లు, కాలుష్యం దాడిచేస్తుంటే ఎప్పుడు ఏ అనారోగ్యం వస్తుందో తెఇయదు. మీరు బహుమతి ఇవ్వాలనుకుంటున్న వ్యక్తికి ఆరోగ్యం ఎక్కువగా ఉంటే ఎయిర్ ప్యూరిఫయర్‌ని ఎంచుకోండి. ఇవి అలర్జీలకు కారణమయ్యే సూక్ష్మక్రిములని, గాల్లోని ఇతర కాలుష్య కారకాలనీ వడకట్టేస్తాయి. ఈ ఏడాది ఎక్కువమంది ఆసక్తి చూపించిన వాటిల్లో ఇవే ఎక్కువ అట.



**మినీ ఎలక్ట్రిక్ కుక్కర్ :** మీ స్నేహితురాలు ఉద్యోగిని. సమయం సరిపోక ఇబ్బంది పడుతోంది. అలాంటి అమ్మాయికి సరిగ్గా సరిపడే కానుక ఈ బుజ్జి కుక్కర్. దీన్లో అన్నంతోపాటు నూడుల్స్, పాస్తా ఉడికించుకోవచ్చు. బిర్యానీ కూడా వండేసుకోవచ్చు. ఇందుకు వీలుగా స్టీల్‌గ్రిల్, బౌల్, స్టీమ్‌పాట్ వంటివి ఉంటాయి. వండుకొనే సమయాన్నే కాదు, శ్రమనూ తగ్గిస్తుంది.



**ఫిట్‌నెస్ ట్రాకర్ :** కొత్త నిర్ణయాలు మనం చేసుకొనే తీర్మానాల్లో ముందుండేది బరువు తగ్గడమేగా. మీ స్నేహితురాళ్లలో ఎవరైనా ఫిట్‌నెస్ అభిమానులుంటే వాళ్లకోసం ఈ మెటల్ చెయిన్ ఫిట్‌నెస్ ట్రాకర్‌ని బహుమతిగా ఇవ్వండి ఇది వ్యాయామ వివరాలు అందివ్వడంతోపాటు స్టైలిష్ లుక్‌నీ ఇస్తుంది.



**మగ్ :** వేడివేడిగా తాగితేనే కాఫీ రుచి తెలుస్తుంది అనుకొనే కాఫీ ప్రియుల సంఖ్య తక్కువేం కాదు. అలాంటి కాఫీ లవర్స్ మీ ఆత్మీయుల జాబితాలో ఉన్నారా? అయితే వారికి ఉపయోగపడే పరికరమే ఈ టెంపరేచర్ మగ్.యాప్ సాయంతో పనిఏసే ఈ పరికరం ఛార్జింగ్‌తో పనిచేస్తుంది కాఫీ వేడెక్కాక దానంతట అదే ఆఫ్ అవుతుంది. దీని శుభ్రతా సులభమే.



# దోశకి పదో ర్యాంక్

**మినప్పిండి బియ్యపిండిలతో** కరకరలాడే దోశలు ఇష్టపడిని వాళ్లుంటారా?! అందులోని పల్లీ లేదాకొబ్బరి పచనచడి కాంబినేషన్ ఉంటే ఇక చెప్పాల్సి ందేముంది. ఇష్టంగా లాంగిచేస్తాం! ఇంత రుచిగా ఉంటాయి కనుకనే.. దోశలకు వేరే దేశాల్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ఇంతకీ ఇప్పుడు దోశల ఊసులెందుకంటే..ట్రావెల్ అండ్ ఫుడ్ గైడ్ టేస్ట్ అట్లాస్ ప్రపంచంలో బెస్ట్ అంటూ 50 దేశాల పాన్‌కేక్స్‌ను పేర్కొంది. వాటిల్లో దోశ పదో ర్యాంక్ సాధించింది. అంతే కాదండోయ్.. స్పైసీ బంగాళదుంప కర్రీతో నోరూరించే మసాలా దోశ పన్నెండో స్థానంలో నిలిచింది. వారెవా.. దోశ దేశాన్ని దాటి ప్రపంచంలో తన సత్తా చాటడం ముచ్చటేస్తోంది కదూ! ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో దోశల ఘుమాయింపును లోకమంతా చాటుతుంది.

# 'ఐపిఎల్'లో ఎస్ఆర్‌హెచ్ రికార్డు

## ఇదే సెంటిమెంట్ వర్కౌట్ అయితే హైదరాబాద్‌కు కప్పు పక్కా!



**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ అంటే బౌలింగ్‌తో నెట్టుకొచ్చే జట్టు అని ఒకప్పుడు పేరుంటేది. కానీ ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ జట్టుతో చేరిన తర్వాత కథ మారింది. బ్యాటింగ్‌లోనూ హైదరాబాద్ మార్క్ కనిపించింది. అయితే వార్నరన దిల్లీ ఫ్రాంచైజీకి మారిన తర్వాత మళ్లీ పాత కథే అయింది. గత రెండు సీజన్లలో సన్‌రైజర్స్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. ఇక తాజాగా ముంబయి మ్యాచ్‌తో హైదరాబాద్ సన్‌రైజర్స్ ఆడిన తీరుతో ఒక్కసారి జోష్ వచ్చింది. బంతి బౌలర్ చేతిలో కంటే బౌండరీల లోనే ఎక్కువగా కన్పిస్తుంటే ఇది సన్‌రైజర్స్ జట్టేనా అనే అనుమానాలు కూడా కలిగాయి. ఎప్పుడూ బౌలింగ్ మీదే ఆధారపడి విజయాలు నమోదు చేసే సన్‌రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా నిలుస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. ఇన్నాళ్లూ తమ పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను గడగడలాడించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌లో దుమ్ము రేపి రికార్డు సృష్టించింది. మాజీచాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఊచకోత కోస్తూ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డును కైవసం చేసుకుంది. 11 ఏండ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు రికార్డును బద్దలు కొడుతూ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, టిరావిస్ హెడ్ అర్ధ సెంచరీల వీరవిహారంతో ముంబై బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ ఫోర్లు, సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించారు.

ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక (277-3) పరుగుల రికార్డును సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. 11 ఏళ్ల రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు సాధించిన 263-5 రికార్డును బద్దలు కొడుతూ నయా రికార్డును నెలకొల్పింది. అంతేకాకుండా అటువైపు ఉంది 5 సార్లు ట్రోఫీని ముద్దాడిని ముంబయి జట్టు. ఇటేమో బౌలింగ్‌లో పర్ఫెక్ట్‌గా ఉన్నా, బ్యాటింగ్‌లో కాస్త అటు ఇటుగా కనిపించే జట్టు. అదే అంచనాలతో టాస్ గెలవగానే బౌలింగ్ తీసుకున్నాడు ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య. దీంతో మ్యాచ్ హైదరాబాద్ బౌర్లు వర్సెస్ ముంబాయి బ్యాటర్లకు మధ్యే ఉంటుందని అనుకున్నారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ హైదరాబాద్ సన్‌రైజర్స్ ముంబయి జట్టును వణికించింది. హైదరాబాద్ హీరోలు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఎయిడెన్ మర్‌క్రమ్, హెన్రీచ్ క్లాసెస్ ముంబయి బౌలర్లపై దాడి చేశారు. దీంతో సన్‌రైజర్స్ భారీ స్కోరు సాధించగలిగింది. ఈ క్రమంలో డేవిడ్ వర్నర్ లేని సన్‌రైజర్స్ బ్యాటింగ్‌లో రాణించ లేదు అన్నవారికి తాజా ఇన్నింగ్స్‌తో ఈ స్టార్లు ధీటైన సమాధానం చెప్పారు ముఖ్యంగా సౌతాఫ్రికా స్టార్ హెన్రీచ్ క్లాసెన్ ఈ సీజన్‌లో రెచ్చిపోతున్నాడు. మరో స్టార్ ట్రావిస్ హెడ్ ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే తనలోని విధ్వంసక వీరుడిని పరిచయం చేశాడు. మ్యాచ్ ప్రారంభం నుండే బౌండరీలు లక్ష్యంగా చేసుకుని స్కోర్ బోర్డును జెట్ స్పీడ్‌తో పరుగెత్తించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన అభిషేక్ సైతం గ్రౌండ్‌ను షేక్ చేశాడు. కేవలం బౌండరీల తన లక్ష్యం అన్నట్లు మెరుపు వేగంతో ఆడాడు. మిడిలార్డర్‌లో మాజీ కెప్టెన్ మర్‌క్రమ్, క్లాసెన్ అదరగొడుతున్నారు. వీళ్లకు తోడు బౌలర్లు కూడా రాణించి, ఇదే జోరు ముందు ముందు మ్యాచ్‌ల్లో కొనసాగిస్తే సన్‌రైజర్స్ చాంపియన్‌గా నిలవడం పక్కా అని ఫ్యాన్ సంబరపడిపోతున్నారు.

## ఆట



## స్పెయిన్ మాస్టర్స్‌లో సింధు శుభారంభం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పివి సింధు శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో రెండో సీడ్ సింధు 21-16, 21-12 తేడాతో కెనడాకు చెందిన వెన్ యు జంగ్ పై విజయం సాధించింది. 30 నిముసాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో వెన్ నుండి పోటీ ఎదురైనా ఆమె తట్టుకుని నిలబడింది. తొలి గేమ్‌లో 5-7తో వెనుకబడ్డ సింధు, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. 14-14తో పోరు రసవత్తరంగా మారిన దశలో వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి ఆధిపత్యం ప్రదర్శించింది.
అదే ఊపులో గేమ్ సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లోనూ మొదట ఇద్దరు క్రీడాకారిణులు పోటాపోటీగా తలపడ్డారు. కానీ 4-4తో స్కోరు సమమైన తర్వాత ఇక సింధు ఆగ లేదు. షటిల్‌పై పూర్తి నియంత్రణతో ఆధిప్యం ప్రధర్శించింది. ప్రత్యర్థిని ఒత్తిడితోకి నెట్టి, చూస్తుండగానే గేమ్‌తో పాటు, మ్యాచ్‌నూ ముగించింది. రెండో రౌండ్లో చైనీస్ తైపీ హువాంగ్ తో సింధు తలపడుతుంది. మరోవైపు అశ్మిత 13-21, 11-21తో థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ చేతిలో, సతీష్ 15-21, 19-21తో సింగ్‌పూర్‌కు చెందిన హెంగ్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీష్-ఆద్య జోడీ 18-21, 14-21తో రినోవ్-మనింగ్‌త్యాస్ చేతిలో ఓడింది.

## భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక సిరీస్

### ఆతిథ్యం ఇచ్చేందుకు రెడీ అంటున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే ఈ 2దాయాది దేశాలే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సైతం ఆసక్తి చూపుతారు. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. యావత్ ప్రపంచం మొత్తం ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల కోసం ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం ప్రపంచ కప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి గ్లోబల్ ఐసీసీ ఈవెంట్లలో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. క్రికెట్ అభిమానులు భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక సిరీస్ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. రెండు దేశాల మధ్య 2012-13 నుండి ద్వైపాక్షిక సిరీస్ జరగ లేదు. అయితే ఈ మజానికి ఫ్యాన్స్‌కు అందించాలని ఆస్ట్రేలియా కోరుకుంటోంది. దీంతో త్వరలో భారత్, పాకిస్థాన్ మధ్య సిరీస్ చూడొచ్చంటూ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అటువంటి సిరీస్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా (సిఎ) ఆసక్తిని వ్యక్తం చేసింది. సిఎ క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ పీటర్ రోచ్ దీనిపై స్పందిస్తూ ఎక్సైటింగ్ మ్యాచ్‌లు అభిమానులకు అందించాలనే ఆసక్తిని హైలైట్ చేశారు. క్రికెట్‌ను ఇష్టపడే ప్రతీ దేశం భారత్, పాకిస్థాన్‌లు తమ మైదానాల్లో పోటీ పడడాన్ని చూడడానికి ఇష్టపడతాయని పేర్కొన్నారు. భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌ను నిర్వహించడానికి ఆసక్తిగా ఉన్నట్లు స్పష్టం చేశారు. దీంతో ఈ నవంబరులో భారత్, పాకిస్థాన్ క్రికెట్ జట్లు ఒకేసారి ఆస్ట్రేలియాలో ఉండే అవకాశం ఉంది. నవంబర్ 22న బోర్డర్ గవాస్కర్ ట్రోఫి ప్రారంభమవుతోంది. అంతకు ముందు పాకిస్థాన్‌తో మూడు వన్డే ఇంటర్నేషనల్స్, మూడు టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడుతున్నట్లు క్రికెటర్ ఆస్ట్రేలియా తన ఇంటర్నేషనల్ షెడ్యూల్ ఆవిష్కరించింది. సిరీస్ నిర్వహించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించడానికి భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిఐఐ), పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) మధ్య చర్చలు సులభతరం చేయడానికి క్రికెట్ ఆస్ట్రేలియా సుముఖతను వ్యక్తం చేసింది. భారత్, పాక్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇది ద్వైపాక్షిక సిరీస్ అని, అది జరిగేలా చేయడం సంబంధిత క్రికెట్ సంస్థలపై ఆధారపడి ఉందని తెలిపింది. దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న సిరీస్‌ను నిజం చేయడానికి, చర్చలకు మద్దతు ఇవ్వడానికి, సులభతరం చేయడానికి క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధంగా ఉందని సిఎ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిక్‌హాక్లీ స్పష్టం చేశారు.





## కెప్టెన్సీ అంటే కాఫీ తాగినంత ఈజీ కాదు

### హార్థిక్ చెత్త షాట్లపై వ్యాఖ్యల దుమారం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 తొలి మ్యాచ్‌లో పరాజయంతో హార్ధిక్‌పైన మొదలైన విమర్శలు, రెండో మ్యాచ్ తర్వాత కూడా కొనసాగుతున్నాయి. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడంటూ విమర్శలు దుమారం రేగుతోంది. హైదరాబాద్ ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్‌లో ముంబాయి ఓడిపోవడం వల్ల కెప్టెన్ హార్థిక్ పాండ్యపై మళ్లీ విమర్శల వర్షం కురుస్తోంది. హార్దిక్ సారధ్యంపై విపరీతమైన వ్యాఖ్యలు ఎక్కువ అవుతున్నాయి. హార్దిక్ పాండ్య కెప్టెన్సీ అంటేనే క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ముంబాయి బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 4 ఓవర్లలో 36 పరుగులు ఇవ్వగా, స క్వీనా మఫాకా 4 ఓవర్లలో 66 పరుగులు సమర్పించుకున్నాడు. 4 ఓవర్లు వేసిన హార్దిక్ పాండ్య 46 పరుగులు ఇచ్చాడు. అయితే కెప్టెన్‌గా ఈ మ్యాచ్‌లో జస్ప్రిత్ బుమ్రాను హార్దిక్ పాండ్య ఉపయోగించిన తీరుపై ఫ్యాన్స్, నెటిజన్లు మండిపడుతున్నారు. పవర్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ భీకరంగా ఆడుతున్నా బుమ్రాకు బంతి ఇవ్వలేదని పాండ్య వ్యవహరించిన తీరును తప్పుపడుతున్నారు. హార్దిక్ పాండ్య పేలవమైన కెప్టెన్సీ కారణంగానే సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ స్కోరు చేయగలిగిందని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మ్యాచ్ తొలి 11 ఓవర్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 160+ పరుగులు చేసింది. అదే సమయంలో బుమ్రాను కెప్టెన్ సరిగ్గా వినియోగించు కోలేదని ఫైర్ అవుతున్నారు తొలి 11 ఓవర్లలో బుక్రమాకు కేవలం ఒక ఓవర బౌలింగ్ ఇవ్వం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పల్ లో పరుగుల వర్షం కురిపించిన బ్యాటర్లున బుమ్రా బౌలింగ్‌లో భారీ షాట్‌లు ఆడ లేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేస్తున్నారు. కొండత లక్ష్యం కళ్ల ముందుండగా ఓపెనర్లు రోహిత్, ఇషాన్ కిషన్ ముంబాయికి మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. ఈ ఆరంభాన్ని మిడిలార్డర్‌లో తిలక్ వర్మ, నమన్ దీర్ చక్కగా ఉపయోగించుకుని విజయంపై ఆశలు రేపారు. హార్దిక్ పాండ్య బ్యాటింగ్‌కు వచ్చే సమయంలో ముంబాయి 10 ఓవర్లలో 150 పరులు చేసి పటిష్ట స్థితిలో ఉంది. ఆ సమయంలో హార్దిక్ ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించినా దాన్ని కొనసాగించడంలో విఫలమయ్యాడు. పాండ్య-తిలక్ వర్మ జోడీ 34 బంతులోలన 64 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినా అందులో పాండ్యవి కేవలం 19 పరుగులే కావడం కెప్టెన్సీపై అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇక చివరి 5 ఓవర్లలో 93 పరుగులు కావాల్సిన దశలో హార్దిక్ 15 బంతులోలన 20 పరుగులతో క్రీజులో ఉన్నాడు. ఆ తర్వాత ఏ మాత్రం భారీ షాట్‌లను మార్దిక్ ఆడ లేక పోవడాన్ని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తర్వాత 5 బంతుల్లో పాండ్య చేసిన కేవలం 4 పరుగులే. మొత్తంగా ఈ మ్యాచ్‌లో పాండ్య 20 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడిపై ట్రోల్స్ మరింత ఎక్కువయ్యాయి. గత మ్యాచ్‌లోనూ 4 బంతుల్లో 9 పరుగులు కావాల్సిన దశలోనూ హార్దిక్ పాండ్య చెత్త షాట్‌తో పెవిలియన్ చేరాడు. దీంతో పాండ్యపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. కెప్టెన్సీ అంటే కాఫీ తాగినంత సులువు కాదని ఎద్దేవా చేస్తున్నారు.


## హెచ్‌యుఎల్ ప్యూరిఫైయర్ వ్యాపారం విక్రయం

**ముంబై, మార్చి 28:** ఎఫ్‌ఎంజిసి వ్యాపారంలో ఇండియాలో అతిపెద్ద సంస్థగా హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీకి మంచి మార్కెట్ ఉంది. కంపెనీ గడచిన కొన్నాళ్లుగా తమ వ్యాపారాలను రీస్ట్రక్చరింగ్ చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ కంపెనీ తాజాగా తన ప్యూరిట్ వాటర్ ప్యూరిఫైయర్ వ్యాపారాన్ని విక్రయించాలని చూస్తోంది. మీడియా నివేదికల ప్రకారం దీని కోసం కంపెనీ కొంతమంది కొనుగోలుదారులతో చర్చలు కూడా జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని కంపెనీ ఇప్పటి వరకు అధికారికంగా ధృవీకరించలేదు. నివేదికల ప్రకారం హిందుస్థాన్ యూనిలీవర్ ప్యూరిట్ విక్రయంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అయితే దానికి ఉన్న అవకాశాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడించబడింది. గడచిన కొన్ని నెలలుగా దీనికి సంబంధించిన విక్రయ చర్చలు జరిగినట్లు వెల్లడైంది. ఇందులో ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ప్యూరిట్ వ్యాపార విక్రయానికి సంబంధించిన చర్చలు దాని మాతృ సంస్థ యూనిలీవర్ నీటి శుద్ధి పరికరాలను తయారు చేసే చైనాకు చెందిన క్యానియన్ గ్రూప్‌లో తన మెజారిటీ వాటాను విక్రయిస్తున్న సందర్భంలో వచ్చాయి. యూనిలీవర్ చైనా కంపెనీలో 2014లో వాటాలను కొనుగోలు చేసిన విషయం విదితమే. ఈ వాటా విక్రయ డీల్ విలువ సుమారు 300 మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిసింది. వాస్తవానికి హిందుస్థాన్ యూనిలీవర్ ఈ వ్యాపారంలోకి 2004లో ప్రవేశించింది.





## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ సూచీలు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి, బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు దూసుకెళ్లాయి. ఓ దశలో సెన్సెక్స్ 1100 పాయింట్ల లాభాల్లోకి వెళ్లినప్పటికీ, చివరికి సెన్సెక్స్ 655 పాయింట్లు పెరిగి 73,651.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 203.25 పాయింట్లు పెరిగి 22,326.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.40గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐటిసి వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. డౌజోన్స్ 1.22శాతం, ఎస్‌అండ్‌పి500 0.86శాతం, నాస్‌డాక్ 0.51శాతం చొప్పున లాభపడ్డాయి. గురువారం ఆసియా-పసిఫిక్ మార్కెట్లలో సానుకూలత కనిపించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా మార్కెట్లు భారీ లాభాల్లో ముగిసాయి. దీంతో దేశీయ మార్కెట్లు కూడా జోరందుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీల పరుగుకు కారణమయ్యాయి. ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అధిక మొత్తంలో ప్రొవిజన్లు పక్కన పెట్టాలని డిసెంబర్‌లో ఆర్‌బిఐనిబంధనలు తీసుకొచ్చింది. తాజాగా ఆ నిబంధనలను సడలించ డంతో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటిషేర్లు రాణించాయి. స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా 2శాతం మేరలాభపడింది.





## అంబుజా సిమెంట్‌లో అదానీ రూ.6,661 కోట్ల పెట్టుబడులు

**ముంబై, మార్చి 28:** బిలియనీర్ గౌతమ్ అదానీ కుటుంబం కొత్తగా రూ.6,661 కోట్ల పెట్టుడి ద్వారా అంబుజా సిమెంట్‌లో తమ వాటాను 66.7 శాతానికి పెంచుకుంది. ఇది వరకు 2022, అక్టోబర్‌లో బోర్డు ఆమోదించిన వారెంట్ల జారీ ద్వారా ప్రమోటర్ గ్రూప్ రూ.5వేల కోట్ల నిధులు అంబుజా సిమెంట్‌లో ఉంచిన విషయం విదితమే. తాజాగా కంపెనీలో అదానీ కుటుంబం మరో 3.6 శాతం పెంచుకున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో ఇప్పటి వరకు అదానీ కుటుంబం అంబుజా సిమెంట్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచి మొత్తంగా రూ.11,661 కోట్ల పెట్టుబడులు పెట్టింది. తాజా పెట్టుబడుల ద్వారా వేగవంతమైన వృద్ధి, మూలధన నిర్వహణ, మెరుగైన బ్యాలెన్స్ షీట్ కోసం ఉపయోగపడతాయని కంపెనీ భావిస్తోంది. అంతేకాకుండా దీర్ఘకాలం తమ వాటాదారులకు స్థిరమైన విలువను అందించడం కోసం ఈ నిధులు దోహదపడతాయని అంబుజా సిమెంట్ హోల్‌టైమ్ డైరెక్టర్, సిఇఒ అజయ్ కపూర్ అన్నారు. గురువారం మధ్యాహ్నం అంబుజా సిమెంట్స్ షేర్ ధర 2.24 శాతం పెరిగి రూ.614.95 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ 1.21 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది.




## సొనాటా ఫైనాన్స్ కోటాక్ మహీంద్రా పరం

**ముంబై, మార్చి 28:** సొనాటా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు కోటాక్ మహీంద్రా బ్యాంకు కొనుగోలు చేసింది. మొత్తం డీల్ విలువ రూ.537 కోట్లు. కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని సొనాటాపై యాజమాన్య హక్కులు కోటాక్ మహీంద్రా బ్యాంకు పొందినట్లు మార్చి 28న ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. దీంతో సొనాటా కార్యకలాపాలు అన్నీ కూడా కోటాక్ బ్యాంకు కింద నిర్వహించబడతాయి. సొనాటా ఫైనాన్స్ అనేది నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ. ఇది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ అయి ఉంది. కంపెనీ 10 రాష్ట్రాల్లో 549 బ్రాంచ్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డిసెంబర్ 31, 2023 నాటికి సుమారు రూ.2,620 కోట్ల అసెట్ అండర్ మేనేజ్‌మెంట్‌ని కలిగి ఉంది. ఇంతకు ముందు అక్టోబర్ 2023లో కమ్యూనికేట్ చేసినట్లుగా, బ్యాంకు సొనాటాను కొనుగోలు చేయాలనే ఉద్దేశాన్ని వ్యక్తం చేసింది. ఆ తర్వాత ఈ కొనుగోలు ప్రక్రియకు ఆర్‌బిఐఆమోదించింది. తాజాగా ఇప్పుడు పూర్తయిందని కోటాక్ మహీంద్రా బ్యాంకు ప్రకటించింది.




## జెట్‌వర్క్ కు ఐఒసిఎల్ ఈవీ ఛార్జర్ల ఆర్డర్

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల కోసం 1,400కుపైగా ఫాస్ట్ ఛార్జర్‌లను ఏర్పాటు చేయడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసిఎల్) నుంచి ఆర్డర్‌ను పొందినట్లు యూనికార్న్ కంపెనీ జెట్‌వర్క్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఒప్పందంలో భాగంగా జెట్‌వర్క్ 50-60కెడబ్ల్యూ, 100-120కెడబ్ల్యూ సామర్థ్యంతో ఈవీ ఛార్జర్‌లను ఏర్పాటు చేస్తుంది. ఇవి డిసి డ్యూయల్ గన్ సిసిఎస్2 డిసి ఛార్జర్‌గా ఉంటాయి. వీటితో ఒకేసారి రెండు వాహనాలను ఛార్జ్ చేయవచ్చు. ఐఒసి ఈవీ ఛార్జర్‌ల ఏర్పాటు టెండర్‌ను విడుదల చేయగా, దీనిలో 40 ఈవీ కంపెనీలు పాల్గొన్నాయి. బిడ్డింగ్ ద్వారా భారతదేశం అంతటా ఈవీ ఫాస్ట్ ఛార్జర్‌లను ఏర్పాటు చేయడానికి జెట్‌వర్క్ ఆర్డర్ పొందింది. ఈ ఛార్జింగ్ స్టేషన్‌లు ఐఒసి అవుట్‌లెట్‌లలో అవసరాన్ని బట్టి ఉంటాయి. ఇవి దేశంలోని ప్రధాన నగరాల్లో ఈజీగా గుర్తించేలా ఏర్పాటవుతాయి. ఈవీ మొబిలిటీని స్వీకరించడాన్ని విస్తృతం చేయడానికి కృషి చేస్తామని జెట్‌వర్క్ రెన్యూవబుల్స్ బిజినెస్ హెడ్ అభయ్ ఆద్య అన్నారు. ఈ కంపెనీ ఇటీవల బంగ్లాదేశ్‌లో అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.

## భారత్ ఆర్థిక వ్యవస్థ 8% వృద్ధి: ఐఎంఎఫ్ అధికారి

**న్యూఢిల్లీ, మార్చి 28:** గత 10 యేళ్లలో భారత్ అమలుచేసిన విధానాలను రెట్టింపు చేసి, సంస్కరణలను వేగవంతం చేసినట్లయితే 2047 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 8శాతం లేదా అంతకంటే ఎక్కువ వృద్ధి చెందుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధిలో భారత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమూర్తి వెంకట సుబ్రమణియన్ అన్నారు. ఇంతకుముందు భారత్ 8శాతం వద్ద స్థిరంగా వృద్ధి చెందలేదు. కానీ దీనిని సాధించవచ్చు. 2023 చివరి మూడు నెలల్లో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దాని కంటే మెరుగైన 8.4శాతం వృద్ధిని సాధించింది. ఇది గత ఒకటిన్నర సంవత్సరాల్లో అత్యంత వేగంగా నమోదు అయింది. అక్టోబరు-డిసెంబర్‌లో వృద్ధిరేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంచనాలను 7.6శాతానికి తీసుకువెళ్లింది. భారత్ 8శాతం వృద్ధిని సాధిస్తే 2047 నాటికి 55 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని సుబ్రమణియన్ అన్నారు. 1991 నుంచి భారతదేశ సగటు వృద్ధి ఏడు శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పన కోసం తయారీ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భూమి, కార్మిక, మూలధనం, లాజిస్టిక్స్, తయారీ రంగంలో సంస్కరణలు అవసరమని, దేశ జిడిపిలో 58శాతం దేశీయ వినియోగం నుంచి వస్తున్నందున దేశీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సుబ్రమణియన్ పేర్కొన్నారు.




## వాణిజ్యం

### 4% కంపెనీలకే సైబర్ దాడుల ఛాలెంజింగ్ కెపాసిటీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** భారత్‌లో కేవలం 4శాతం కంపెనీలు మాత్రమే సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఇది 3శాతం ఉందని గురువారం ఓ నివేదిక తెలిపింది. సిస్కో సైబర్ సెక్యూరిటీ రెడీనెస్ ఇండెక్స్-2024 ప్రకారం దేశంలో 37శాతం కంపెనీలు ఈ విషయంలో ఎదిగే దశలో ఉన్నాయని, 52శాతం నిర్మాణ దశలో, 7శాతం కంపెనీలు ప్రారంభ దశలో ఉన్నాయి. ఫిషింగ్, ర్యాన్సమ్‌వేర్ నుంచి సరఫరా, సోషల్ ఇంజినీరింగ్ దాడుల వరకు వివిధ రకాల టెక్నాలజీలతో కంపెనీలు ఎక్కువ సైబర్ దాడులకు గురవుతున్నాయని నివేదిక తెలిపింది. సేవలు, పరికరాలు, యాప్‌లు, యూజర్లకు డేటా విస్తరించిన నేపథ్యంలో సైబర్ దాడుల సమస్యను ఛేదించడం జటిలంగా మారింది. రాబోయే 12-24 నెలల్లో తమ వ్యాపారాలపై సైబర్ దాడుల వల్ల అంతరాయం ఏర్పడుతుందని దాదాపు మూడొంతుల కంపెనీలు భావిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు ఆయా దాడులను ఎదుర్కొనే సామర్థ్యం లేక పోయినా 31 శాతం కంపెనీలు దానికోసం టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశాయి. వచ్చే యేడాది రెండేళ్లలోగా తమ ఐటి మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తు అప్‌గ్రేట్ చేసేందుకు 71శాతం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ఇది గతేడాదితో పోలిస్తే 51శాతం పెరిగింది. ముఖ్యంగా సైబర్ దాడుల పరిష్కారాల కోసం 70శాతం, కొత్త పరిష్కారాల కోసం 58శాతం, ఏఐ ఆధారిత టెక్నాలజీ కోసం 60శాతం పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ప్రణాళికలు కలిగి ఉన్నాయి. ఇంకా 99 శాతం కంపెనీలు తమ సైబర్ సెక్యూరిటీ బడ్జెట్‌ను రాబోయే 12 నెలల్లో పెంచాలని భావిస్తున్నాయి. 95శాతం కంపెనీ తమ బడ్జెట్‌లో 10శాతం లేదా అంతకంటే ఎక్కువ కేటాయింపు ఉంటుందని పేర్కొన్నాయి. 'అత్యంత వేగంగా పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడులకు ప్రాధాన్యత, ఏఐకి మారడంపై దృష్టిసారిస్తున్నామని' సిస్కో ఎగ్జిక్యూటివ్ వైస్-ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ ఆఫ్ సెక్యూరిటీ అండ్ కొలాబరేషన్ జీతు పటేల్ వెల్లడించారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.